జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్, హైదరాబాద్ | ఆదివారం 21 డిసెంబర్ 2025 | సంపుటి: 18 | సంచిక: 286 | పేజీలు: 12 | వెల: రూ.5 | RNI No : TELTEL/2008/24799

విశ్వావసు నామ సంవత్సరం , పుష్య మాసము , దక్షణాయణము , హేమంత రుతువు , సూర్యోదయం : 06:35 AM , సూర్యాస్తమయం : 05:59 PM. దిన ఆనందాది యోగము : శుభ యోగము, ఫలితము: కార్య జయము

Published from ADILABAD, RANGAREDDY (HYDERABAD), NIZAMABAD, WARANGAL http://www.prajajyothinews.com Mail: prajajyothidaily@gmail.com

## ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

కేంద్రం తీరుపై మండిపడ్డ సోనియా

న్యూఢిల్లీ,డిసెంబర్20(ప్రజాజ్యోతి): మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పేరు మార్పుపై కాంగ్రెస్ పార్లమెంటరీ పార్టీ చైర్‌పర్సన్ సోనియాగాంధీ తీవ్ర ఆక్షేపణ తెలిపారు. ఉపాధి హామీ పథకంపై బుల్డోజర్ నడిపారని ఆరోపించారు. ఎంజీఎన్ఆర్ఈజీఏ స్థానే కేంద్రం

మిగతా1 2లో..

## ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

- జాబ్ క్యాలెండర్ ఉండాల్సిందే
- లేకుంటే యువత భవిష్యత్ దెబ్బతింటుంది
- తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): పబ్లిక్ సర్వీస్ కమిషన్లు దేశ పరిపాలనా వ్యవస్థకు వెన్నెముకలని

మిగతా 2లో..






# ప్రేమించే గుణాన్ని పంచిన ఏసు ప్రభువు

### ఎల్బీస్టేడియం క్రిస్మస్ వేడుకల్లో సిఎం రేవంత్

### ఆజ్మీర్ దర్గాకు సీఎం ఛాదర్ సమర్పణ

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): ఎల్బీ స్టేడియంలో నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా ఒకేసారి జరుపుకునే పండుగగా క్రిస్మస్.. ద్వేషించే వారికి కూడా ప్రేమించే గుణాన్ని ఏసు ప్రభువు మానవాళికి స్ఫూర్తిగా అందించారని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా డిసెంబర్ ఒక మిరాకిల్ మంత్‌గా మారిందని వ్యాఖ్యానించారు. రాజకీయంగా భారీ మూల్యం చెల్లించి, ఆంధ్రప్రదేశ్‌లో పార్టీకి నష్టం జరిగినప్పటికీ సోనియా గాంధీ తెలంగాణ రాష్టాన్ని ప్రసాదించారని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు. అయితే, గతంలో సోనియా గాంధీ ఫుడ్ సెక్యూరిటీ యాక్ట్‌ను తీసుకొచ్చి పేదలకు భరోసా కల్పించారని సీఎం రేవంత్ రెడ్డి చెప్పుకొచ్చారు. ఈరోజు తెలంగాణలో తమ ప్రభుత్వం పేదలకు దొడ్డు బియ్యం స్థానంలో సన్న బియ్యం అందిస్తున్నామని తెలిపారు. అలాగే, విద్య, వైద్యం లాంటి కీలక సేవలను ప్రభుత్వంతో సమానంగా క్రిస్టియన్ మిషనరీలు కూడా పేదలకు అందిస్తూ, సమాజ సేవలో కీలక పాత్ర పోషిస్తున్నాయని ముఖ్యమంత్రి ప్రశంసించారు. క్రిస్మస్ పండుగ ప్రేమ, సేవ, త్యాగాలకు ప్రతీకగా నిలుస్తుంది.. ఆ విలువలను ప్రతి ఒక్కరూ అనుసరించాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. ఇదిలావుంటే అజ్మీర్ షరీఫ్ దర్గాకు రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చాదర్ సమర్పించారు. ఈ క్రాయక్రమంలో మంత్రులు అజారుద్దీన్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, వేం నరేందర్ రెడ్డి,ఎంపీ బలరాం నాయక్, ఎమ్మెల్యేలు, నేతలు హాజరయ్యారు..



# ఫుట్‌బాల్ ఆడుకుంటా

- నేనైతే రేవంత్‌తో ఫుట్‌బాల్ ఆడుకుంటా
- రేవంత్ ఎవరితో ఫుట్‌బాల్ ఆడినా అక్కర్లేదు
- రేవంత్ లాగా చిల్లర రాజకీయాలు చేయను
- కాంగ్రెస్‌లో ఓ కాలు.. బిజెపిలో ఓ కాలు పెట్టింది రేవంతే
- మీడియా చిట్‌చాట్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- పంచాయితీ ఫలితాలో రేవంత్ రెడ్డి డంగ్
- ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు డౌటే..
- కేసీఆర్ ఫీల్డ్‌లోకి రాకున్న అద్భుత ఫలితాలు

**తాండూరు నియోజకవర్గ సర్పంచ్‌లతో కేటీఆర్**

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): రేవంత్.. ఎవరితో ఫుట్‌బాల్ ఆడుకుంటాడో నాకు తెలియదు... నేను మాత్రం రేవంత్ రెడ్డిని ఫుట్‌బాల్ ఆడుకుంటానని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. రేవంత్ ఇంట్లోని మహిళలను, పిల్లలను, మనువడి గురించి నేను మాట్లాడను. రేవంత్ రెడ్డి మాదిరి కుటుంబ సభ్యుల విషయంలో నేను చిల్లర రాజకీయాలు చేయనన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ కు హనీమూన్ ముగిసింది. ఇక కేసీఆర్ ప్రజల్లోకి వస్తారు .కేసీఆర్ ఆదివారంఅన్ని విషయాలపై దిశానిర్దేశం చేస్తారని అన్నారు. ఈ మేరకు రేవంత్ రెడ్డి ప్రభుత్వంపై కేటీఆర్ మరోసార్గి ÷ర్ అయ్యారు. రేవంత్ రెడ్డి సర్కార్‌కి హనీమూన్ ముగిసిందంటూ ఆయన ఎద్దేవా చేశారు. శనివార తెలంగాణ భవన్ లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. ఈ సంధ్బంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఆయన ప్రభుత్వంపై కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. లోకల్ బాడీ ఎన్నికల తర్వాత బీఆర్ఎస్ పార్టీ మెంబర్ షిప్

మిగతా 12లో..



## కేసీఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

**నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టులపై ప్రధానంగా చర్చ**

- ఇదే అంశంపై ఉద్యమ కార్యాచరణకు బీఆర్ఎస్ సిద్ధం
- మీడియాతో మాట్లాడి వివరాలు వెల్లడించనున్న కేసీఆర్



హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): తెలంగాణ భవన్‌లో ఆదివారం బీఆర్ఎస్ శాసనసభాపక్షం, రాష్ట్ర కార్యవర్గం భేటీ కానుంది. పార్టీ అధినేత కేసీఆర్ నేతృత్వంలో నేతలు సమావేశం కానున్నారు. ఇందులో ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పాల్గొననున్నారు. నదీ జలాలు, సాగునీటి ప్రాజెక్టుల అంశంపై పోరుకు బీఆర్ఎస్ సిద్ధమవుతోంది. ఈ సమావేశంలో వీటిపై కేసీఆర్ ఉద్యమ కార్యాచరణ

మిగతా 2లో..



## రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

- పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్య పెంపుదల
- ఆదేశాలు జారీచేసిన వైద్యారోగ్యశాఖ మంత్రి దామోదర

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు, పరిశోధనలకు పెద్దపీట వేస్తూ వైద్యారోగ్య శాఖ కీలక నిర్ణయాలు తీసుకుంది. ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో పీజీ, సూపర్ స్పెషాలిటీ సీట్ల సంఖ్యను పెంచేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని అధికారులకు మంత్రి దామోదర రాజనర్సింహ ఆదేశాలు జారీ చేశారు. మెడికల్ కాలేజీల పనితీరుపై ఎంసీఎంసీ కమిటీలు

మిగతా 12లో..

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు

### ప్రభాకర్ రావుపై విచారణ వేగవంతం

### ఆధారాలు రాబల్లే యత్నాల్లో అధికారులు

హైదరాబాద్, డిసెంబర్20(ప్రజాజ్యోతి): తెలంగాణలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ విచారణ వేగం పెంచింది. ఈ కేసులో తెలంగాణ ప్రభుత్వం తాజాగా కొత్త ప్రత్యేక దర్యాప్తు బృందం ను ఏర్పాటు చేసిన విషయం తెలిసిందే. హైదరాబాద్ సీపీ సజ్జనార్ నేతృత్వంలో సిట్ విచారణ కొనసాగనుంది. కొత్తగా ఏర్పాటు చేసిన సిట్‌లో 9 మంది అధికారులు ఉన్నారు. ఈ నేపథ్యంలో సిట్ అధికారులు శనివారం నుంచి కీలక విచారణను ప్రారంభించారు. ఈ కేసులో కీలక నిందితుడు, ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు కస్టోడియల్ విచారణ గడువును మరో వారం రోజుల పాటు సుప్రీం కోర్టు పొడిగించింది. ఇందులో భాగంగా ప్రభాకర్ రావును పోలీసులు మళ్లీ జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి విచారణ చేపట్టనున్నారు. వారం రోజుల విచారణలో ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి సంబంధించిన కీలక

మిగతా 2లో..



## పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

### 16 మంది ఎమ్మెల్యేల పనితీరుపై ఆగ్రహం

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): పంచాయతీ ఎన్నికల ఫలితాలపై కాంగ్రెస్ అధిష్ఠానం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించింది. సీఎం రేవంత్‌రెడ్డి , టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, కాంగ్రెస్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌ఛార్జి మీనాక్షి నటరాజన్ తదితరులు సమావేశానికి హాజరయ్యారు. పంచాయతీ ఎన్నికల ఫలితాలపై చర్చించారు. ఇటీవలి ఫలితాలపై

మిగతా 12లో..

## నాంపల్లి కోర్టుకు హాజరైన సీఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్20(ప్రజాజ్యోతి): తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శనివారం నాంపల్లి ప్రజాప్రతినిధుల స్పెషల్ కోర్టుకు వ్యక్తిగతంగా హాజరయ్యారు. ఉస్మానియా యూనివర్సిటీ, తిరుమలగిరి, మట్టంపల్లి పోలీస్ స్టేషన్లలో గతంలో నమోదైన కేసుల విచారణకు ఆయన హాజరు కావడం విశేషం. మూడు కేసులు ప్రధానంగా ఎన్నికల కోడ్ ఉల్లంఘనలు, పోలీసులపై అనుచిత వ్యాఖ్యలు లేదా రాజకీయ


మిగతా 12లో..

## బీఆర్ఎస్‌తో పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం ఏముంది

### కాంగ్రెస్ విమర్శలపై మండిపడ్డ కిషన్ రెడ్డి

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): పసలేని, తెలివి తక్కువ వాళ్ళు బీఆర్ఎస్‌తో బీజేపీకి పొత్తు ఉందని మాట్లాడుతారని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మండిపడ్డారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కిషన్ రెడ్డి స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. ఎవరితో బీజేపీ పొత్తు పెట్టుకోవాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు. ప్రధాని మోదీ.. కేసీఆర్ ఆరోగ్య పరిస్థితిపై అడిగితే తప్పేంటి ప్రశ్నించారు. గతంలో సోనియా గాంధీ ఆరోగ్య పరిస్థితిపై కూడా అడిగారని గుర్తుచేశారు. పసలేని వాళ్లు తమ మీద ఆరోపణలు చేస్తే జవాబు చెప్పాల్సిన అవసరం లేదన్నారు.రాజకీయ విమర్శలు మాని ప్రజలకు మేలు చేసే పనులు చేయాలని హితవుపలికారు. ఆదాయం వ్యక్తిగత అవసరాల కోసం జీహెచ్ఎంసీలో మునిసిపాలిటీలు , కార్పొరేషన్ల విలీనం చేశారని.. దీనిపై మొదటి నుంచి బీజేపీ అభ్యంతరం చెబుతోందన్నారు. గ్రామాల్లో గెలిచిన సర్పంచ్‌లను డబ్బు ఆశ , ఇతర అంశాలను సాకుగా చూపి కాంగ్రెస్‌లోకి రావాలని కోరుతున్నారని మండిపడ్డారు. గ్రామ పంచాయితీలకు రాష్ట్ర ప్రభుత్వం చేసేది ఏం ఉండదన్నారు. గ్రామంలోని ప్రతి అభివృద్ధికి కేంద్ర నిధులే ప్రధానమని స్పష్టం చేశారు.

బీజేపీలో గెలిచిన సర్పంచ్‌లకు కేంద్ర ప్రభుత్వం ఇచ్చే నిధుల మీద అవగాహన ఉందని కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.



## బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

### అందుకే అవినీతి కేసుల్లో విచారణలు పక్కదారి

### మండిపడ్డ కేంద్రమంత్రి బండి సంజయ్



హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మాజీ సీఎం కేసీఆర్‌లపై కేంద్ర హోం శాఖ సహాయక మంత్రి, బీజేపీ నేత బండి సంజయ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణలో కాంగ్రెస్ పాలన.. అవినీతి మయంగా, దరిద్రంగా ఉందని ఆయన ధ్వజమెత్తారు. తల నరికినా.. పైసా లేదని సీఎం రేవంత్ అంటున్నారని.. అందువల్లే ఇక్కడి ప్రజలు ఆంధ్రప్రదేశ్‌లాగే డబుల్ ఇంజిన్ సర్కారును కోరుకుంటున్నారని విమర్శించారు. ఈసారి ఎన్నికలు ఎప్పుడొచ్చినా అధికారం తమదేనని ఆశాభావం వ్యక్తం చేశారు.

మిగతా 12లో..

# సంపాదకీయం

## గ్రామాల బలోపేతం లక్ష్యం కావాలి!

తెలంగాణ పంచాయితీ ఎన్నికలు ముగిసాయి. ఈ ఎన్నికలతోనే ఇంకా అయిపోలేదు. మున్ముందు మరోమారు ఎంపిటిసి, జడ్పీటిసి ఎన్నికలు జరగాల్సి ఉంది. నిజానికి అన్నీ కలిపి ఒకే దఫాలో నిర్వహించి ఉంటే ఖర్చులు కలిసి వచ్చేవి. జమిలిగా నిర్వహించడం ద్వారా ఖర్చులు తగ్గించుకోవచ్చు. కానీ అలా జరగడం ఏ పార్టీకి ఇష్టం లేదు. అలా జరిగివుంటే ఖజానాపై భారం తగ్గేది. కానీ రాజకీయ పార్టీలకు ముఖ్యంగా అధికార పార్టీకి వరుస ఎన్నికలు జరపడం ఇష్టం. ఎన్నికలు జరిపి పాలకవర్గాలను ఎన్నిక చేయడం ముఖ్యం కాదు. ఎన్నికల్లో తమవారిని ఎన్నుకోవడం వీరికి ముఖ్యం. ఎవరు అధికారంలో ఉన్నా ఇదే చేస్తారు. ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ అదే చేసింది. అప్పుల్లో కూరుకు పోయిన రాష్ట్రం అప్పుల నుంచి బయటపే అవకాశాలను వదులు కుంటుందనడానికి ఇదో నిరద్శనం. ఒకే విడతలో ఎన్నికల నిర్వహణ వల్ల అటు ప్రజలకు, ఇటు అధికారులకు కలసి వచ్చేది. కానీ ఇప్పుడు మళ్లీ మండల, జడ్పీ ఎన్నికలతో పాటు మున్సిపల్ ఎన్నికలు నిర్వహించాల్సి ఉంది. మొత్తంగా ఇటీవలి పంచాయితీ ఎన్నికల్లో ప్రజల తీర్పు ఎలా ఉన్నా ఓటేయడానికి భారీగా తరలి వచ్చారు. దీంతో దాదాపు కొన్నిచోట్ల 90శాతం కూడా ఓటింగ్ దాటింది. ప్రజలు కూడా తెలివి మీరారు. అందరి వద్దా డబ్బులు తీసుకుని వేయాల్సిన వారికి ఓటేశారు. నిలదీస్తే ఒట్లు పెట్టుకుని పక్కకు జరిగారు. మీకూ ఓటేశామని బాసలు చేశారు. కొందరు ఓటమిని తట్టుకోలేక తమ డబ్బులు వాపస్ ఇవ్వాలని ఊరంతా తిరిగారు. ప్రజలు మాత్రం ఎవరి వద్ద డబ్బులు తీసుకున్నా...తాము కోరుకున్న వారికే ఓటు వేసి తీర్పునిచ్చారు. అయితే అధికారంలో కాంగ్రెస్ పార్టీ ఉండడంతో సహజంగానే కాంగ్రెస్ పార్టీ బలపర్చిన వారికే ఎక్కువ ఓట్లు పడ్డాయి. ఎక్కువమంది వారే గెలిచారు. రాష్ట్రంలో తాజాగా ముగిసిన మూడు దశల స్థానిక సంస్థల ఎన్నికలు ఈ ఫలితాలనే వెల్లడించాయి. ఇవి కేవలం రాజకీయ గెలుపోటముల లెక్కలుగానే చూడాలి. ఓ రకంగా చెప్పాలంటే పార్టీ, అభ్యర్థి, డబ్బులు ఈ మూడూ ఎన్నికల్లో ప్రభావితం చేశాయి. తెలంగాణ సామాన్య ప్రజాజీవన ప్రమాణంపై ప్రజలు ఇచ్చిన స్పష్టమైన తీర్పు అని చెప్పడానికి లేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ మద్దతు పొందిన సర్పంచ్ అభ్యర్థులు సుమారు 7 వేల పంచాయతీల్లో విజయం సాధించడం ఇందుకు నిదర్శనం. గతంలో ఎప్పుడూ లేనంతగా పంచాయితీల్లో డబ్బులు వెదజల్లారు. ఒక్కో గ్రామంలో 50లక్షల వరకు ఖర్చు పెట్టిన వారు ఉన్నారు. ఈ ప్రజా తీర్పు ఫలితాల్లోనే కాదు, ఎన్నికల పక్రియలోనూ ప్రతిబింబించింది. స్థానిక సంస్థల ఎన్నికలు పార్టీ గుర్తులతో జరగవు. అయినా జనం డబ్బులకే ఓటేశారు. ఎందుకంటే ఎప్పుడూ లేని విధంగా గ్రామాల్లో కూడా సర్పంచ్ అభ్యర్థులు సొంత మేనిఫెస్టోనే ప్రచారం చేశారు. అయితే ఓటును సద్వినియోగం చేసుకోవాలన్న ప్రజాస్వామ్య ఆకాంక్ష ప్రజల్లో కనిపించింది. పార్టీ గుర్తులు లేకుండా జరిగిన ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఏడు వేల పంచాయతీల్లో గెలవడం కారణంగా ఇక పంచాయితీలను బలోపేతం చేయడం ద్వారా ప్రజా తీర్పును గౌరవించాలి. పంచాయితీలు ఆర్థికంగా బలపడేలా చేయాలి. ప్రజలు పార్టీ గుర్తుకు కాదు, పాలనకు ఓటు వేశారు. స్థానిక సంస్థలు అధికార విస్తరణకు కాదు, ప్రజల స్వయం పాలనకు వేదికలని గుర్తించాలి. ఇకపోతే ఎన్నికల్లో అనేక అంశాలు ప్రభావం చూపుతాయి. అది అధికార పార్టీకి ఎప్పుడూ అనుకూలంగా ఉంటుంది. రేవంత్‌రెడ్డి ప్రభుత్వం అమలుచేస్తోన్న ఆరు గ్యారెంటీల్లో మహాలక్ష్మి, గృహజ్యోతి, రైతు భరోసా, ఇందిరమ్మ ఇళ్లు వంటి పథకాలు కూడా ఓటర్లపై ప్రభావం చూపి ఉంటాయి. . ఉచిత బస్సు ప్రయాణం, రూ.500లకే గ్యాస్ సిలిండర్లు, ఉచిత విద్యుత్... వంటివి మహిళలను ప్రభావితం చేసే పథకాలు. అందువల్ల ఈ ఎన్నికల్లో మహిళలు అత్యదికంగా ఓటేశారు. గృహజ్యోతి, ఉద్యోగ భర్తీలు వంటి ప్రచారాలు కూడా కలసి వచ్చాయి. రైతు భరోసా, సన్నవడ్లకు బోనస్ వంటివి అన్నదాతలో కొంత ధైర్యాన్ని నింపి ఉంటాయి. పేదవారికి ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటివి కూడా ప్రభావం చూపాయి. రేషన్ బియ్యం అంటే ముక్కిన బియ్యం కాకుండా కిలో రూపాయికే సన్నబియ్యం ఇవ్వడం కూడా కలసి వచ్చింది. అయితే ఇందులో కేంద్ర ప్రభుత్వ వాటానే హెచ్చుగా ఉన్నా, సామాన్య ప్రజలకు ఇది బోధపడదు. నిజానికి నీళ్లు, నియామకాలు అన్న ట్యాగ్ లైన్‌తో ఏర్పడ్డ తెలంగాణ మరోమారు వంచనకు గురయ్యింది. గత ప్రభుత్వ పదేళ్ల పాలనలో పెరిగిన అప్పులు, పెండింగ్ ప్రాజెక్టులు... ఈ భారాన్ని నేటి ప్రభుత్వం మోస్తూనే ఉంది. అలాగని ఈ ప్రభుత్వం కూడా అప్పులు చేయకుండా మడికట్టుకుని కూర్చో లేదు. ఉచిత పథకాలను రద్దు చేస్తే ఎక్కడ ఉద్యోగం ఊడుతుందో అన్న భయంతో ఉచితాలకే పెద్దపీట వేస్తున్నారు. దీంతో అప్పుల భారం మరింత పెరుగుతూ పోతోంది. నేడు ప్రతి గ్రామం ప్రగతి పథంలో నడవాలంటే పంచాయితీలు బలపడాలి. పంచాయితీల్లో పన్నుల వసూళ్లపైనే కాకుండా స్వయం సమృద్ధి సాధించేలా పాలన సాగించాలి. గ్రామపాలనకు అర్థం మారాలి. సర్పంచ్‌లు కేంద్రంగా కార్యకలాపాలు సాగాలి. ధాన్యం సేకరణ మొదలు, నీటి సరఫరా, విద్యుత్ వినియోగం, ఉచిత విద్యుత్‌పై అజమాయిషీ వంటి అనేక విషయాలు గ్రామ సర్పంచ్‌లకు తెలిసేలా జరగాలి. అభివృద్ధి సంక్షేమంలో వారిని బాధ్యులను చేయడం ద్వారా గ్రామ స్వరాజ్యానికి పునాది వేయాలి.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్ దూకుడు




**మొదటిపేజీ తరువాయి..**

నిజాలు వెలుగులోకి వచ్చే అవకాశాలు ఉన్నాయని పోలీస్ వర్గాలు భావిస్తున్నాయి. ఈ కేసుకు సంబంధించిన కీలక ఆధారాలు, మరికొందరి పాత్రపై స్పష్టత వచ్చే అవకాశం ఉండటంతో రాజకీయ, పరిపాలనా వర్గాల్లో తీవ్ర ఉత్కంఠ నెలకొంది. ఈ క్రమంలో జూబ్లీహిల్స్ పీఎస్‌లో ప్రస్తుతం ప్రభాకర్ రావును సిట్ అధికారులు విచారిస్తున్నారు. ఈ కేసును సమగ్రంగా పరిశీలించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం కొత్త సిట్‌ను నియమించగా.. ఆ బృందంతో శుక్రవారం హైదరాబాద్ సీపీ సజ్జనార్ ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కేసు పురోగతి, విచారణ విధానం, సాంకేతిక అంశాలు, ఆధారాల సేకరణ వంటి పలు కీలక విషయాలపై సిట్ అధికారులకు సీపీ స్పష్టమైన దిశానిర్దేశర చేసినట్లు తెలుస్తోంది. ఈ మేరకు శనివారం ఉదయం నుంచే పలువురు సిట్ అధికారులు జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని విచారణ ప్రారంభించారు. అధికారులు ఈ వారం రోజుల పాటు ప్రభాకర్ రావును నిరంతరంగా ప్రశ్నించనున్నారు. సిట్ విచారణను సమర్థవంతంగా నిర్వహించేందుకు బషీర్‌బాగ్‌లోని సీసీఎస్ కార్యాలయంలో ప్రత్యేకంగా ఒక రూమ్‌ను కేటాయించారు. అక్కడే కస్టోడియల్ విచారణ జరగనుంది. ప్రభాకర్ రావును ఈ నెల 25వ తేదీ వరకు కస్టడీలో ఉంచి విచారించేందుకు సుప్రీంకోర్టు అనుమతి లభించినట్లు సమాచారం. ఇప్పటికే ఈ కేసులో అరెస్టయిన ఇతర నిందితులను కూడా సిట్ అధికారులు పిలిపించి, ప్రభాకర్ రావు ఎదుటే ప్రశ్నిస్తున్నారు. గతంలో వారు ఇచ్చిన స్టేట్‌మెంట్లు, సాంకేతిక ఆధారాలు, డేటా విశ్లేషణ ఆధారంగా ప్రభాకర్ రావును సమగ్రంగా విచారిస్తున్నారు.ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పాత్ర పోషించిన వ్యక్తిగా భావిస్తున్న ప్రణీత్ రావుతో కలిపి కూడా ప్రభాకర్ రావును సిట్ అధికారులు ప్రశ్నించనున్నారు. వీరిద్దరి మధ్య జరిగిన సంభాషణలు, ఆదేశాలు, అమలైన విధానం, రాజకీయ నేతలు, ఇతరుల ఫోన్ల ట్యాపింగ్ అంశాలపై స్పష్టత కోసం అధికారులు దృష్టి సారించినట్లు తెలుస్తోంది.

# కేసీఆర్ అధ్యక్షతన నేడు బీఆర్ఎస్ శాసనసభాపక్షం భేటీ

**మొదటిపేజీ తరువాయి..**

ఖప్రకటించనున్నట్లు సమాచారం. ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓటమి తర్వాత గులాబీ బాస్, మాజీ సీఎం కేసీఆర్ ఫాంహౌస్‌కే పరిమితమయ్యారు. ఇటీవల జరిగిన జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక, స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించిన సమావేశాలు, పార్టీ నేతలతో సమావేశాలను కూడా కేసీఆర్ అక్కడి నుంచే నిర్వహిస్తూ వస్తున్నారు. ఈ రెండేళ్లలో కేసీఆర్ ప్రజలకు కనిపించింది చాలా అరుదనే చెప్పుకోవాలి. అయితే తెలంగాణ సాగునీటి



హక్కుల రక్షణ కోసం కేసీఆర్ రంగంలోకి దిగనున్నారు. ఆదివారం తెలంగాణ భవన్‌కు బీఆర్ఎస్ అధినేత రానున్నారు.కేసీఆర్ అధ్యక్షతన రేపు మధ్యాహ్నం 2 గంటలకు బీఆర్ఎస్ఎల్పీ, రాష్ట్ర కార్యవర్గ సంయుక్త సమావేశం జరుగనుంది. నదీ జలాల విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యంపై కేసీఆర్ సమరశంఖం పూరించనున్నారు. తెలంగాణ సాగునీటి హక్కుల రక్షణ కోసం మరో ప్రజా ఉద్యమంపై మాజీ సీఎం దిశానిర్దేశర చేయనున్నారు. బీఆర్ఎస్ఎల్పీ సమావేశం తర్వాత కేసీఆర్ మీడియాతో మాట్లాడే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. పాలమూరు - రంగారెడ్డి ప్రాజెక్ట్‌లో 45 టీఎంసీలకే కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకుందనేది బీఆర్ఎస్ వాదన. నదుల అనుసంధానం పేరుతో ఏపీ జలదోపిడీకి కేంద్రం సహకరిస్తోందని ఆ పార్టీ ఆరోపిస్తోంది. రాష్టం÷-ర నుంచి 8 మంది బీజేపీ ఎంపీలు ఉన్నా నోరు మెదపటం లేదని కేసీఆర్ ఆగ్రహం వ్యక్తం చేస్తున్న పరిస్థితి. కాంగ్రెస్, బీజేపీలను తెలంగాణ సమాజం ముందు దోషిగా నిలబెడతామని బీఆర్ఎస్ చెబుతోంది. మరోవైపు బీఆర్ఎస్ పార్టీ ప్రక్షాళనలపైనా కేసీఆర్ దృష్టి సారించారు. పార్టీని సంస్థాగతంగా బలోపేతం చేసేందుకు కేసీఆర్ ప్రణాళికలు రూపొందిస్తున్నట్లు తెలుస్తోంది. కాగా.. చాలా రోజుల తర్వాత తమ అధినేత తెలంగాణ భవన్‌కు రానుండటంతో పార్టీ శ్రేణుల్లో జోష్ నెలకొంది.

# ఆఫర్ల పేరుతో సైబర్ నేరాలు

## అప్రమత్తంగా ఉండాల్సిందే ప్రజలను హెచ్చరించిన సిపి సజ్జన్నార్

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): ఏపీకే ఫైల్స్, ఓటీపీ, బ్యాంక్ ట్రాన్సిషన్ పై అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ సజ్జనార్ అన్నారు. శనివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. 'బయట రాష్ట్రాల్లో ఉండి నిందితులు సైబర్ నేరాలకు పాల్పడుతున్నారు. నగర్‌లో ట్రాఫిక్ సమస్యల నివారణకు త్వరలో చర్యలు కూడా తీసుకుంటాం. మధుర నగర్ పోలీస్ స్టేషన్ ను త్వరలోనే ప్రజలకి అనువుగా అందుబాటులో ఉండే ప్రాంతంలో ఏర్పాటు చేస్తాం' అని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ కేసు పై కూడా సజ్జనార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో



వేరొక స్టేట్స్ లో ఉన్న నిందితుల్ని గుర్తించడం, డబ్బును రికవరీ చేయడం కష్టంగా మారింది. ఈ సైబర్ మోసాల కారణంగా హైదరాబాద్ ప్రజలు రోజుకు కోటి రూపాయలు నష్టపోతున్నారు. అలానే సైబర్ నేరగాళ్లు రెండు విధాలుగా నేరాలకు పాల్పడుతున్నారు. ఒకటి పెట్టుబడి పేరుతో మోసం చేస్తున్నారు.... రెండోవది డిజిటల్ అరెస్ట్ తో మోసం చేస్తున్నారని హెచ్చరించారు. డిజిటల్ అరెస్ట్ తో ఎక్కువగా వృద్ధులు, రిటైడ్ ఉద్యోగులు మోసపోతున్నారు. ప్రజలు సైబర్ కేటుగాళ్లు, వాళ్ల మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి. ఏమైనా అనుమానాస్పద కాల్స్ వస్తే 1930 కి లేదా 100 కి కాల్ చేయాలన్నారు. రాబోయే పండుగలు సంక్రాంతి, క్రిస్మస్ సందర్భంగా సైబర్ నేరగాళ్లు ఆఫర్ల పేరుతో మోసాలకు పాల్పడే అవకాశం ఉంది. ఇక మధుర సిట్ ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. ఈ కేసుల్లో ఇన్వెస్టిగేషన్ జరుగుతుందని, త్వరలో అన్ని వివరాలు తెలియజేస్తామని సజ్జనార్ వెల్లడించారు. ఫోన్ ట్యాపింగ్ విషయంలో అన్ని వివరాలు సేకరిస్తున్నామన్నారు. దీనికి సంబంధించి సిట్ కార్యాలయం విషయంలో ఆలోచన చేస్తున్నామని, ప్రస్తుతం జూబ్లీహిల్స్ పీఎస్ లోనే ఫోన్ ట్యాపింగ్ సంబంధించి విచారణ సాగుతుందని తెలిపారు. మరోవైపు ఐ బొమ్మ రవి కేసు గురించి అడిషనల్ సీపీ శ్రీనివాస్ పలు విషయాలను వెల్లడించారు. 'ఐ బొమ్మ రవి విచారణ జరుగుతుంది. సమాధానాలు చెప్పడంలేదని బయట ఊహాగానాలు వస్తున్నాయి.

మా స్టైల్ లో మేము విచారణ చేస్తున్నాము. అతని నుండి సమాధానాలు రాబడుతున్నాం' అని ఆయన వెల్లడించారు.

# ఉపాధిలో గాంధీ పేరు తొలగించడం దారుణం

**మొదటిపేజీ తరువాయి..**

తీసుకువచ్చిన వికసిత్ భారత్ గ్యారెంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ జీవికా మిషన్ బిల్లుకు ఇటీవల పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో ఆమోదం లభించింది.దీనిపై సోనియాగాంధీ తొలిసారి స్పందించారు. మహాత్మాగాంధీ పేరును ఉద్దేశపూర్వకంగానే కేంద్రం తొలగించిందని, ఉపాధి హామీ పథకం రూపురేఖలను కుట్రపూరితకంగా మార్చేసిందని తప్పుపట్టారు. ఎలాంటి సంప్రదింపులు లేకుండా, భాగస్వాములతో సంప్రదింపులు జరపకుండా, విపక్షాలను పరిగణనలోకి తీసుకోకుండా కేంద్రం ఈ మార్పులు తీసుకువచ్చిందని అన్నారు. ఈ మేరకు ఒక వీడియోను విడుదల చేశారు. 20 ఏళ్ల క్రితం మన్మోహన్ ప్రధానిగా ఉన్నప్పుడు ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను పార్లమెంటులో ఏకాభిప్రాయంతో ఆమోదించాం. ఈ పథకంతో పేదల ఉపాధికి చట్టపరమైన హక్కు కలిగింది. తద్వారా గ్రామీణ పంచాయతీలు బలపడడానికి దోహదపడింది. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో మహాత్మాగాంధీ కలన సాకారానికి పటిష్టమైన అడుగు వేశాం' అని సోనియాగాంధీ చెప్పారు. దేశంలోని కోట్లాది మంది రైతులు, కార్మికులు, భూమిలేని వారి ప్రయోజనాలపై మోదీ ప్రభుత్వం దాడి జరిపిందని, గత 11 ఏళ్లుగా గ్రామీణ పేదల ప్రయోజనాలను కేంద్రం నిర్లక్ష్యం చేసిందని సోనియాగాంధీ విమర్శించారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏతో ఉపాధి వలసలకు కళ్లెం పడిందని, ఉపాధికి చట్టపరమైన హక్కు లభించిందని, గ్రామ పంచాయతీలు సాధికారత సాధించాయని చెప్పారు. అయితే ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏపై ప్రభుత్వం ఇటీవల బుల్డోజర్ నడిపిందని, మహాత్మాగాంధీ పేరును తొలగించడమే కాకుండా హామీ పథకం రూపురేఖలనే మార్చేసిందని తప్పుపట్టారు. ఎవరినీ సంప్రదించకుండా, చర్చలు లేకుండా, విపక్షాలను ఖాతరు చేయకుండా కుట్రపూరితంగా ఈ మార్పులు చేసిందని అన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు దేశవ్యాప్తంగా ఉన్న లక్షలాది మంది పార్టీ కార్యకర్తలు సిద్ధంగా ఉన్నారని సోనియాగాంధీ తెలిపారు. ఎంజీఎన్‌ఆర్‌ఈజీఏను తేవడం, అమలు చేయడంలో కాంగ్రెస్ కీలక పాత్ర పోషించదని, అయితే ఇది ఎన్నడూ పార్టీ అంశంగా తీసుకోలేదని, జాతీయ, ప్రజా ప్రయోజనాలతో సంబంధం కలిగిన స్కీమ్‌గానే తాము భావించామని చెప్పారు. ఈ చట్టాన్ని బలహీనపరచడం ద్వారా మోదీ లక్షలాది మంది రైతులు, కార్మికులు, గ్రామీణ రంగంలో భూముల్లేని పేదల ప్రయోజనాలపై దాడి జరిపారని అన్నారు. ఈ దాడిని ప్రతిఘటించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని చెప్పారు. 20 ఏళ్ల క్రితం తాను కూడా పేదప్రజానీకం ఉపాధి హక్కుల కోసం



పోరాడానని, ఇవాళ తిరిగి కేంద్రం తెచ్చిన నల్లచట్టానికి వ్యతిరేకంగా పోరాడేందుకు కట్టుబడి ఉన్నానని చెప్పారు. తనతో పాటు లక్షలాది మంది కార్యకర్తలు ఇందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. పార్లమెంటు శీతాకాల సమావేశాల చివరిరోజున 'వీబీ-జీ రామ్ జీ' బిల్లును ఉభయసభల్లో ఆమోదించారు. ఆరోజు సాయంత్రం లోక్‌సభ ఆమోదించిన కొన్ని గంటల్లోనే ఎగువసభ అర్థరాత్రి సమయంలో మూజువాణి ఓటుతో బిల్లును ఆమోదించింది. తగినంత సమయం ఇవ్వకుండా హడావిడిగా బిల్లుకు ఆమోదం తెలపడంపై విపక్షాలు రాజ్యసభ నుంచి వాకౌట్ చేశాయి. మొత్తంగా లోక్‌సభలో 8 గంటల సేపు, రాజ్యసభలో 5 గంటల సేపు చర్చ జరిగింది. జేపీసీ వేయాలన్న డిమాండ్‌ను లోక్‌సభ స్పీకర్ ఓం బిర్లా తిరస్కరించారు. మహాత్మాగాంధీని అవమానించి, పని హక్కును అణిచివేసిన ప్రభుత్వ నిరంకుశత్వంపై పోరాడతామని మల్లికార్జున్ ఖర్గే ప్రకటించారు.

# ఉద్యోగ నియామకాల్లో జాప్యం తగదు

**మొదటిపేజీ తరువాయి..**

తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. న్యాయమైన, పారదర్శక నియామకాల ద్వారానే ప్రజాసేవలో ప్రతిభకు స్థానం ఉంటుందని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. రామోజీ ఫిల్మ్ సిటీలో ఏర్పాటు చేసిన 26వ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ల జాతీయ సదస్సు ముగింపు కార్యక్రమంలో భట్టి విక్రమార్క పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి మాట్లాడుతూ.. పరీక్షలకు వార్షిక జాబ్ క్యాలెండర్ తప్పనిసరని అన్నారు. ఉద్యోగ నియామకాల జాప్యం యువత భవిష్యత్తును దెబ్బతీస్తాయని.. ముందస్తు ప్రణాళికతోనే వారిలో విశ్వాసం పెరుగుతుందని చెప్పుకొచ్చారు. తెలంగాణ పీఎస్సీ విజయవంతంగా జాబ్ క్యాలెండర్ అమలు చేస్తోందని చెప్తూ కమిషన్ ఛైర్మన్, సభ్యులను రాష్ట్ర ప్రభుత్వం తరఫున అభినందించారు. పారదర్శకతే పబ్లిక్ సర్వీస్ కమిషన్ల ప్రాణమని.. ప్రశ్నాపత్రాల తయారీ నుంచి తుది ఎంపిక వరకూ ప్రతి దశ స్పష్టంగా ఉండాలన్నారు. ప్రశ్నాపత్రాల లీకేజ్‌లు ప్రజాసేవ విలువలకు విరుద్ధమని.. వాటిని కట్టడి చేసేందుకు ఆధునిక భద్రతా వ్యవస్థలు, నైతిక శిక్షణ అవసరమని సూచించారు. రిజర్వేషన్లు సంఖ్యలకే కాదని, వాస్తవిక ఫలితాలు ఇవ్వాలంటూ డిప్యూటీ సీఎం భట్టి చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమానికి ఉప రాష్ట్రపతి సీపీ రాధాకృష్ణన్, రాచకొండ పోలీస్ కమిషనర్ సుధీర్ బాబు, పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఛైర్మన్ బుర్రా వెంకటేశం హాజరయ్యారు.

# రౌడీయిజం చేస్తే..యోగీ బాట పడతాం

**కాలుకు కాలు.. చేయికి చేయి తీస్తాం**

**రాజకీయం చేయాల్సి వస్తే వెనక్కి తగ్గం**

**ప్రజల కోసం కూటమిగా కలసి సాగుతున్నాం**

**మీ ఉడత బెరిదింపులకు భయపడేది లేదు**

**వైకాపా నేతలకు డిప్యూటి సిఎం పవన్ ఘాటు హెచ్చరిక**

**పొట్టి శ్రీరాములు జలధార పథకానికి పెరవలిలో శ్రీకారం**

కాకినాడ,డిసెంబర్20 : వైకాపా రౌడీలకు యోగి ఆదిత్యనాథ్ వంటి ట్రీట్‌మెంట్ ఇవ్వాల్సి ఉందని డిప్యూటి సిఎం పవన్ కల్యాణ్ హెచ్చరించారు. ప్రాజెక్టు ఎందుకు ఆలస్యమవుతుందంటూ వైకాపా నేతలు ఆరోపణలు చేస్తున్నారు. వైకాపా అధికారంలో ఉన్నప్పుడూ బెదిరింపులకు భయపడలేదు. దౌర్జన్యాలకు దిగుతూ మళ్లీ వస్తామంటూ దిగజారి మాట్లాడుతున్నారు. రెండు రోజులు కిరాయి గూండాలు, రౌడీల వివరాలు ఆరా తీస్తే పరిస్థితి తెలుస్తుంది. రౌడీలపై రాజకీయ నిర్ణయం తీసుకుంటే మళ్లీ ఇలాంటి మాటలు రావు. ఆరోపణలు చేసేవారిని హెచ్చరిస్తున్నా.. రాజకీయ నిర్ణయం వరకూ తీసుకెళ్లొద్దు. అధికారం ఉన్నా.. లేకపోయినా.. పవన్ ఎప్పుడూ పవన్‌లానే ఉంటాడని ఘాటు హెచ్చరికలు చేశారు. బూర్గుల రామకృష్ణారావు, పొట్టి శ్రీరాములు ఎప్పుడూ తన గుండెల్లో ఉంటారని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు మండలం పెరవలిలో అమరజీవి జలధార పథకానికి ఆయన శంకుస్థాపన చేసి మాట్లాడారు. వాటర్ గ్రిడ్ ప్రాజెక్టుకు 5 జిల్లాల పరిధిలో రూ.7,910 కోట్లు ఖర్చు చేస్తున్నట్లు చెప్పారు. దీని ద్వారా 1.20 కోట్ల మంది దాహార్తి




తీర్చాలన్నది లక్ష్యమన్నారు. ఎక్కువ తీర ప్రాంతాలు కలిపేలా ప్రాజెక్టు రూపకల్పన చేసినట్లు చెప్పారు. 2027 నాటికి పూర్తి చేయాలనే లక్ష్యంతో సాగుతున్నట్లు వివరించారు. పెరవలిలో నిర్వహించిన సభలో వైసీపీపై డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ నిప్పులు చెరిగారు. వైసీపీ నాయకులు చేసిన వ్యాఖ్యలపై తీవ్ర స్థాయిలో విరుచుకుపడ్డారు. అధికారంలో ఉండగా వైసీపీకి భయపడేదిలేని, పదేళ్లుగా పార్టీ పెట్టి కూడా వెనక్కు తగ్గానని జనసేన అధినేత చెప్పుకొచ్చారు. సీట్లు అమ్ముకున్నానని తనపై విమర్శలు గుప్పించారన్న పవన్.. ప్రజల కోసమే సీట్లు తగ్గించుకున్నానని తెలిపారు. తెలుగువారి ఆత్మగౌరవం కోసం పోరాడిన బూర్గుల రామకృష్ణా రావు, పొట్టి శ్రీరాములే తనకు స్ఫూర్తి అని ఈ సందర్భంగా ఉప ముఖ్యమంత్రి స్పష్టం చేశారు. విభజన వల్ల నష్టపోయాం.. ఇక నష్టపోకూడదనే మేమంతా ఏకమయ్యాం. ఎవరి ప్రాణ త్యాగంతో రాష్ట్రం ఏర్పడిందో వారిని స్మరించు కోవడం మన ధ్యేయం. త్యాగజీవి పొట్టి శ్రీరాములు విగ్రహానికి దండ వేద్దామంటే ఎక్కడా విగ్రహం కనిపించలేదు. రాష్ట్రం కోసం త్యాగం చేసిన వ్యక్తిని నెల్లూరు జిల్లాకు పరిమితం చేశాం. ప్రధానిమంత్రికి ప్రపంచమంతా శత్రువుల్లా తయారయ్యారు. కొన్ని పరిణామాల వల్ల ఆయన నా సభలకూ రావడానికి ఇబ్బంది పడుతున్నారు. తెలుగు జాతి, తెలుగు ఆత్మగౌరవం అని మొదటిసారి మాట్లాడిన వ్యక్తి పొట్టి శ్రీరాములు. డొక్కా సీతమ్మ కులం చూడలేదు. అమ్మా.. ఆకలి అంటే అన్నం పెట్టారు. చిన్న పిల్లలకు గుర్తుండిపోయేలా మధ్యాహ్న భోజన పథకానికి ఆమె పేరు పెట్టాం. రాష్ట్రానికి మంచి స్పందన జరగాలనే నేను తగ్గి, కూటమితో కలిశాను' అని పవన్ పేర్కొన్నారు. ప్రజలకు స్వచ్ఛమైన తాగునీరు అందించాలనే లక్ష్యంతో వాటర్ గ్రిడ్ పథకం చేపట్టామని ఈ సందర్భంగా పవన్ అన్నారు. 'అక్వా కల్చర్ వలన భూగర్భ జలాలు కలుషితమయ్యాయంటే నవ్వాలో, ఏడవాలో తెలియడం లేదు. రూ.7,500 కోట్లతో స్వచ్ఛమైన తాగునీరు రాష్ట్రంలో అందరికీ అందిచాలని నిర్ణయించాం. మీరు అధికారంలో ఉన్నప్పుడు మీకు నేను భయపడలేదు. మీ దౌర్జన్యాలకు భయపడలేదు. అధికారంలోకి వస్తే చంపేస్తాం.. అంటే ఏం మాట్లాడతాం. సిగ్గుందా అలాంటి మాటలు మాట్లాడడానికి? మేము అధికారంలోకి వస్తే కాంట్రాక్టర్లను జైలులో వేస్తామంటున్నారు. అలాంటి వారికి పవన్ కళ్యాణ్ భయపడడు. వారి వెనుక రౌడీలు ఉంటారని అధికారులు భయపడుతున్నారు. అటువంటి రౌడీలకు యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్‌లా.. కాలికి కాలు, చెయ్యికి చెయ్యి అనేలా ట్రీట్మెంట్ ఇస్తే.. వారంతా కకావికలం అయిపోతారు. మేమంతా కూర్చుని ఒక నిర్ణయం తీసుకుంటే వారు ఏమైపోతారు? పద్ధతులు మార్చుకోండి



అంటూ హెచ్చరించారు. గీతలు దాటి మాట్లాడొద్దు. అలా మాట్లాడితే.. వారి చేతుల్లో గీతలు తీసేస్తాం. పాత పద్ధతిలోనే మేముంటామని వైసీపీ నేతలు అంటే.. నేను విసిగిపోయాను. అలాంటి వారి ప్రాణాలకు గ్యారంటీ లేదు. అడ్డగోలుగా వెళతామంటే.. రోమం రోమం తీసేసి కూర్చోబెడతాం. నాయకులు చేసే పాపాలకు ప్రజలు ఇబ్బందులు పడాలా? అని ప్రశ్నించారు. కులాల సమూహం అని కొట్టుకుంటున్నారే గానీ.. సమూహంగా మన దేశం కోసం మాట్లాడడం లేదు' అని జనసేన అధినేత పవన్ పేర్కొన్నారు.

## భక్తగ్రేసరులు... రమణ మహర్షి



**మామడ డిసెంబర్ 21 (ప్రజా జ్యోతి) :** సకల జీవరాశులకు ప్రేమరసామృతాన్ని పంచిన మహనీయుడు రమణ మహర్షి(వెంకటరామన్). మౌనం ద్వారా శాశ్వత సమాధి సాధించిన ఆయన, తమిళనాడులోని మధురై జిల్లా తిరుచ్చుళి అనే గ్రామంలో జన్మించారు. పదమూడేళ్ల వయస్సులోనే ఆధ్యాత్మిక బాట పట్టారు. జీవికి మరణం తరువాత ఏమిటి? అనే ఆలోచన కలిగింది. భౌతికకాయానికి అంతిమ సంస్కారం నిర్వహించినా ఆత్మకు నాశనం లేదని, అంటే... తాను చిరంజీవిననే భావన కలిగి ఆ క్షణం నుంచి ఆత్మధ్యానం పట్ల ఆసక్తి పెంచుకున్నారు. మరో మూడేళ్లకు తిరుమణ్ణామలై (అరుణాచలం) చేరారు. అక్కడి భూగర్భ పాతాళ గుహలో విపరీతమైన చీమలు, దోమలు, అపరిశుభ్ర వాతావరణంలో కొంత కాలం ధ్యానంలో నిమగ్నమయ్యారు. అనంతరం సమీపంలోని మామిడితోటకు మారారు. కాలక్రమంలో ఆశ్రమం ఏర్పడింది. అది ఆబాలగోపాలానికి, పశుపక్ష్యాదులకు నెలవైంది. సంస్కృతం, తెలుగు, మలయాళ భాషలు నేర్చారు. 'అహం' వదలి 'నేను ఎవరో తెలుసుకో' అన్నారు. కావ్యకంఠ గణపతిశాస్త్రి అనే భక్తుడు ఆయనను మొదటిసారి 'భగవాన్ రమణ మహర్షి' అని సంబోధించారు.

## రాజీ మార్గమే రాజ మార్గం

- ఈ నెల 21న జాతీయ లోక్ అదాలత్
- జాతీయ లోక్ అదాలత్ ద్వారా ప్రజలకు తక్షణ న్యాయం
- కక్షిదారులు ఈ అవకాశాన్ని సద్వినియోగ పరచుకోవాలి
- జిల్లా ఎస్పీ డా. జి. జానకి షర్మిల విజ్ఞప్తి



**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా కేంద్రంలో ఈరోజు, రేపు జరిగే జాతీయ లోక్ అదాలత్ జిల్లా వ్యాప్తంగా నిర్వహించబడనుంది. ఈ సందర్భంగా కక్షిదారులు కోర్టు పరిధిలో ఉన్న వివిధ కేసులను లోక్ అదాలత్ ద్వారా పరిష్కరించుకునే అవకాశం ఉందని జిల్లా ఎస్పీ పేర్కొన్నారు.చాలా మంది ప్రజల న్యాయ సంబంధిత సమస్యలను త్వరితగతిన, తక్కువ ఖర్చుతో పరిష్కరించడానికి భారత ప్రభుత్వం నిర్వహిస్తున్న;జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగపరచుకోవాలని జిల్లా ఎస్పీ తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఈరోజు, రేపు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.ఇందులో చిన్న చిన్న కేసులు, ట్రాఫిక్ చలానాలు, మైనర్ క్రిమినల్ కేసులు , సివిల్ డిస్ప్యూట్లు వంటి వివాదాలు లోక్ అదాలత్ ద్వారా సులభంగా పరిష్కారం పొందవచ్చని తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని,న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసులను తక్కువ సమయంలో ముగించుకోవచ్చన్నారు. అంతేకాకుండా, ఇది ఒక శాంతియుత పరిష్కార విధానం కావున, ఇరు పక్షాలు పరస్పర అంగీకారంతో సమస్యలు పరిష్కరించుకునే అవకాశం ఉందని తెలిపారు. కోర్టులో గల కేసులలో త్వరగా పరిష్కారం చేసుకుని ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల తెలిపారు.

# భక్తిలోనూ సామాజిక స్ఫూర్తి



**మామడ డిసెంబర్ 21 (ప్రజాజ్యోతి) :** సూర్యుడు ధనూరాశిలో ప్రవేశించిన నాటి నుంచి నెలరోజుల కాలు ధనుర్మాసం అన్నారు గీతాచార్యుడు. మాసానాం మార్గశీర్షోహం ఋతూనాం కుసుమాకరణ 'మార్గం' అంటే ఉపాయం/దారి 'శీర్షం' అంటే శిరస్సు, మానవ శరీరానికి తల దిశానిర్దేశం చేసినట్లే మార్గశీర్ష మాసం ఆధ్యాత్మికత వైపు దారి చూపుతుందని చెబుతారు. మార్గశీర్షం అంటే భగవత్ ప్రాప్తిని కలిగించే శ్రేష్ఠమైన మార్గమని పూర్వాచార్యులు నిర్వచించారు. 'ధనువు' అంటే యోగశాస్త్ర పరిభాషలో వెన్నెముక అని అర్థం. అంటే అది ఒక యోగ సాధన, ధ్యానమే ధనుర్మాస వ్రతం. స్వకల్యాణాభిలాషతో పాటు లోక శ్రేయస్సును కాక్షించిన గోదాదేవి తమ ఆరాధ్య దైవం శ్రీకృష్ణుడిని ప్రసన్నం చేసుకునేందుకు ధనుర్యాసం వ్రతం చేపట్టి రోజుకొకటి కీర్తన చొప్పున (తమిళంలో పాశురం) మాసం పాటు ముప్పయ్ కీర్తనలు ఆలపించడం ప్రత్యేకత. ఈ పాశురాలు 'తిరుప్పావై'గా ప్రసిద్ధి 'తిరు' అంటే శ్రీ, శ్రీప్రదం, లక్ష్మి, సంపద, శ్రేష్ఠం, ఐశ్వర్యం, మోక్షం అనే అర్థాలు ఉన్నాయి. 'పావై' అంటే పాట(లు)లేక వ్రతమని అర్థం. 'తిరుప్పావై' దివ్యప్రబంధంగా శిఖరాయమానంగా వెలుగొందుతోంది. గోదాదేవి నోట సర్వ సులభరీతిలో వెలువడిన తిరుప్పావై ఉపనిషత్తుల సారమని పూర్వాచార్యులు అభివర్ణించారు. ద్వాపరంలో శ్రీకృష్ణుడిని పతిగా పొందాలన్న అభిలాషతో గోపికలు మార్గశిర మాసంలో కాత్యాయనీ వ్రతం ఆచరించినట్లే, గోదాదేవి తనను తాను గోపికగా భావించుకొని ధమర్మాసంలో మార్గళి వ్రతాన్ని ఆచరించారు. దీనినే శ్రీ వ్రతం, ధనుర్మాస వ్రతం అనీ అంటారు. ఈ తిరుప్పావు వ్రతమే తెలుగు ఇప్రాంతాలలో 'గొబ్బిళ్లు'గా రూపాంతరం చెంది, అన్నలు వేకువ జామునే వాటిని పెట్టి వ్రతమాచరి స్తారని విఖ్యాత సాహితీవేత్త వేటూరి ప్రభాకర శాస్త్రి పేర్కొన్నారు. ఈ వ్రతాన్ని 'మేలినోము', 'సిరినోము', "మేవ్రతం అనీ తెనిగించారు. తమిళదేశంలోని శ్రీవిల్లిపుత్తూరులో కలసిననంలో ఉద్భవించి, పెరియాన్గార్ అనే విష్ణు చిత్తుని పాలనలో పెరిగిన గోదాదేవిని మధురభక్తికి ప్రతీకగా చెబుతారు. లోకంలో స్త్రీ పురుషుల మధ్య ప్రేమ లౌకికం కాగా, భగవంతుడికి భక్తుడికి మధ్య గల ప్రేమ అలౌకికం అనే మధురభక్తి మార్గంలో భగవంతుడిని సేవించి తరించిన వనితగా ఆమె స్తున్ననలు అందుకుంటున్నారు. శ్రీరంగనాథుడి సేవ కోసం పెరియాళ్వార్ అల్లిన పూమాలలను గోదాదేవి రహస్యంగా ధరించి బావిలోని నీటిలో ప్రతిబింబాన్ని చూసి మురిసి పోయేదటు స్వామి వారి కైంకర్యానికి ఉద్దేశించిన. పూమాలలను తొలుత తాను ధరించి, వాటిని స్వామి వారికి పంపడం వల్ల ఆమెకు తూదికొడుత్త వాచ్చియార్, ఆముక్తమాల్యద' అనే పేర్లు వచ్చాయి. ఆమె వైఖరి తెలియని పెరియాళ్వార్ ఆమె ధరించి విడిచిన మాలలనే స్వామికి సమర్పించేవారు. ఒకనాడు పూమాలలో శిరోజాన్ని తన కూతురిదిగా గ్రహించి, స్వామి పట్ల అపచారానికి కలత చెందారు. ఆ రోజుకు ఆలయానికి మాలలు వంపకపోవడంలో, ఆ రాత్రి స్వపు సాక్షాత్కారం చేసిన రంగనాథుడు 'గోదా ధరించిన మాలలే నాకు ఇష్టం. ఆమెను పరిణయమాడతాను' అని సూచించాడని పురాణ కథనం. పాండ్యరాజుకు కలలో కనిపించి, గోదాదేవి ఆలయానికి చేరేలా వల్లకి వంపవలసిందిగా ఆదేశించాడు. ఆలయం చేరుకున్న ఆమె పరిణయం తరువాత స్వామిలో ఐక్యమైంది. 'రంగనాయకి'గా ఆరాధనీయ అయ్యింది. గోదాదేవి సాక్షాత్తు లక్ష్మీదేవియని, ఆమె గానం చేసిన 'తిరుప్పావై' సర్వవేద సారమని, మానవులంతా తమను తాము గోపికలుగా భావించి, శ్రీ కృష్ణుడిని అర్చిస్తే సర్వశుభాలు కలుగుతాయని విశిష్టాద్వైత ప్రవర్ధకులు రామానుజాచార్యులు పేర్కొన్నారు. దానిని విశిష్టతను లోకానికి వెల్లడించినందుకే ఆయనకు 'తిరుప్పావై జీయర్' అనే ఖ్యాతి కలిగింది. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈ ధనుర్మాసంలో సుప్రభాతానికి బదులు తిరుప్పావైని గానం చేస్తారు. ఈ మాసంలో తిరుమలేశుని శ్రీకృష్ణుడిగా, ఆయన వక్షస్థలంలోని అమ్మవారిని గోదాదేవిగా భావించి రోజుకొక్క పాశురం వినిపిస్తారు. శ్రీనివాసుడు తమ బ్రహ్మోత్సవాలలో శ్రీవిల్లిపుత్తూరు నుంచి ప్రత్యేకంగా వచ్చే పూలమాలలు ధరిస్తారు. ఈ మానంలో వెంకటేశ్వరుడిని తులసీ దళాలకు బదులుగా బిల్వపత్రాలతో అర్చిస్తారు. రామాముజాచార్యులు ఈ కట్టడి చేశారని వెంకటాచల మహాత్యం స్థలపురాణం పేర్కొంటోంది. ఆధ్యాత్మిక భావనను పెంపొందించుకుంటూ స్వకార్యంతో పాటు లోకహితాన్నీ కాలక్షించడం గోదాదేవి వచనల్లోనూ, ఆమె జీవన శైలిలోనూ వెల్లడవుతుంది. వివిధ జాతుల పూలతో అందమైన మాటలు అల్లినట్లే, వివిధ వర్గాలకు చెందిన భిన్న ప్రవృత్తులు గల యువతులను సమీకరించి శ్రీవ్రతానికి శ్రీకారం చుట్టింది. ఈ తిరుప్పావై పాశురాలు కేవలం ఆధ్యాత్మికపరమైనవే కాదు సామాజిక అంశాలూ. ఇమిడి ఉన్నాయి. భగవదారాధనతో పాటు మంచి అలవాట్లతో మనుగడ సాగించాలని, తోటివారికి సాయపడాలని ఈ పాశురాలు ప్రబోధిస్తాయి. వీటిలో పరమాత్ముని వైభవం, ఆయనను చేరేందుకు అనుసరించవలసిన మార్గాలు, ప్రకృతి వర్ణనలు ఉంటాయి. 'ఏడాదికి మూడు పంటలు వండాలి. చాలినంత వర్షం కురవాలి. గోవులు సమృద్ధిగా పాలు ఇవ్వాలి. ఏ సందర్భంలోనూ 'లేదు' అనే మాట విని పించకూడదు' అని ఒక పాశురంలో ఆకాంక్షించడం! గోదామాత లోక కళ్యాణాభిలాషకు ఉదాహరణ.

# ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతుల్లో విస్తృత అవగాహన కల్పించాలి




**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ వినియోగంపై వ్యవసాయ శాఖ అధికారులు రైతులకు విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శనివారం సాయంత్రం కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో రాష్ట్ర ప్రభుత్వం అందుబాటులోకి తెచ్చిన యూరియా యాప్ వినియోగంపై అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, రైతులు సులభంగా యూరియా పొందాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం యూరియా బుకింగ్ యాప్ అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. జిల్లాలో ప్రతి రైతుకు ఈ యాప్ పై ఖచ్చితంగా అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ యాప్ ద్వారా రైతులు సులభంగా తమకు కావల్సిన యూరియా పొందగలుగుతారని అన్నారు. యాప్ వాడకంలో రైతులకు సహాయ పడాలని చెప్పారు. ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ రైతులకు ఎంతో ఉపయో గకరంగా ఉంటుందని వివరించారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ, ఎంత మొత్తంలో అందుబాటులో ఉందో సులభంగా తెలుసుకోవచ్చని పేర్కొ

**కలెక్టర్ అభిలాష అభినవ్**

న్నారు. యూరియా, ఎరువుల వాడకంపై రైతులకు వ్యవసాయ అధికారులు ఎప్పటికప్పుడు సూచనలు ఇస్తూ ఉండాలని తెలిపారు. వారు సాగు చేస్తున్న పంట, విస్తీర్ణం ను బట్టి మాత్రమే రైతులు యూరియా వినియోగించేలా వారిని ప్రోత్సహించాలని అన్నారు. అధిక మోతాదులో యూరియా వల్ల కలిగే నష్టాలను వారికి వివరించాలని తెలిపారు. యూరియా వినియోగం శాస్త్రీయంగా ఉండాలని తెలిపారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో ఆయిల్ పామ్ పంట సాగు విస్తీర్ణం పెంచేలా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆయిల్ పామ్ పంటల సాగు వల్ల పొందే ఆర్థిక లాభాలను రైతులకు వివరించి, పెద్ద మొత్తంలో రైతులు ఆయిల్ పామ్ పంటలు సాగు చేసేలా వారిని ప్రోత్సహించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా వ్యవసాయ అధికారి అంజిప్రసాద్, ఉద్యానవన పంటల అధికారి రమణ, డిఎస్ఓ నర్సయ్య, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలి









**మంచిర్యాల, 20, డిసెంబర్, (ప్రజా జ్యోతి) :** రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రోడ్డు రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ, రోడ్లు భవనాల ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్, అదనపు డి.జి.పి.మహేష్ భగవత్ లతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికా రులు, అదనపు కలెక్టర్లు, ఇతర శాఖల అధికారులతో రోడ్డు భద్రతా మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ, రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో రహదారి భద్రత మసో త్సవాలు - 2026లను పకడ్బందీగా నిర్వహించాలని తెలిపారు. గత సంవత్సరం నుంచి రహదారి వారోత్సవాలను, రహదారి మాసోత్సవాలను నిర్వహించడం జరుగుతుందని, జనవరి మాసంలో రహదారుల నియమాలు, ప్రమాదాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, తదితర అంశాలపై నెల రోజుల పాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఆర్.టి.సి., రవాణా శాఖ, విద్యాశాఖ, పోలీస్ శాఖ, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీల ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహించాలని, అధికారులు రహదారి భద్రతను సామాజిక బాధ్యతగా భావించి కార్యక్రమంలో పాల్గొనాలని, రోడ్డు ప్రమాదాల వల్ల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత నియమాలపై అవగాహన కల్పించడంతో పాటు ట్రాఫిక్ ఉల్లంఘనలు జరగకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు రహదారి భద్రత, ట్రాఫిక్ నిబంధనలపై ముగ్గుల పోటీలు, సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన క్విజ్ పోటీలను నిర్వహించడం ద్వారా అవగాహన కల్పించాలని, రోడ్ సేఫ్టీ వాలంటీర్లను నియమించి వారి ద్వారా ప్రజలకు రహదారి భద్రత నియమాలు తెలిసేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రతి నెల రహదారి భద్రత కమిటీల ఆధ్వర్యంలో సమావేశాలు నిర్వహించాలని, అవాంచిత రోడ్డు ప్రమాదాలు నివారించేలా కృషి చేయాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో రహదారుల నిర్మాణాలు, ఇన్ఫ్రాస్ట్రక్చర్ అభివృద్ధి చేయడం జరుగుతుందని తెలిపారు. అధిక వేగం, హెల్మెట్ లేకుండా ప్రయాణించడం, డ్రంక్ అండ్ డ్రైవ్ తదితర కారణాల వల్ల రహదారి ప్రమాదాలు అధికంగా జరుగుతున్నాయని, ప్రమాదాలు నివారించడానికి ప్రతి ఒక్కరూ రహదారిభ,ద్రత సూచనలను పాటించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ, రహదారి భద్రత కొరకు, రహదారి భద్రత కమిటీ ఆధ్వర్యంలో ప్రతి నెల సమావేశం నిర్వహించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ప్రమాద ప్రాంతాలను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా ప్రమాద సూచికలు ఏర్పాటు చేయడంతో పాటు అవసరమైన ప్రాంతాలలో వేగనిరోధకాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. రవాణా శాఖ ఆధ్వర్యంలో ప్రత్యేకంగా భద్రతా నియమాలు పాటించని వారి లైసెన్సులు రద్దు చేయడం జరుగుతుందని, కొత్త సంవత్సర వేడుకలు దృష్ట్యా డిసెంబర్ 31 న స్పెషల్ డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కోతి దేవుని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన ఎమ్మెల్యే





**నిర్మల్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** నిర్మల్ జిల్లా లక్ష్మణచందా మండలం ధర్మారం గ్రామంలో కోతి దేవుని ఆలయాన్ని బీజేఎల్పీ నేత ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు ఎమ్మెల్యే ని శాలువాతో సత్కరించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు రావుల రాంనాథ్, మండల అధ్యక్షులు చిన్నయ్య, మాజీ ఎంపీపీ అడ్వాల రమేష్, ముత్యం రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు సత్యం చంద్రకాంత్, జమాల్, నాయకులు శ్రీధర్ రెడ్డి, మల్లేష్, శంకర్, పీచర సర్పంచ్ రాజేశ్వర్, ఉప సర్పంచ్ వినీత్, తో పాటు మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్ల పరిశీలన





**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** ఈ నెల 22 సోమవారం, జిల్లాలో నిర్వహించబోయే విపత్తు నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ ఏర్పాట్లను పలువురు అధికారులు పరిశీలించారు. జిఎన్ఆర్ కాలనీలో, ఎక్సర్సైజ్ నిర్వహించే ప్రదేశాన్ని ప్రత్యేకంగా పరిశీలించి, అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమం జిఎన్ఆర్ కాలనీతో పాటు, జిల్లా వివిధ ప్రాంతాల్లో కూడా నిర్వహించబడనుందని వెల్లడించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అగ్నిమాపక శాఖ అధికారులు ప్రభాకర్, శివాజీ, సిపిఓ జీవరత్నం, డి వై ఎస్ ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, తహసిల్దార్ రాజు, స్వాతి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## కలెక్టర్ అభినందనలు తెలిపిన ఎంపిడిఓలు



**నిర్మల్ జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి) :** జిల్లాలో ఇటీవల ముగిసిన గ్రామ పంచాయతీ ఎన్నికలను ప్రశాం తంగా నిర్వహించినందుకు జిల్లా కలెక్టర్ అభినాష్ అభినవ్‌ను అన్ని మండలాల ఎంపీడీవోలు శనివారం కలెక్టరేట్‌లోని తన చాంబర్‌లో అభినందించారు. ఎంపీడీవోలు పుష్పగుచ్ఛాలను అందిస్తూ, శాలువులతో సన్మానించారు. అలాగే, బైంసా సబ్ కలెక్టర్ అజ్మీరా సంకేత్ కుమార్ ను కూడా ఎంపీడీవోలు శాలువాతో సన్మానించారు. మూడు దశల్లో నిర్వహించిన గ్రామ పంచాయతీ ఎన్నికలు ఎక్కడా ఇబ్బందులు లేకుండా, ప్రశాంత వాతావరణంలో పూర్తయ్యాయని ఎంపీడీవోలు పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో అధికారులకు కలెక్టర్ ఇచ్చిన ప్రోత్సాహం గొప్పదని, కలెక్టర్ మార్గదర్శకత్వంలో జిల్లాలో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా పూర్తి చేశామని వారు అభిప్రాయపడ్డారు. అందరి సహకారంతో ఎన్నికలు విజయవంతంగా నిర్వహించడం జరిగిందని ఎంపీడీవోలను కలెక్టర్ అభినందించారు. కార్యక్రమంలో ఎంపిడిఓలు లక్ష్మీకాంత్, గజానన్, నీరజ్ కుమార్, రాధ, అరుణ, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మా గాంధీ పేరును తొలగించే ప్రయత్నాలను తిప్పికొడతాం

: డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క



**ఆసిఫాబాద్ టౌన్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :** జాతీయ ఉపాధి హామీ చట్టం (ఎంజీఎన్రేగా) పథకంలో మహాత్మా గాంధీ పేరు తొలగించి, "వికసిత్ భారత్ – జీ.రామ్.జీ" పేరుతో కొత్త పథకాన్ని తీసుకురావాలని బీజేపీ ప్రభుత్వం చేస్తున్న కుట్రలను నిరసిస్తూ, ఏఐసీసీ, టీపీసీసీ పిలుపు మేరకు జిల్లా వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు నిర్వహించాలని డీసీసీ అధ్యక్షురాలు ఆత్రం సుగుణక్క పార్టీ క్యాడర్‌కు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, అన్ని మండల కేంద్రాల్లోని మహాత్మా గాంధీ విగ్రహాల వద్ద మహాత్మా గాంధీ చిత్రపటాలకు పూలమాలలు వేసి, పాటలతో బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిరసన ప్రదర్శనలు నిర్వహించాలన్నారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు, అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొని, బీజేపీ ప్రభుత్వ ప్రజావ్యతిరేక కుట్రలను తిప్పికొట్టాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

## జేత్వాన్ బుద్ధ విహార్‌లో గాడ్గే బాబా, బీమా భాయ్ వర్ధంతి



**వాంకిడి,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** వాంకిడి మండల కేంద్రంలోని జేత్వాన్ బుద్ధ విహార్ లో శనివారం స్వచ్ఛ భారత్ పితామహుడు వాగ్గేయ కారుడు సంత్ గాడ్గే బాబా 69వ వర్ధంతి,అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ తల్లి భీమ బాయ్ 139వ వర్ధంతి కార్యక్రమాన్ని భారతీయ బౌద్ధ మహాసభ, అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా వారి చిత్ర పటాలకు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. బుద్ధ వందన చేసి వారి గత స్మృతులను గుర్తు చేసుకొన్నారు.గాడ్గే బాబా తనంజీవితంలో స్వచ్ఛతకు పెద్ద పీట వేయగా, భీమబాయి అంబేద్కర్ని చదివించడంలో చేసిన కృషి నేటికి ఆదర్శమని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షులు అశోక్ మహుల్కర్ అన్నారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్,మహామత్మ జ్యోతి రావు పూలే ల తర్వాత గాడ్గే బాబా ను అభివర్ణిస్తారని ఆయన అన్నారు. గౌరవ అధ్యక్షులు జయరాం ఉప్రే, సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు దుర్గం సందీప్ లు మాట్లాడుతూ అంబేద్కర్ లాంటి గొప్ప వ్యక్తినీ భారత దేశానికి అందించిన భీమ బాయి నేటి తల్లులకు ఆదర్శమని అన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం కార్యదర్శి రోషన్ ఉప్రే, ప్రతాప్, సమాజ అధ్యక్షులు శ్యామరావు లహుజీ దర్గే, రాజేశ్వర్ ఉప్రే, కోశాధికారి నాగ సేన్ ఉప్రే, మాలిసంఘం నాయకులు నానాజీ,దినేష్, అంబేద్కర్ సంఘం నాయకులు పెరుగు జయంత్ కుమార్, విఠల్,రమేష్, బల్వంత్ ఉప్రే,అరుణ్,ప్రశాంత, పిప్పిరి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇంధనపెల్లిలో ఉచిత వైద్య శిబిరం



**జన్నారం, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** మంచి ర్యాల జిల్లా టీబీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధాకర్ నాయక్ ఆదేశాల మేరకు జన్నారం మండలం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారిని డాక్టర్ ఉమాశ్రీ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి టీబీ ముక్త్ భారత్ అభియాన్‌లో భాగంగా శనివారం రోజున జన్నారం మండలంలోని ఇందన పెల్లి గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. వైద్యాధికారిని ఉమాశ్రీ మాట్లాడుతూ క్షయ నివారణ కోసం ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని అన్నారు ఈ ఉచిత వైద్య శిబిరంలో 100 మందికి ఎక్స్ రే, 35 మందికి తెమడ పరీక్షలు, 62 మందికి హెచ్ఐవి మరియు 62 మందికి సిఫిలిస్ వ్యాధి పరీక్షలు ఉచితంగా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ టి ఎస్ సురేష్, ఎం.ఎల్. హెచ్.పి పూజ, హెల్త్ అసిస్టెంట్లు వసంత, పోచయ్య మరియు ఆశాలు పాల్గొన్నారు.

# డిసెంబర్ 23న గవర్నర్ వనపర్తి జిల్లా పర్యటన

## - పకడ్బందీ ఏర్పాట్లపై కలెక్టర్ సమీక్ష

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి): రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ డిసెంబర్ 23వ తేదీనవనపర్తి జిల్లా పర్యటనకు వస్తున్నందున అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. శనివారం కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో ఈనెల 23వ తేదీన గవర్నర్ పర్యటనకు సంబంధించి జిల్లా కలెక్టర్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఈనెల 23వ తేదీన 3.30 గంటలకు రాష్ట్ర గవర్నర్ జిల్లా పర్యటనకు విచ్చేస్తున్నట్లు తెలిపారు. గవర్నర్



పర్యటనకు అన్ని ఏర్పాట్లు పకడ్బందీగా చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలోని వివిధ రంగాలకు చెందిన ప్రముఖులతో ముఖాముఖీలో పాల్గొంటారని, అలాంటి వారిని గుర్తించి అందుకు తగ్గ ఏర్పాట్లు చేయాలని చెప్పారు. కార్యక్రమానికి జిల్లాలోని ప్రముఖులను ఆహ్వానించాలని ఆర్డీవోకు సూచించారు. ప్రొటోకాల్, బందోబస్తు, స్టాళ్ల సందర్శన, డయాస్, సౌండ్ సిస్టం, కరెంట్ సరఫరా తదితరవి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చూసుకోవాలన్నారు. విద్యార్థులతో సాంస్కృతిక ప్రదర్శనలు ఏర్పాటు చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారికి ఆదేశించారు. జిల్లా ప్రొఫైల్ తో పాటు వివిధ రంగాల్లో జిల్లా సాధించిన అభివృద్ధి గురించి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చేందుకు ఏర్పాటు చేయాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రెవెన్యూ ఖీమ్యా నాయక్, డీఎస్పీ వెంకటేశ్వర్లు, ఆర్డీవో సుబ్రహ్మణ్యం, డిఆర్డిఓ ఉమాదేవి, డీఎంహెచ్వో సాయినాథ్ రెడ్డి, ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించకుంటే కఠిన చర్యలు తప్పవు

## -మున్సిపల్ కమిషనర్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి): సింగిల్ యూస్ ప్లాస్టిక్ ను పూర్తిగా నివారించకుంటే కఠిన చర్యలు తప్పవని మున్సిపల్ కమిషనర్ ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ హెచ్చరించారు. నారాయణపేట జిల్లా మఖ్తల్ పట్టణ పురపాలక సంఘం మున్సిపల్ కమిషనర్గా విధులు స్వీకరించిన ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్ మఖ్తల్ మున్సిపాలిటీలోని అన్ని విభాగాలపై సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో మున్సిపాలి







టీలో జరుగుతున్న పరిపాలనా పనులు,అభివృద్ధి కార్యక్రమాలు,పారిశుధ్య నిర్వహణ,ఆదాయ వసూలు, ప్రజా సమస్యల పరిష్కారం అంశాలతో పాటు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగ నియంత్రణ అనే ప్రధాన అంశంపై విస్తృతంగా చర్చ జరిగింది. సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వినియోగాన్ని పూర్తిగా నివారించేందుకు కఠిన చర్యలు తీసుకోవాలని అలాగే ప్రకటనల పై విధించబడే ఫీజుల విషయంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. అన్ని విభాగాలు సమన్వయంతో పనిచేసి ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆయన సూచించారు.

ఈ సమీక్షా సమావేశంలో మున్సిపల్ కమిషనర్, మున్సిపల్ ఏఈ, మున్సిపల్ మేనేజర్తో పాటు వివిధ విభాగాల అధికారులు మరియు సిబ్బంది అందరూ పాల్గొన్నారు.

# బీద కుటుంబం నుంచి వైద్య శిఖరాలకు పావని ప్రయాణం

## - హోమ్ గార్డ్ కూతురు డాక్టర్ జి. పావనికి జిల్లా ఎస్పీ జానకి సన్మానం

మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) బీద కుటుంబ నేపథ్యం నుంచి వచ్చి కష్టపడి చదివి వైద్య రంగంలో విశేష ప్రతిభ కనబరచిన హోమ్ గార్డ్ కూతురు డాక్టర్ జి. పావని జిల్లా గర్వకారణంగా నిలిచారు. మహబూబ్‌నగర్ జిల్లా హోమ్ గార్డ్ ఆర్గనైజేషన్‌లో హెచ్జీఓ–63గా పనిచేస్తున్న తిరుమలయ్య కుమార్తె అయిన పావని, ఉన్నత లక్ష్యంతో సాగిన తన విద్యా ప్రయాణంలో కీలక విజయాలు సాధించారు. పావని 2018లో ఎంబీబీఎస్ ఏ



కేటగిరిలో ఉస్మానియా ప్రభుత్వ వైద్య కళాశాలలో సీటు సాధించి, 2024లో ఎంబీబీఎస్‌ను విజయవంతంగా పూర్తి చేశారు. అనంతరం నిర్వహించిన ఆల్ ఇండియా నీట్–పీజీ పరీక్షల్లో ఆల్ ఇండియా ర్యాంకు 4687 సాధించి, ఉస్మానియా ప్రభుత్వ వైద్య కళాశాలలో పీజీ మెడికల్ సీటు (పీడియాట్రిక్స్) పొందారు.

సాధారణ కుటుంబం నుంచి వచ్చినప్పటికీ పట్టుదల, కష్టశీలతతో ఉన్నత స్థాయికి చేరుకోవడం యువతకు ఆదర్శంగా నిలుస్తుందని జిల్లా పోలీసు శాఖ పేర్కొంది. ఈ సందర్భంగా మహబూబ్‌నగర్ జిల్లా ఎస్పీ డి. జానకి, పావనిని తన ఛాంబర్‌కు పిలిపించి ప్రత్యేకంగా సన్మానించి జ్ఞాపికను బహుకరించారు. ఆమె సాధించిన విజయాలు జిల్లా మొత్తానికి గర్వకారణమని ఎస్పీ అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్ ఐ నగేష్, డబ్లుఆర్ ఎస్ ఐ ఇందిరా, పావని తండ్రి తిరుమలయ్య తదితరులు పాల్గొన్నారు.

# జనవరి 1 నుంచి జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలు

- ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించాలి
- రహదారి భద్రతపై అవగాహనతోనే ప్రాణరక్షణ
- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి

వనపర్తి ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి): వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. రాష్ట్రంలో జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలపై శనివారం రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు, రవాణా శాఖ ప్రత్యేక కార్యదర్శి వికాస్ రాజ్ తో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి వనపర్తి జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి సంబంధిత జిల్లా శాఖల అధికారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ గతంలో తెలంగాణ లో రోడ్డు భద్రతా వారోత్సవాలు నిర్వహించేవారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత రహదారి భద్రతా మాసోత్సవాలను నిర్వహిస్తు ప్రజలకు రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పిస్తోందని చెప్పారు. వాహనదారులం



దరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని అన్నారు. కాబట్టి వాహనదారులకు జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగంగా రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సూచించారు. తద్వారా రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నివారించగలమని అన్నారు. రవాణా, పోలీస్, ఆర్టీసీ, సంబంధిత శాఖలు సమన్వయము చేసుకొని మాసోత్సవాల్లో చురుకుగా పాల్గొని ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి ప్రమాదాలను నివారించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాల్లో తప్పనిసరిగా రోడ్ సేఫ్టీ మీటింగ్స్ నిర్వహించాలన్నారు. పాఠశాలల్లో, కాలేజీలలో విద్యార్థులకు ట్రాఫిక్ నిబంధనలు, హెల్మెట్ ధరించడం, సీట్ బెల్ట్ పెట్టుకోవడం, స్పీడ్ డ్రైవింగ్ సహా అన్ని అంశాలపై అవగాహన కల్పించాలన్నారు. రాష్ట్రంలో సగటున రోజుకు రోడ్డు ప్రమాదాల కారణంగా 20 మంది మరణిస్తున్నారన్నారు. అవగాహన ద్వారా ఒక్క రోడ్డు ప్రమాదాన్ని నివారించినా ఆ కుటుంబానికి వెలుగులు నింపినట్లే అన్నారు. కాబట్టి ప్రతి జిల్లాలో పెద్ద ఎత్తున రోడ్డు భద్రతా మాసోత్సవాలను నిర్వహించి ప్రజలను, విద్యార్థులను, యువతను, వాలంటీర్ ఆర్గనైజేషన్ వారిని భాగస్వామ్యం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. కలెక్టర్ మాట్లాడుతూ వాహనదారులందరూ రహదారి భద్రత నియమాలు పాటిస్తే రోడ్డు ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని, కాబట్టి వాహనదారులకు రహదారి భద్రత పై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రతపై అవగాహన కల్పించి జనవరి 1 నుంచి 31వ తేదీ వరకు నిర్వహించనున్న జాతీయ రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని సూచించారు. సమావేశం లో ఆర్ అండ్ బి ఈ ఈ దేశ్యా నాయక్, డి టీ ఓ మానస, డి ఎం హెచ్ ఓ సాయినాథ్ రెడ్డి, పంచాయత్ రాజ్ ఈ ఈ మల్లయ్య, ఐఆర్ఎడి డిఆర్ఎం మురళి కృష్ణ,ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు

# సర్పంచ్ ప్రమాణ స్వీకారంపై లీగల్ సెల్ లో ఫిర్యాదు

## -అధికారులు స్పందించకపోతే ప్రమాణ స్వీకారాన్ని అడ్డుకుంటాం

మఖ్తల్ నియోజకవర్గ ప్రతినిధి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి): డిసెంబర్ 17న జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో మూడో విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో నారాయణపేట జిల్లా మఖ్తల్ మండలం ముస్లాయిపల్లి గ్రామ పంచాయతీ ఎన్నిక ఫలితాలు రోజురోజుకీ చర్చనీ



యాంశంగా మారుతున్నాయి. ఈనెల 17న జరిగిన పోలింగ్ లో ఒకే వ్యక్తి రెండుసార్లు వేరువేరు వార్డులలో ఓటు వేయడం వల్ల ఒక్క ఓటుతో తనతో పాటు సర్పంచ్ పోటీలో ఉన్న కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి పవిత్ర గెలుపు పై తమ వర్గంతో కలిసి పలుమార్లు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ కూడా అధికారులు పట్టించుకోకుండా ప్రత్యర్థి పవిత్ర గెలుపును ప్రకటించారని దొంగ ఓట్లను తొలగించి న్యాయపరంగా తీర్పు ఇవ్వాలని అప్పటివరకు సర్పంచ్ గా ప్రమాణస్వీకారం జరగకుండా స్టే ఇవ్వాలని గురువారం రోజు కోర్టులో పిటిషన్ దాఖలు చేశామని అందుకు W.P.No.39296/2025 at Hon'ble High court,Telangana Hyderabad నందు కేసు నమోదు చేశారు. ముస్లాయిపల్లి గ్రామంలో జరిగిన సర్పంచి ఎన్నికల్లో తెరాస పార్టీ పై కాంగ్రెస్ అభ్యర్థి పవిత్ర ఒక్క ఓటుతో గెలవడం జరిగింది. దీనిపై అప్పుడే రికౌంటింగ్ చేయమని కోరిన అధికారులు పట్టించుకోలేదని ఒక వ్యక్తి రెండు వార్డుల్లో నాలుగు ధపాలుగా 3,4 వార్డులో సర్పంచికి వార్డ్ మెంబర్లకు ఓటేసిందని దాని ఆధారాలు కూడా సేకరించామని ఒకే వ్యక్తి రెండుసార్లు నాలుగు ఓట్లు వేసినట్టుగా అక్కడ ఉన్న ఎన్నికల అధికారులకు,పోలీసులకు చెప్పిన పట్టించుకోలేదని ఈ విషయంపై సాక్షాలతో ఎన్నికల అధికారికి జిల్లా కలెక్టర్ ఫిర్యాదు చేశామని గురువారం కోర్టులో కేసు నమోదు చేశామని ప్రత్యర్థి చెబుతున్నారు.

ప్రతి పోలింగ్ బూతులు సీసీ కెమెరాలు రికార్డు ఉండాలని కలెక్టర్ ఆదేశాలు ఉన్న ముస్లాయి పల్లి గ్రామంలో పాటించ లేదన్నారు. ఒక మహిళ నాలుగు సార్లు ఓటేసినట్టుగా అక్కడున్న తమ పార్టీ పోలింగ్ ఏజెంట్ చెప్తున్నారని అందుకు సాక్ష్యంగా సేకరించి కొర్టు సమర్పించామన్నారు. తక్షణమే అధికారులు స్పందించి తమ ఫిర్యాదు పై పూర్తి విచారణ జరిపేంతవరకు సర్పంచ్ ప్రమాణస్వీకారాన్ని నిలిపివేయాలని లేనియెడల తమ పార్టీ అగ్రనేతలతో కలిసి సోమవారం జరిగే ప్రమాణ స్వీకారం అడ్డుకుంటామని వారు తెలిపారు. ఇట్టి విలేకరుల సమావేశంలో పారేవుల మాజీ సర్పంచ్ వెంకటేశ్వర రెడ్డి, ముస్లాయిపల్లి,మాజీ ఎంపిటిసి అశిరెడ్డి, ముస్లాయిపల్లి గ్రామ వార్డు మెంబర్లు లక్ష్మణ్ గౌడ్, బాచుపల్లి రేణుక, వాకిటి గోవింద్, ఆర్.రేణుక ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# టీజీఐసీ 'ఇన్నోవేషన్ పంచాయత్'తో జిల్లాల్లో స్టార్టప్‌లకు ఊపిరి

మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) రాష్ట్రంలోని జిల్లాల్లో ఉన్న ఔత్సాహిక ఆవిష్కర్తలు, వ్యవస్థాపకులకు అండగా నిలిచే దిశగా తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ( టి జీ ఐ సి ) చేపట్టిన 'ఇన్నోవేషన్ పంచాయత్' కార్యక్రమం శనివారం మహబూబ్‌నగర్ ఐటీ టవర్‌లో ఘనంగా జరిగింది. వనపర్తి, గద్వాల్, నారాయణపేట్, నాగర్‌కర్నూల్, సందేహాలను నివృత్తి చేసుకున్నారు. సాధారణ 'వాక్–ఇన్' ప్లాట్‌ఫామ్‌గా రూపొందించిన ఈ వేదికపై ఆవిష్కర్తలు తమ ప్రోటోటైప్‌లను ప్రదర్శించారు.

తెలంగాణ అంకుర వ్యవస్థకు చెందిన 12 మంది మెంటార్లు వ్యవసాయం, ఆరోగ్యం, జీవనోపాధి రంగాల్లోని ఆలోచనలను పరిశీలించి మార్గదర్శకత్వం అందించారు. హైదరాబాద్‌కు దూరంగా మెరాజ్ ఫహీమ్ మాట్లాడుతూ, "ఆవిష్కరణలు పెద్ద నగరాలకే పరిమితం కాదని మహబూబ్‌నగర్‌లోని ఉత్సాహం స్పష్టంగా చూపిస్తోంది. జిల్లాల్లో ఉన్న ప్రతి మంచి ఆలోచనకు గుర్తింపు, శిక్షణ, వనరులు అందించడమే 'ఇన్నోవేషన్ పంచాయత్' లక్ష్యం" అని తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ పరికరాల నుంచి పర్యావరణహిత ఇంధన పరిష్కారాల వరకు విభిన్న






మహబూబ్‌నగర్ జిల్లాల నుంచి 250 మందికిపైగా పారిశ్రామికవేత్తలు, విద్యార్థులు, గ్రామీణ ఆవిష్కర్తలు ఈ కార్యక్రమంలో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి జిల్లా అడిషనల్ కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ (లోకల్ బాడీస్) ముఖ్య అతిథిగా హాజరుకాగా, టి.జీ.ఐ.సి సీఈఓ మెరాజ్ ఫహీమ్‌తో పాటు వారి బృందం పాల్గొన్నారు. నిధుల సమీకరణ, వ్యాపార విస్తరణ, మార్కెటింగ్ వ్యూహాలపై పాల్గొన్నవారు నిపుణులతో నేరుగా చర్చించి తమ ఉన్నామనే కారణంతో మంచి ఆలోచనలు వెనుకబడకూడదన్నదే ఈ కార్యక్రమ లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు.

ఈ సందర్భంగా శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ, "ప్రోటోటైపింగ్, మార్కెట్ యాక్సెస్, ప్రొడక్ట్ డెవలప్‌మెంట్‌లో ఎదురయ్యే సవాళ్లను అధిగమించేందుకు టి జీ ఐ సి పూర్తి స్థాయిలో సహకరిస్తుంది. ఇక్కడ లభించే వనరులను సమర్థంగా వినియోగించుకోవాలి" అని సూచించారు.టి జీ ఐ సి సీఈఓ ఆవిష్కరణలు ప్రదర్శించబడగా, వ్యాపారాన్ని ఎలా ముందుకు తీసుకెళ్లాలనే అంశాలపై పాల్గొన్నవారికి స్పష్టమైన అవగాహన లభించింది. తెలంగాణ ఇన్నోవేషన్ సెల్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్ విభాగం ఆధ్వర్యంలో 2017లో స్థాపితమైన తెలంగాణ ఇన్నోవేషన్ సెల్, రాష్ట్రంలో ఆవిష్కరణలు, స్టార్టప్‌లు, వ్యవస్థాపకులను ప్రోత్సహిస్తూ సమగ్ర ఇన్నోవేషన్ పర్యావరణ వ్యవస్థను అభివృద్ధి చేయడమే లక్ష్యంగా పనిచేస్తోంది.

# వేముల గ్రామ ఘటనపై కఠిన చర్యలు – నిందితుడి అరెస్ట్

## - మూసాపేట పరిధిలో కేసు నమోదు, మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ జానకి

మహబూబ్‌నగర్ డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి బ్యూరో ) మూసాపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని వేముల గ్రామంలో జరిగిన సంఘటనకు సంబంధించి కేసు నమోదు చేసి నిందితుడిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ దరావత్ జానకి వెల్లడించారు. ఈ సందర్భంగా



మూసాపేట పోలీస్ స్టేషన్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలను తెలియజేశారు. జిల్లా ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం, మహబూబ్‌నగర్ జిల్లా మూసాపేట పోలీస్ స్టేషన్ పరిధిలో క్రైమ్ నెంబర్ 207/2025గా బిఎన్ఎస్ సెక్షన్లు 64, 105 మరియు ఎస్సీ/ఎస్టీ (పీఓఏ) చట్టం సెక్షన్ 3(2)(వి) కింద కేసు నమోదు చేశారు. వేముల గ్రామానికి చెందిన కొమిరె శ్రీనివాసులు (46), ఎస్సీ (మాల) కులానికి చెందిన కూలీ, తన కూతురిపై లైంగిక దాడి జరిగిందని ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు.

ఈ ఘటన 17.12.2025 రాత్రి సుమారు 8.30 గంటల సమయంలో వేముల గ్రామంలో చోటుచేసుకోగా, ఫిర్యాదు మేరకు 18.12.2025 ఉదయం 11.00 గంటలకు మూసాపేట పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేశారు. దర్యాప్తులో నిందితుడిగా సంగు విష్ణు @ ఇంటెంకి విష్ణు @ వాకిటి విష్ణు, తండ్రి తిరుపతయ్య, వయస్సు 20 సంవత్సరాలు, వృత్తి కూలీ, పల్లమరి గ్రామం, చిన్నచింతకుంట మండలం నివాసిగా గుర్తించినట్లు తెలిపారు.

వివరాల్లోకి వెళితే, నిందితుడి తండ్రికి ఇద్దరు భార్యలు ఉండగా, పెద్ద భార్య జయమ్మతో కలిసి వేముల గ్రామంలో నివసిస్తున్నాడు. నిందితుడు తరచూ వేముల గ్రామానికి వచ్చి పోతుండేవాడని, సుమారు రెండేళ్ల క్రితం వినాయక చవితి నిమజ్జనం సమయంలో మృతురాలితో పరిచయం ఏర్పడి, ఆ తర్వాత ఫోన్ ద్వారా మాట్లాడుకునేవారని ఎస్పీ వివరించారు.

15.12.2025న నిందితుడు వేముల గ్రామానికి వచ్చి, 17.12.2025 రాత్రి సుమారు 8.00 గంటల సమయంలో మృతురాలికి ఫోన్ చేసి రైతు వేదిక వద్దకు రమ్మని పిలిచి అక్కడ ఆమెపై అత్యాచారం చేశాడని తెలిపారు. అనంతరం ఆమె అపస్మారక స్థితికి చేరుకోవడంతో, నిందితుడు మృతురాలి బంధువు భారతి సహాయంతో ఆమెను రైతు వేదిక పక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద పడుకోబెట్టినట్లు చెప్పారు.

తరువాత నిందితుడు, మృతురాలి బంధువు అరుణ్‌ను అజయ్ సహాయంతో ఆర్ఎంపీ డాక్టర్ వద్దకు తీసుకువెళ్లగా, డాక్టర్ సూచన మేరకు మృతురాలి తల్లి సత్యమ్మ, బంధువు భారతి, గ్రామస్తురాలు కమలమ్మ కలిసి ఆమెను జానంపేట ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువెళ్తుండగా మార్గమధ్యంలో 108 అంబులెన్స్ రావడంతో అందులో ఆసుపత్రికి తరలించారని తెలిపారు. అయితే అప్పటికే ఆమె మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది నిర్ధారించినట్లు చెప్పారు. మృతురాలి తండ్రి ఇచ్చిన ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టామని, శని వారం నిందితుడైన విష్ణును అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ జానకి తెలిపారు. ఘటనపై కఠినంగా వ్యవహరిస్తామని, బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.

# కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్లో మౌలిక వసతులు ఎక్కడ..?

- ప్రవేట్ స్కూల్లో సంఖ్య 750 విద్యార్థులు చదువుతున్న
- గ్రౌండ్ సౌకర్యం సున్నా
- ఇష్టానుసారంగా ఫీజులు వసూల్
- పట్టించుకోని ఎంఈఓ. డిఈఓ అధికారులు

నాగర్ కర్నూల్ డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి జిల్లా ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట కేంద్రంలోని కృష్ణవేణి ప్రైవేట్ స్కూల్లో, మౌలిక వసతుల కల్పన ఏర్పాటులో యాజమాన్యం మర్చిపోయి విద్యార్థుల జీవితాలతో చెలగాటం, ఆడుతున్న పట్టించుకోని విద్యాశాఖ అధికారులని సర్వత్ర విమర్శలు అధికంగానే ఉన్నాయి. ఆ స్కూల్లో నర్సరీ నుండి పదవ తరగతి వరకు 750 మంది విద్యార్థులతో కొనసాగుతున్న ఈ సమంత ప్లే గ్రౌండ్ లేకపోవడం ఆశ్చర్యకరం. కాగా ఇప్పటి కంప్యూటర్ యుగంలో విద్యార్థి విద్యార్థినీలకు విద్యతో పాటు క్రీడలు కూడా ముఖ్యమే.. అదేవిధంగా విద్యా హక్కు చట్టం అమలులో భాగంగా





25% ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీలకు ఉచిత విద్య ఆంక్షలు బేఖాతాలు చేస్తున్న సంబంధిత విద్య అధికారులు పట్టించుకున్న పాపాన పోలేదని విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ఆరోపణలు అనేకంగానే ఉన్నాయి. ఇదిలా ఉండగా ప్రవేట్ యాజమాన్యం మౌలిక వసతుల కల్పన చేయకుండా ఇష్టానుసారంగా స్కూలు ఏర్పాటు చేసుకొని అధిక ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రుల నుంచి విమర్శలు ఉన్నాయి. ఆ స్కూల్లో ఫైర్ సేఫ్టీ గాని క్రీడల్లో ప్రావీణ్యం సాధించాలన్న విద్యార్థులకు గ్రౌండ్ తప్పనిసరి అన్ని వసతులు ఉంటేనే జిల్లా అధికారి ప్రవేట్ స్కూల్ కు అనుమతులు ఇవ్వాలి, నాగర్ కర్నూల్ జిల్లా వ్యాప్తంగా ఎక్కడ కూడా నిబంధనలు పాటించకపోవడం ప్రశ్నార్థకంగా మారిపోయింది.

పాఠశాలల్లో గ్రౌండ్ తప్పనిసరి
అచ్చంపేట ఎంఈఓ జీవన్ కుమార్

ప్రవేట్ పాఠశాలల్లో క్రీడా ప్రాంగణం తప్పనిసరిగా ఉండాలని ప్రాంగణం ఉంటేనే విద్యతో పాటు విద్యార్థులు క్రీడల్లో రాణిస్తారని ఎంఈఓ జీవన్ కుమార్ పేర్కొన్నారు. ప్రవేట్ పాఠశాలల్లో ఇష్టానుసారంగా ఫీజులు వసూలు చేస్తున్నారని మా దృష్టికి కూడా వచ్చాయని అలాంటి స్కూల్ లపై సందర్శించి పరిశీలిస్తామన్నారు. కృష్ణవేణి స్కూల్లో గ్రౌండ్ లేదని ఎంఈఓ జీవన్ కుమార్ ని వివరణ అడుగగా ఆ స్కూల్లో విజిట్ చేసి సందర్శించి పరిశీలిస్తామని ఆయన వివరణలో పేర్కొన్నారు


# ప్రాథమిక పాఠశాలలో ఇబ్బంది పడుతున్న ఉపాధ్యాయులు విద్యార్థులు

వంగూర్ డిసెంబర్20(ప్రజా జ్యోతి) నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట నియోజకవర్గం వంగూరు మండల పరిధిలోని చౌదర్పల్లి గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో టాయిలెట్స్ లేక ఉపాధ్యాయులు ,విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారు. శనివారం ప్రాథమిక పాఠశాలలో పేరెంట్స్ మీటింగ్ ఉండడంవల్ల విద్యార్థుల తల్లిదండ్రులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు.



అందులో భాగంగా విద్యార్థుల తల్లిదండ్రులు తమ పిల్లలు టాయిలెట్స్ లేక ఇబ్బంది పడుతూ, ఒకే టాయిలెట్స్ లో విద్యార్థిని, విద్యార్థులు, ఉపాధ్యాయులు ఒకరి తర్వాత ఒకరు వాడుకుంటున్నారు. గతంలో ఈ స్కూల్ కి బాత్రూమ్స్ మంజూరైన ఇంకా వాటిని కంప్లీట్ చేయకుండా ముందుగానే గత ఆరు నెలల కిందనే గ్రామపంచాయతీ నుండి నిధులు తీసుకున్నారు. కాంట్రాక్టర్ ఎర్ర తిరుమలయ్య బాత్రూమ్స్ లాక్ వేసుకుని స్కూలు ఉపాధ్యాయులకు ఇవ్వకుండా వాటి కనెక్షన్ కూడా నిలిపివేశారు. దానికిగాను ఏఈ మణిపాల్ కు చెప్పినా కూడా స్పందించడం లేదని విద్యార్థు తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఈ విషయం తెలుసుకొని ఎంపీడీవో గారు తక్షణమే వారి పైన చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# రాంపూర్ లో డ్రిప్ సిస్టం ద్వారా ఉపసర్పంచ్ ఎన్నిక



నర్వ డిసెంబరు 20 ప్రజా జ్యోతి నారాయణపేట జిల్లా నర్వ మండలం రాంపూర్ గ్రామంలో గ్రామపంచాయతీలకు జరిగిన ఎన్నికల్లో ఉపసర్పంచ్ ఎన్నిక వాయిదా జరిగింది. ఈరోజు నర్వ తహసిల్దార్ మల్లారెడ్డి గారి అధ్యక్షతన జరిగిన ఉపసర్పంచ్ ఎన్నికల ప్రక్రియ కోరం లేకపోవడంతో డిప్ సిస్టం ద్వారా నిర్వహించడం జరిగింది డిప్ సిస్టంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన రఫిక్ ఉపసర్పంచ్ గా ఎన్నిక కావడం జరిగింది. అని గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నాగన్న గారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు

## సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలి




ఏటూర్ నాగారం డిసెంబర్ 20 ప్రజా జ్యోతి : మండలంలో ఉన్న ప్రభుత్వ కార్యాలయంలో ఆర్టీఐ సమాచార హక్కు చట్టం బోర్డులు ఏర్పాటు చేయాలినీ సమాచార హక్కు చట్టం పై అవగాహన కల్పించాలీని కోరుతూ శనివారం ఆర్టీఐ చట్టం ములుగు జిల్లా కమిటీ సభ్యులు డి వీరన్న ఆధ్వర్యంలో మండలంలోని పలు ప్రభుత్వ కార్యాలయంలో మండల అధికారులు ఎస్ ఐ రాజ్ కుమార్. తశిల్దార్ నితిన్. మండల విద్య శాఖ అధికారి మల్లయ్య. ఎంపీడీవో శ్రీనివాస్ కలిసి పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆర్టీఐ చట్టం జిల్లా కమిటీ సభ్యులు డి రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# నేటి తరానికి ఆదర్శప్రాయుడు పల్లె వీరయ్య

**సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి**

**హసన్పర్తి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** సమాజంలో దోపిడి, వివక్ష, అసమానతలకు ముగింపు పలికి సమసమాజ నిర్మాణం కోసం భారత కమ్యూనిస్టు పార్టీ చేపడుతున్న పోరాటాలకు అంకితమైన త్యాగశీలుడు పల్లె వీరయ్య అని పార్టీ హనుమకొండ జిల్లా సమితి కార్యవర్గ సభ్యులు నేదునూరి రాజమౌళి అన్నారు. హసన్పర్తి మండలం జయగిరి గ్రామానికి చెందిన వీరయ్య పార్టీ పిలుపు మేరకు అనేక ఉద్యమాల్లో ముందుండి పోరాడారని తెలిపారు. శనివారం జయగిరి గ్రామంలో అమరత్వం పొందిన పల్లె వీరయ్య భౌతిక దేహానికి ఎర్రజెండా కప్పి పూలమాలలు వేసి మెట్టు శ్యాంసుందర్ రెడ్డితో కలిసి జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా వీరయ్య మరణం పట్ల తీవ్ర సంతాపం వ్యక్తం చేస్తూ కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అనంతరం మాట్లాడుతూ, 1984లో కమ్యూనిస్టు ఉద్యమంలో చేరిన వీరయ్య పేద ప్రజల హక్కుల సాధనకు, గీతా కార్మికుల



సమస్యల పరిష్కారానికి తన జీవితాన్ని అంకితం చేశారని గుర్తు చేశారు. ఒకవైపు తీవ్రవాదం, మరోవైపు మితవాదం ఉన్న పరిస్థితుల్లోనూ పేదరికం అడ్డుకాదని నిరూపిస్తూ పార్టీ నిర్మాణానికి ధైర్యంగా ఎర్రజెండా ఎగురవేసిన ధీరుడిగా వీరయ్య నిలిచారని అన్నారు. బలహీన వర్గాలు, బహుజనులు, దళితులకు అసైన్డ్ భూములకు పట్టాలు ఇవ్వాలని, కూలీ రేట్లు పెంచాలని, భూమి పంచాలనే ఉద్యమాల్లో ముందు వరుసలో నిలిచి పోరాడిన వీరయ్య నేటి తరానికి ఆదర్శప్రాయుడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జయగిరి గ్రామ సర్పంచ్ తాళ్లపల్లి వెంకటేశ్వర్లు, పల్లె కుమారస్వామి, గడ్డం చంద్రమౌళి, తాళ్లపల్లి సాగర్, కొత్తకొండ వెంకటేశ్వర్లు, పంజాల సాంబరాజు, పోతుల రాజు, వీరయ్య కుమారులు పల్లె వేణు, పల్లె దయాకర్, కోడలు శ్రీదేవి, వసంతతో పాటు బంధుమిత్రులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని అంతిమయాత్రలో నివాళులు అర్పించారు.

## రాష్ట్ర స్థాయి సైన్స్ ఫెయిర్‌కి ఎంపికైన తాటికాయల జెడ్పిహెచ్ఎస్ విద్యార్థిని




**ధర్మసాగర్, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి) :** హనుమకొండ జిల్లాలో నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో తాటికాయల జెడ్పిహెచ్ఎస్ పాఠశాలలో పదో తరగతి విద్యార్థిని ఆమంచ గీతిక శ్రీ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికై పాఠశాలకు గర్వకారణంగా నిలిచింది. తాటికాయల గ్రామానికి చెందిన ఆమంచ రమేష్ కుమార్తె అయిన గీతిక శ్రీ "మున్సిపల్ నీటి లీకేజీని స్వయంచాలకంగా గుర్తించే విధానం" అనే అంశంపై రూపొందించిన ప్రాజెక్ట్ జిల్లా స్థాయి న్యాయనిర్ణేతల ప్రశంసలు పొందింది. హనుమకొండలోని సెయింట్ పీటర్స్ హైస్కూల్లో డిసెంబర్ 18 నుండి 20 వరకు నిర్వహించిన జిల్లా స్థాయి సైన్స్ ఫెయిర్లో ఈ ప్రాజెక్టు ప్రదర్శించగా, వినూత్న ఆలోచన, సామాజిక ప్రయోజనం, సాంకేతిక స్పష్టత అంశాల్లో అత్యుత్తమంగా నిలిచి రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైంది. ఈ ప్రాజెక్టుకు పి.దీప్తి (భౌతిక శాస్త్ర ఉపాధ్యాయిని), జి.ఉషారాణి (జీవ శాస్త్ర ఉపాధ్యాయిని) మార్గదర్శకులుగా వ్యవహరించారు. విద్యార్థిని ప్రతిభకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఫాతిమా మేరీతో పాటు సీనియర్ ఉపాధ్యాయులు డి. నవీన్ కుమార్, టి.వసుందర, పి.శ్రీనివాస్, బి.రాజు, ఎస్.ఇందిరాణి, ఎన్. కల్యాణ్, పిఎస్ హెచ్ఎం బి.వెంకటేశ్వరరెడ్డి, రాజు, హేమలత అభినందనలు తెలిపారు. రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ గీతిక శ్రీ మరింత మెరుగైన ప్రతిభ కనబరిచి పాఠశాల పేరు ప్రతిష్ఠలు నిలబెట్టాలని ఉపాధ్యాయులు ఆకాంక్షించారు.

# సెమీ క్రిస్మస్ వేడుకలలో పాల్గొన్న ఎమ్మెల్యేలు కడియం శ్రీహరి, కె.ఆర్.నాగరాజు



**ధర్మసాగర్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ధర్మసాగర్ మండలం కరుణపురం లోని క్రీస్తు జ్యోతి ప్రార్ధన మందిరంలో నిర్వహించిన సెమీ క్రిస్మస్ వేడుకలలో స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి సతీ సమేతంగా పాల్గొన్నారు. వీరితో పాటు వర్ధన్నపేట ఎమ్మెల్యే కె ఆర్ నాగరాజు వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా దైవ జనులు సంఘాల పాల్సన్ రాజ్ ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించి ప్రభువు ఆశీర్వాదలు అందజేశారు. అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ క్రిస్మస్ పండుగ శాంతి, ప్రేమ, కరుణ, త్యాగం వంటి మానవీయ విలువలకు ప్రతీక అని తెలిపారు. ఏసుక్రీస్తు బోధనలు సర్వ మానవాళికి ఆదర్శప్రాయమని, వాటిని ప్రతి ఒక్కరూ ఆచరించాలని సూచించారు. పరస్పర సహకారం, సహనం, సోదరభావంతో జీవించడమే క్రిస్మస్ పండుగ సందేశమని తెలిపారు. ఈ పండుగను క్రైస్తవులు కుటుంబ సభ్యులతో కలిసి ఆనందంగా, ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఆకాంక్షించారు. సమాజంలో అన్ని వర్గాల ప్రజలు



ఐక్యతతో కలిసి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బ్రదర్ ప్రకాష్, స్థానిక ప్రజా ప్రతినిధులు, తోట నాగరాజు, గుర్రపు లీనా, నాయకులు, క్రైస్తవ మత పెద్దలు, క్రైస్తవులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ సర్పంచ్ బద్దం రంగారెడ్డి పార్థివ దేహానికి ఘనంగా నివాళులు అర్పించిన సర్పంచ్

**– గ్రామ సర్పంచ్ గారె సయేంద్ర బిక్షపతి**



**రాయపర్తి డిసెంబర్ 20 ప్రజాజ్యోతి :** వరంగల్ జిల్లా రాయపర్తి మండలం లోని జగన్నాథ్ పెల్లి గ్రామం మాజీ సర్పంచ్ బద్దం రంగారెడ్డి ఆనారోగ్యంతో శనివారం మృతి చెందారు. కాగా విషయం తెలుసుకున్న రాయపర్తి మేజర్ గ్రామ సర్పంచ్ గారే సయేంద్ర బిక్షపతి జగన్నాధ పెల్లిలోని ఆయన నివాసంలో అతని కుటుంబ సభ్యులను పరామర్శించి మనోధైర్యాన్ని కల్పించారు. ఆయన మృతితో జగన్నాధ పెల్లి ఒక మంచి నాయకున్ని కోల్పోయిందని అన్నారు. వారి కుటుంబానికి ఆ భగవంతుడు మనోధైర్యాన్ని కల్పించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసి ఎస్ డైరెక్టర్ కుంట రమేష్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కోతి కళ్యాణ్, మాజీ ఉపసర్పంచ్ రాయపర్తి ఎండి మెహమూద్, కోల పవన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సౌకర్యం కోసమే అభివృద్ధి పనులు

- రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ
- గ్రేటర్ వరంగల్ 19,21 డివిజన్ లలో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు

**వరంగల్ సిటీ, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** ప్రజల సౌకర్యం కోసమే అభివృద్ధి పనులను పునర్నిర్మిస్తున్నామని రాష్ట్ర దేవాదాయ అటవీ పర్యావరణ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ పునరుద్ఘాటించారు. శనివారం తూర్పు నియోజకవర్గం లోని 19,21 డివిజన్‌లలో వివిధ అభివృద్ధి పనులకు మంత్రి శంకుస్థాపనలు నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలోని 19వ డివిజన్ లో రూ.46.50 లక్షల వ్యయంతో సిసి రోడ్లు డ్రైన్ పనులకు , 21వ డివిజన్ లో రూ.45 లక్షల వ్యయంతో చేపట్టనున్న సి సి రోడ్లు, డ్రైన్ పనులకు శంకుస్థాపనలు నిర్వహించడం జరిగిందని అన్నారు.



తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు రోడ్లు నిర్మించడం జరిగిందని, తాను మళ్ళీ ఎమ్మెల్యేగా ఎన్నికైన తర్వాత దెబ్బతిన్న అట్టి సిసి రోడ్‌ల పైనే నూతనంగా రోడ్లు వేయడం జరుగుతున్నదని, పాత డ్రైన్ లను పునరుద్ధరించే క్రమంలో భాగంగా పునర్నిర్మాణం



చేయడం జరుగుతున్నదని అన్నారు. నేడు రూ.91 లక్షల 50 వేలతో నియోజకవర్గ పరిధిలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసుకోవడం జరిగిందని మంత్రి తెలిపారు. అనంతరం వరంగల్ రాంకీ వద్ద తెలంగాణ హౌసింగ్ బోర్డ్ ద్వారా నిర్మించిన గృహ నిర్మాణ సముదాయ భవనాలను మంత్రి సందర్శించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్‌లు ఫుర్ఖాన్, ఓని స్వర్ణలత భాస్కర్, వస్కుల బాబు, అదనపు కలెక్టర్ సంధ్యారాణి బల్దియా ఈఈ సంతోష్ బాబు, తహసిల్దార్ శ్రీకాంత్, డిఈ సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## సెర్ప్ ఎస్సీ, ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా కార్యవర్గం ఎన్నిక

**– జిల్లా అధ్యక్ష కార్యదర్శులుగా సారయ్య, వెంకట్**



**వరంగల్ సిటీ, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ– గ్రామీణ అభివృద్ధి సంస్థ (సెర్ప్–డిఆర్డిఏ) లో పనిచేస్తున్న వరంగల్ జిల్లా ఎస్సీ ఎస్టీ ఉద్యోగులు శుక్రవారం డిఆర్డిఏ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేసుకొని నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎస్సీ ఎస్టీ ఉద్యోగుల సంక్షేమ సంఘం నూతన అధ్యక్షులుగా కాందారి సారయ్య, కార్యదర్శిగా వెంకట్, కోశాధికారిగా గుగులోతు వెంకన్న ఉపాధ్యక్షులుగా గోలి కొమురయ్య (పర్వతగిరి), గుండేటి కుమారస్వామి (సంగెం), శారద (దుగ్గొండి), కోశాధికారిగా వనమ్మ (నర్సంపేట), సహాయ కార్యదర్శులుగా రాజయ్య, సంపత్ యాకూబ్, కార్యవర్గ సభ్యులుగా మంజుల, బాబు, సుధాకర్, మోహన్ బాబు, సురేష్, గౌరవ అధ్యక్షులుగా మెట్టు దాసు (డిపిఎంయు వరంగల్) సలహాదారులుగా అనిల్ (హెడ్ కోటర్), రమేష్ లీగల్( దుగ్గొండి), అడ్వైజర్‌గా కందిక సుధాకర్ (నల్లబెల్లి)లను ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు జిల్లా అధ్యక్షుడు సారయ్య ఉపాధ్యక్షుడు గోలి కొమురయ్యలు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... జిల్లాలోని ఎస్టీ ఎస్టీ ఉద్యోగులందరికీ ఎల్లవేళలా అందుబాటులో ఉండి వారి సమస్యలను పరిష్కరించడం కృషి చేస్తామన్నారు. మా మీద నమ్మకంతో మాకు జిల్లా బాధ్యతలను అప్పగించిన ప్రతి ఒక్క ఉద్యోగికి పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

# ప్రపంచ ధ్యాన యోగా దినోత్సవం - అంతర్గత శాంతికి ఒక మార్గం



**ఏటూర్ నాగారం డిసెంబర్ 20 ప్రజాజ్యోతి :** ఏటూరునాగారంలో ప్రపంచ ధ్యాన యోగా దినోత్సవం సందర్భంగా యోగ ధ్యాన గురుజీ యోగి రాంబాబు, మనం వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకులు చౌలం. శ్రీనివాస రావు & ముఖ్య అతిథులు కార్యక్రమాన్ని ఉద్దేశించి అమూల్యమైన సందేశాన్ని అందించారు. భారతదేశం ప్రపంచానికి అందించిన ధ్యాన యోగా గొప్ప బహుమతి, ధ్యాన యోగా అభ్యాసం మనస్సు, శరీరం ఆత్మను సమన్వయ పరుస్తుంది, ఇది అంతర్గత శాంతి, బలం ఆత్మజ్ఞానానికి దారితీస్తుంది. ప్రాచీన భారతదేశం యొక్క ఆధ్యాత్మిక సాధన. ధ్యానం అంటే "లోతైన ఆలోచన" లేదా "ధ్యానం" ఏకాగ్రత వహించే వస్తువుపై మనస్సు యొక్క నిరంతర ప్రవాహం. మానసిక నియంత్రణ యొక్క అభ్యాసం. మహర్షి పతంజలిచే క్రోడీకరించబడింది. భగవద్గీతలో శ్రీకృష్ణుడిచే ఆత్మనిగ్రహమే యోగం వర్ణించబడింది. మోక్షాన్ని సాధించడానికి కేంద్ర బోధన. ఆధునిక జీవితానికి ఒక పరిష్కారం ఇది మనస్సును స్థిరంగా, గాలి లేని చోట దీపం వలె" ఉండేలా శిక్షణ ఇవ్వడం ద్వారా ఒత్తిడి, ఆందోళన మరియు డిజిటల్



పరధ్యానం నుండి ఉపశమనం అందిస్తుంది. 21వ శతాబ్దంలో ప్రపంచ శ్రేయస్సు మరియు మానసిక స్పష్టతకు ఇది అవసరం. అంతిమ లక్ష్యం ఆత్మనిగ్రహం అంతర్గత సార్వభౌమాధికారానికి దారితీస్తుంది, ఇది చైతన్యాన్ని గ్రహించడానికి మార్గం. అంతర్గత కలవరం నుండి సంపూర్ణ శాంతి వైపు ప్రయాణం. మనస్సును స్థిరంగా ఉంచడానికి శిక్షణ ఇవ్వడం ద్వారా - ధ్యానం ఒత్తిడి, ఆందోళన మరియు నిరాశ అనే అంటువ్యాధిని నేరుగా ఎదుర్కుంటుంది. ఇది భావోద్వేగ నియంత్రణను పెంపొందిస్తుంది, అభ్యాసకులు జీవిత సవాళ్లను ప్రశాంతతతో స్పందించడానికి వీలు కల్పిస్తుంది. ధ్యానం స్వయంపై పట్టును వ్యక్తిని తన సేవకుడిగా కాకుండా, వారి స్వంత మనస్సుకు యజమానిగా మారడానికి శక్తిని ఇస్తుంది. తెలివైన నిర్ణయం తీసుకోవడానికి పునాది, ఇది మెరుగైన సంబంధాలు నాయకత్వానికి దారితీస్తుంది.

ముఖ్య అతిథుల చేత జ్యోతి ప్రజ్వలన, గణపతి ప్రార్ధన, సరస్వతి దేవి ప్రార్ధన పుష్పాల కరణ, సామూహిక ఓంకారం,ఆకులవారి ఘనపురం విద్యార్థి మల్లెల దీపిక సిరి చేత శాస్త్రీయ నృత్య ప్రదర్శన, బుద్ధ పాత్ర సంగీతం, యోగ గ్రూప్ పోస్టర్స్ విద్యార్థుల చేత ధ్యానయోగ కృత్యాలు, ముఖ్య అతిధులచే సందేశం, మనం వెల్ఫేర్ సొసైటీ తరపున అతిథులకు మొక్కలను సరఫరా చేయడం, మా సొసైటీ ద్వారా పారిశుద్ధ్యం, పచ్చదనం మొక్కలు నాటుట, ఆరోగ్యం, విద్య కోసం బడి బాట, అక్షరాభ్యాసం, టాలెంట్ టెస్ట్, మెడికల్ క్యాంప్స్, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. వ్యవస్థాపకులు చౌలం. శ్రీనివాస రావు గురుజీ యోగి రాంబాబు కి శాలువా %ఇ% వస్త్ర బహుకరణ సన్మానం. ఈ కార్యక్రమంలో గౌరవ కోడి రవీందర్ ఏ సి ఎం ఓ ట్రైబల్ వెల్ఫేర్, డాక్టర్ బండ్ల వరప్రసాద్, ఎంఈఓ కె. మల్లయ్య, పోదెం. కృష్ణ ప్రసాద్ జాతీయ కన్వీనర్ గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం, నల్లబోయిన. కోటయ్య గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం జిల్లా అధ్యక్షులు, ధ్యాన నిర్వాహకులు ఆకుల సురేష్ %ఇ% భగవద్గీత నిర్వాహకులు కృష్ణ దాస్, ఏటూరునాగారం ప్రధానోపాధ్యాయులు వాసం సాంబయ్య, చాట్ల రవి .ఆకులవారి ఘనపురం ఇ సత్యనారాయణ పాయం మధు నృత్య సహాయకులు, ఆకులవారిఘనపురం బాలుర పాఠశాల నల్లబోయిన సమ్మయ్య ప్రధానోపాధ్యాయులు, మల్టీ పర్పస్ అవేర్నెస్ సొసైటీ కార్యదర్శి బి రాములు %ఇ% ఉపాధ్యాయుల, స్వచ్ఛంద సేవకులు, సహాయకులు కురసం. శశి కిరణ్, దినేష్ వర్మ, విద్యార్థులు, యోగా అభిమానులు, పెద్దలు, ఉద్యోగులు, కళాశాల, పాఠశాల విద్యార్థులు క్రమశిక్షణతో పాల్గొన్నారు. ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి అమూల్యమైన సహకారం అందించిన పెద్దలు, సిబ్బందికి, అధ్యాపకులకు, విద్యార్థులు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు కృతజ్ఞతలు. తెలిపారు.

## టిఎంఎఫ్ ఆధ్వర్యంలో మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష



**వరంగల్ సిటీ, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** వరంగల్ జిల్లా గీసుకొండ మండలం ధర్మారం జడ్పిహెచ్ఎస్ పాఠశాలలో టిఎంఎఫ్ ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి గణిత ప్రతిభ పరీక్ష నిర్వహించడం జరిగింది. ఇట్టి సమావేశానికి పాఠశాల ప్రధానోపాధ్యాయులు వై సాంబయ్య అధ్యక్షత వహించగా ఇండియన్ బ్యాంక్ మేనేజర్ మంజువాణి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా బ్యాంకు మేనేజర్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ గణితంలో మంచి ప్రతిభ కలిగి ఉంటే రేపు భవిష్యత్తులో త్రిబుల్ ఐటీ మరియు ఇంజనీరింగ్ బ్యాంకింగ్ రంగాలలో ఉన్నత స్థాయికి చేరవచ్చు అని అన్నారు. ఇట్టి ప్రతిభ పరీక్షలో మండలంలోని అన్ని జిల్లా పరిషత్ పాఠశాలలు మరియు కేజీబీవీ పాఠశాల నుండి ముగ్గురు చొప్పున విద్యార్థులు పాల్గొన్నారు. మండల స్థాయి టాలెంట్ టెస్టులో జెడ్పిహెచ్ ఎస్ ధర్మారం పాఠశాల నుండి ఆర్ అనన్య మరియు టి మోక్షిత విద్యార్థినిలు మొదటి స్థానము మరియు డి వైష్ణవి జెడ్పిహెచ్ఎస్ గంగాదేవిపల్లి విద్యార్థిని ద్వితీయ స్థానంలో నిలిచారు. గెలుపొందిన విద్యార్థినిలకు టి.ఎం.ఎఫ్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి కే కుమారస్వామి, కోశాధికారి శ్రీనివాసచారి మరియు గణిత ఉపాధ్యాయులు అభినందనలు తెలియజేశారు.

# డబ్బు తీసుకొని ఓట్లేసే ప్రజలే ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకరం

- నేటి ప్రజలు నియంత పాలన కోరుకుంటున్నారు..
- పాత్రికేయులు కూస సుదర్శన్..

**చెన్నారావుపేట డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** చెన్నారావుపేట: ప్రజాస్వామ్య యుతంగా ఎన్నుకున్న నాయకుల నియంత పాలన కోరుకుంటున్నారని డబ్బు తీసుకొని ఓట్లేసే ప్రజలే ప్రజాస్వామ్యానికి అత్యంత ప్రమాదకారులని రాజకీయ పరిశోధన పాత్రికేయులు కూస సుదర్శన్ అన్నారు. క్రితం రోజుల్లో ఓటు వేయడానికి డబ్బు తీసుకోవడం పాపంగా భావించేవారని తర్వాత 30 ఏళ్లకు ఓటు వేసేందుకు డబ్బు తీసుకోవడానికి సిగ్గుపడేవారని నేడు వివిధ రాజకీయ పార్టీలలో ఉన్న పాలివాడు మరియు తమ సామాజిక వర్గం వారు కూడా ఓటు వేసేందుకు డబ్బు తీసుకోవడం తమ హక్కుగా భావించే స్థాయికి చేరారని ఆందోళన వ్యక్తం చేశారు.డబ్బు తీసుకొని ఓటేసే వారిని శిక్షించేందుకు చట్టాలు లేవని ఆయన అన్నారు.ఈ సందర్భంగా ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలను ఎవరి దృష్టి కోణంలో వారు చూసి ఒకరి భావాలను ఒకరు అంగీకరించారన్నారు. రాజకీయంగా భావజాల పరంగా ఎన్ని తేడాలు ఉన్నా దేశం గురించి అంటే అందరం కలిసి ఒకటిగా పని చేస్తామన్నారు. నర్సంపేట నియోజకవర్గం లో నూతనంగా గెలుపొందిన గ్రామ సర్పంచులకు మరియు ఉపసర్పంచులకు వార్డు



మెంబర్లకు అందరికీ నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను.అలాగే గెలిచిన సర్పంచులు ఎన్నికల కమిషన్ కి చట్టానికి లోబడి ఖర్చు లెక్కలు చూపెట్టాలి అని అన్నారు. పోరాడి ఓడిన వారు కూడా దిగులు చెందవద్దని గెలుపు ఓటములు సహజమే కాబట్టి అస్తమించిన సూర్యుడు మళ్లి ఉదయించడం ఎంత నిజమో పోరాటంలో ఓడిన వీరుడు మళ్లీ విజయం సాధించడం కూడా అంతే నిజం కాబట్టి ఏదో ఒక రోజు మిమ్మల్ని కూడా విజయం వరించాలని ఆ భగవంతుని మనస్ఫూర్తిగా కోరుకుంటూ.. మనమందరం ఒక ఊరివారమే కాబట్టి కోపతా పాలు రాగద్వేషాలు లేకుండా నూతనంగా గెలిచిన సర్పంచ్‌లు గ్రామాభి వృద్ధి భాగస్వామ్యంతో ఊరిని సమగ్ర అభివృద్ధి చేసుకోవాలనీ కోరుకుంటూ.. ఇట్లు మీరు అభిమానించే మీ పాత్రికేయులు గ్రామ ప్రజల తీర్పుకు కట్టుబడి ఓటమి చెందిన స్వతంత్ర అభ్యర్థి ప్రతిపక్షంగా నిలిచి ప్రజల పక్షంగా గొంతు ఎత్తి గ్రామాభివృద్ధిలో సహజ వనరుల ఆదాయాన్ని కాపాడుతూ గ్రామాభివృద్ధికే పాటుపడి భాగస్వామ్యం అవుతానని కూస సుదర్శన్ అన్నారు.

## అటవీ శాఖ వారి ఫైర్ అవేర్నెస్ ప్రోగ్రాం



**చెన్నారావుపేట డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** చెన్నారావుపేట మండలం పాప య్యపేట, ఎల్లయ్య గూడెం గ్రామాలలో, ఫైర్ ఎవరెన్స్ కార్యక్రమాన్ని ఫారెస్ట్ శాఖ వారు నిర్వహించారు, నిప్పు ద్వారా చెట్లను కాల్చడం అడవులకు మంటలు వ్యాపిం చడం, వాటి ద్వారా మానవాళికి జరిగే నష్టాల గురించి వివరించడం, వంటి అంశాల గురించి, ఫారెస్ట్,ఎస్ ఎస్ ఓ,సరిత, మరియు బీట్ ఆఫీసర్ ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మర్రి మల్లయ్య బానోతు సాలమ్మ, కత్తి ఆయిల్ మల్లు, గోపగాని లచ్చుమ్మ, పల్లె సతీష్, పాల మల్లేష్, ఉప్పరి స్వామి, చిట్టి శీను తదితరులు పాల్గొన్నారు.

## ఆహార పదార్థాల్లోని పోషకాలు దేహానికి రక్ష

**– ఎంఈఓ తేజావత్ వెంకటేశ్వరరావు**

**వాజేడు, డిసెంబర్ 20, (ప్రజాజ్యోతి):** ములుగు జిల్లా వాజేడు మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాల విద్యార్థుల తల్లిదండ్రులతో పోషకాహార విలువల గురించి సమావేశ ఉత్సవాన్ని ప్రధానోపాధ్యాయుడు సోయం అనందరావు ఆధ్వర్యంలో శనివారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మండల విద్యాశాఖ అధికారి తేజావత్ వెంకటేశ్వరరావు



పాల్గొని మాట్లాడుతూ ఆహార పదార్థాలలో పోషక విలువలు కలిగిన, స్థానికంగా లభించిన ఆహారాన్ని పిల్లలకి అందించాలని, వారి ఎదుగుదలకు, మానసిక నైపుణ్యాలకు ఈ పోషకాలు దోహదపడతాయని, పోషకాలు దేహానికి రక్ష అని తల్లిదండ్రులకు సూచించారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సోయం అనందరావు మాట్లాడుతూ వయసుకు తగినట్టుగా పిల్లలకి పోషక పదార్థాలు అందించడం ద్వారా మేదోశక్తి మెరుగుపడుతుందని పిల్లలందరూ చురుకుగా విద్యాభ్యాసనలో పాల్గొంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నూనవత్ శ్రీకాంత్, బొగ్గం కుమార్ బాబు, తెల్లం రాజ్యలక్ష్మి, జర్పాల వస్య, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

## ఒకేపార్టీ నుండి ముగ్గురు అభ్యర్థులు పోటీ

### తంగళ్ళ రామకృష్ణకు పట్టం కట్టిన ఓటర్లు

**చింతపల్లి డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి)**
స్థానిక ఎన్నికల్లో అభ్యర్థుల మధ్య పోటీ సర్వసాధారణం.కానీ ఒకే పార్టీ నుండి ముగ్గురు పోటీ చేయడంతో ఓటర్లు అయోమయంలో పడిన సంఘటన చింతపల్లి మండలంలో చోటుచేసుకుంది.చింతపల్లి మండలం



హరిజనపురం గ్రామంలో మొత్తం ఓట్లు 577 ఉండగా 544 ఓట్లు పోలింగ్ అయినవి.ఇక్కడ రెండు పార్టీల నుండి నాలుగురు అభ్యర్థులు పోటీలో నిలిచారు.ముగ్గురు కాంగ్రెస్ పార్టీ నుండి ఒక్కరు బిఆర్ఎస్ పార్టీ నుండి పోటీ చేశారు.ఓటర్లు మాత్రం కాంగ్రెస్ అభ్యర్థి తంగళ్ళ రామకృష్ణకు 44 ఓట్ల మెజార్టీతో విజయం అందించారు. ఎన్నికల సమయంలో మాత్రం ఎత్తుకు పై ఎత్తులు వేసుకుంటూ ప్రచారం చేసుకున్నారు.గెలుపే లక్ష్యంగా అభ్యర్థులు ఓట్లు సమకూర్చుకునే పనిలో పడ్డారు.బిఆర్ఎస్ పార్టీ మాత్రం గట్టిపోటీని ఇవ్వలేకపోయింది.అయితే కాంగ్రెస్ అధిష్ఠానం మాత్రం ఎవరిని నోపించకుండా ముగ్గురి సర్పంచి అభ్యర్థులకు అండగా నిలిచింది.ఎవరు గెలిచిన గెలవకపోయిన ముగ్గురు పార్టీకోసం పనిచేసే వాళ్లే అని చెప్పుకొచ్చింది.ఇక 44 ఓట్ల మెజారిటీతో విజయం సాధించిన సర్పంచి తంగేళ్ల రామకృష్ణ మాట్లాడు తనపై నమ్మకం పెట్టి గెలిచిన ఓటరు మహాస్రేయులకు కృతజ్ఞతలు తెలిపారు.గ్రామస్తులకు అందుబాటులో ఉండి గ్రామ సమస్యలు పరిష్కరిస్తానని నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటనన్నారు.గ్రామంలో ఎలాంటి సమస్య లేకుండా పరిస్కారం చేస్తానని గ్రామస్తులకు హామి ఇచ్చారు.

## ఘనంగా ఫుడ్ ఫెస్టివల్ దినోత్సవం

ఆలేరు డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :
యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలం షారాజీపేట గ్రామ మండల ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులు శనివారం ఫుడ్ ఫెస్టివల్ ఘనంగా నిర్వహించారు. ఈ



సందర్భంగా విద్యార్థులు సేమియా, పులిహోర, అటుకులు, వడ, చపాతి, ఇడ్లీ, ఎగ్ రైస్ , బెల్లం బూరెలు, తీరొక ఆహార పదార్థాలు తయారు చేశారన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు లక్ష్మి కుమారి, ఉపాధ్యాయులు భాస్కరాచారి, నరేష్, విద్యార్థిని విద్యార్థులు తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు

## బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీ ఎన్నిక

మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):
మిర్యాలగూడ లో సిఐటియు అనుబంధంగా బిల్డింగ్ పెయింటింగ్ వర్కర్స్ యూనియన్ నూతన కమిటీని శనివారం ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా ఎస్కే పాషా బాయ్, ఉపాధ్యక్షుడిగా ఉబ్బపల్లి బుజ్జి బాబు, ప్రధాన కార్యదర్శి గా అంగరాజు రాంబాబు, కోశాధికారిగా




పాశం గోవర్ధన్ రెడ్డి లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్ , జిల్లా సహాయ కార్యదర్శి డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి లు మాట్లాడుతూ కార్మికులు ఐక్యంగా ఉండి సమస్యల పరిష్కారం కోసం ఉద్యమాలు చేయాల న్నారు. కార్మికులకు సంక్షేమ పథకాలు వర్తింపజేయాలన్నారు. సంఘాన్ని బలోపేతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు బావాండ్ల పాండు, బి ఎం నాయుడు, బిల్డింగ్ ఆదర్ కన్స్ట్రక్షన్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి మంద రాజు, నాయకులు యాదగిరి, ప్రసాదు, కిరణ్, బాబా, ఏసు తదితరులు పాల్గొన్నారు.

## ఇకపై రైతులు యూరియా పొందడం సులభతరం

### మిర్యాలగూడ ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా నాయక్

### ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన

మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):
ఇకపై రైతులు యూరియో పొందటం సులభతరమని, ప్రభుత్వం తెచ్చిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ తో అది సాధ్యమన్నారు మిర్యాలగూడ ఇంచార్జ్ ఏ డి ఏ ధీరావత్ సైదా



నాయక్. శనివారం మిర్యాలగూడ మండల పరిధిలోని ఎరువుల దుకాణాల వద్ద తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఫర్టిలైజర్ బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు యూరియాను సులభంగా మరియు త్వరితగతిన పొందేందుకు ప్రభుత్వం ఈ ఫర్టిలైజర్ బుకింగ్ యాప్‌ను ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ యాప్ ద్వారా యూరియా ఎక్కడ అందుబాటులో ఉందో రైతులు తెలుసుకొని, యాప్‌లోనే బుకింగ్ చేసుకుని, సంబంధిత షాప్ వద్ద ఆధార్ కార్డు మరియు మొబైల్ ఫోన్‌తో హాజరై సులభంగా యూరియాను పొందవచ్చని తెలిపారు. ఈ యాప్ ద్వారా యూరియా పంపిణీలో పారదర్శకత పెరుగుతుందని, యూరియా బ్లాక్ మార్కెట్‌కు తరలే అవకాశమే ఉండదని అన్నారు. యాప్ వినియోగంపై ఎలాంటి సందేహాలున్న రైతులు తమకు సమీపంలోని వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని సూచించారు. అదే విధంగా ఎరువుల డీలర్లు ఈ-పాస్ ఆధారంగా యూరియా విక్రయించాలని, రోజువారీ రికార్డులను అప్డేట్ చేస్తూ ఉండాలని, లేనిపక్షంలో శాఖ పరమైన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది రైతులు దుకాణదారులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలి : మాజీ ఎమ్మెల్యే జూలకంటి

### సిపిఎం ఆధ్వర్యంలో నిరసన ర్యాలీ




మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):
జాతీయ మహాత్మ గాంధీ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. కేంద్ర కమిటీ పిలువుమేరకు శనివారం పట్టణంలోని స్థానిక సిపిఎం కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నల్ల బ్యానర్ల తో నిరసన ర్యాలీ నిర్వహించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదలకు ఉపాధి కల్పించేందుకు పోరాడి సాధించుకున్న ఉపాధి హామీ పథకం ను ఇప్పుడు కేంద్ర ప్రభుత్వం ఆ పథకానికి పేరు మార్చడంతో పాటు, ఆ పథకాన్ని రద్దు చేసేందుకు కుట్ర చేస్తుందని ఆరోపించారు. పేదల పొట్ట కొట్టేందుకు కేంద్రం కొత్త విధానాన్ని తెరపైకి తెచ్చిందన్నారు. మహాత్మా గాంధీ పేరు తీసేసి వీర్ జీ రామ్ జీ అని పేరు పెట్టడం సరైనదికద న్నారు. ఉపాధి పథకానికి నిధులు తగ్గించి, నిర్వీర్యం చేస్తున్నారనిఆరోపించారు. భవిష్యత్తులో ఈ పథకం లేకుండా చేయాలని బిజెపి ప్రభుత్వంప్రయత్నిస్తుందని ధ్వజమెత్తారు. ఉపాధి హామీ పథకం కాపాడు కోవాల్సిన బాధ్యత ప్రజలందరిపై ఉందని ఉద్యమాలు చేసేందుకు ముందుకు రావాలని కోరారు. ప్రజా ఉద్యమాలతోనే ప్రజా వ్యతిరేక విధానాలు అడ్డుకోగలుగుతామన్నారు.




అదేవిధంగా కార్మికుల హక్కులనుకాలరాసేందుకు నాలుగు కొత్తగా లేబర్ కోడ్ లు తీసుకొచ్చారని విమర్శించారు. ఆ చట్టాల వల్ల కార్మికుల సంక్షేమ పూర్తిగా నిర్వీరం అవుతుందన్నారు. కార్మిక, కర్షక, రైతాంగ ప్రజావ్యతిరేక విధానాలను తిప్పికొట్టేందుకు బలమైన ఉద్యమాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యుడు డబ్బికార్ మల్లేష్, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు వీరేపల్లి వెంకటేశ్వర్లు, వన్ టౌన్, టూ టౌన్ కార్యదర్శులు డాక్టర్ మల్లు గౌతమ్ రెడ్డి, బావాండ్ల పాండు, జిల్లా కమిటీ సభ్యులు రవి నాయక్, రాగిరెడ్డి మంగారెడ్డి, రెమిడాల పరుశురాములు, సత్యనారాయణ రావు, సర్పంచ్ బొగ్గరపు కృష్ణయ్య, వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర నాయకులు పిల్లుట్ల సైదులు, ఊర్మిళ, నాయకులు కోటి రెడ్డి, గోవర్ధనా, కూన్ రెడ్డి వెంకట్ రెడ్డి, అరుణ, రామకృష్ణ, సూర్యం, శ్రీనివాస్, సుకన్య, కోడిరెక్క మల్లయ్య, మంద రాజు, బి ఎం నాయుడు,లక్ష్మీనారాయణ, దేశిరం నాయక్, దేవయ్య, పాపిరెడ్డి, జగన్, క్రాంతి, ఏసు తదితరులు పాల్గొన్నారు.

# పేరు డాక్టర్లది... వైద్యం టెక్నీషియన్లది..!

**అర్హత లేని వైద్యంతో దోచేస్తున్నారు..!!**

**స్టింగ్ ఆపరేషన్ తో గుట్టురట్టు చేసిన మెడికల్ కౌన్సిల్ బృందం**

**మిర్యాలగూడ లో 7 కంటి ఆసుపత్రులలో బయటపడ్డ నకిలీ బాగోతం**

**బాధ్యులపై చర్యలకు సిఫారసు**

మిర్యాలగూడ, డిసెంబర్ 20,( ప్రజాజ్యోతి ):
వైద్యో.. నారాయణో.. హరి అంటారు పెద్దలు. ప్రాణాలు నిలుపుతాడని వైద్యుడికి భగవంతుడి స్థానం కల్పించారు సమాజంలో. కానీ కొందరు ధనార్జనే ధ్యేయంగా ఎలాంటి అర్హతలు లేకపోయినా.. కార్పొరేట్ స్థాయిలో సకల సౌకర్యాల తో ఆసుపత్రులు ఏర్పాటు చేసి.. వచ్చిరాని వైద్యంతో ప్రజల ఆరోగ్యాలను, జేబులను కొల్లగొడుతున్న పరిస్థితి మిర్యాలగూడ పట్టణంలో నెలకొంది. మరికొందరు హైదరాబాదుకు చెందిన ప్రముఖ డాక్టర్ల పేర్లు పెట్టుకుని, అనుమతులు పొంది టెక్నీషియన్లతోనే వైద్యం చేస్తూ, మందులు తయారీ కంపెనీలు అందించే











ఫిజీషియన్ శాంపిల్స్ తో దండుకుంటున్న దుస్థితి ఉంది. శనివారం నాడు మిర్యాలగూడ పట్టణంలో పలు ఆసుపత్రులపై తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం నిర్వహించిన స్టింగ్ ఆపరేషన్ తో ఈ అక్రమ బాగోతం బయటపడింది. శరవేగంగా అభివృద్ధి చెందుతున్న మిర్యాలగూడ నియోజకవర్గం లో పెద్ద ఎత్తున పరిశ్రమలు ఉండటంతో మిర్యాలగూడ పట్టణంలో వందల సంఖ్యలో ఆసుపత్రులు ఉన్నాయి. రోజు రోజుకి పుట్టగొడుగుల్లా మరికొన్ని పుట్టుకు వస్తూనే ఉన్నాయి. కార్పొరేట్ స్థాయి సౌకర్యాలంటూ, ఆధునిక టెక్నాలజీలు అంటూ ఊదరగొడుతూ కొన్ని ఆసుపత్రులలో అర్హత లేని వైద్యం తో ప్రజలను దండు కోవడమే గాక,అనేక సందర్భాలలో రోగుల ప్రాణాలను హరించి వేస్తున్న సంఘటనలు అనేకం వెలుగు చూశాయి. జిల్లా వైద్యాధికారి, స్థానికంగా జిల్లా డిప్యూటీ వైద్యాధికారి కార్యాలయం ఉన్నప్పటికీ, సరైన పర్యవేక్షణ లేకపోవడం.. నెలవారి ముడుపులతో ఆసుపత్రుల అక్రమ భాగోతాలను పట్టించుకోవడంలేదనే ఆరోపణలు ప్రజల నుండి పెద్ద ఎత్తున వెల్లు వెత్తుతున్న నేపథ్యంలో.. శనివారం నాడు తెలంగాణ మెడికల్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ కే మహేష్ కుమార్, రిజిస్టర్ డాక్టర్ డి లాలయ్య కుమార్ ల ఆదేశాల మేరకు పబ్లిక్ రిలేషన్ కమిషన్ చైర్మన్ డాక్టర్ వి. నరేష్ కుమార్ ఆధ్వర్యంలో డాక్టర్ కె. రవికుమార్, డాక్టర్ శ్రీకాంత్ వర్మ, విజిలెన్స్ అధికారి ఎం. రాకేష్ ల పర్యవేక్షణలో తనిఖీ బృందాలు పట్టణంలోని ఎనిమిది కంటి ఆసుపత్రులలో తనిఖీలు చేయగా,7 ఆసుపత్రులలో అక్రమ భాగోతం బయటపడింది. శ్రీ వెంకటేశ్వర, శాలిని, మహాలక్ష్మి, అన్నపూర్ణ, యశస్వి, రఫా విజన్ కేర్, శివసాయి తదితర ఆసుపత్రుల్లో విస్తీపోయే నిజాలు వెలుగులోకి వచ్చాయి. ఎస్ బి, శాలిని ఆసుపత్రులకు చెందిన డాక్టర్ భరత్ భూషణ్, డాక్టర్ వెంకటేశ్వర్లు లు కేవలం ఎంబిబిఎస్ మాత్రమే చేశారని, ఎంఎస్ ఆప్తమాలజీ లేకుండానే క్వాలిఫైడ్ డాక్టర్ల మంటూ కంటి వైద్యం నిర్వహిస్తున్నారని స్టింగ్ ఆపరేషన్ లో వెలుగులోకి వచ్చినట్లు కౌన్సిల్ బృందం చైర్మన్ డాక్టర్ నరేష్ కుమార్ తెలిపారు. మరికొన్ని ఆసుపత్రులలో హైదరాబాద్ కు చెందిన కంటి వైద్యులు డాక్టర్ శ్రీ కుమార్, డాక్టర్ ప్రభు చైతన్య, డాక్టర్ బషీర్, డాక్టర్ అమర్ ల పేరుపై రిజిస్టర్ చేసుకొని అనుమతులు పొందిన ఆసుపత్రులలో కేవలం టెక్నీషియన్లు మాత్రమే వైద్యం చేస్తున్నట్లుగా గుర్తించినట్లు తనిఖీ డాక్టర్లు తెలిపారు. దీనితోపాటు కోమల మెడికల్ అండ్ జనరల్ స్టోర్ నిర్వాహకుడు ఎటువంటి అర్హతలు లేని నకిలీ వైద్యుడు ఏ కోటేశ్వరరావు తన ఫస్ట్ ఎయిడ్ సెంటర్లో బెడ్లు ఏర్పాటు చేసి, ఇష్టానుసారంగా యాంటీబయోటిక్స్, స్టెరాయిడ్ ఇంజక్షన్ ఇస్తూ ప్రజారోగ్యంతో చలగాటం ఆడుతున్నట్లు తేలిందన్నారు. మరో నకిలీ వైద్యుడు ఫ్రెండ్స్ ఫస్ట్ ఎయిడ్ సెంటర్ నిర్వాహకుడు మునీర్ తనఖీ ఈ విషయం తెలిసి పరారైనట్లు గుర్తించి నట్లు వెల్లడించారు .ఈ సందర్భంగా తనిఖీ బృందం చైర్మన్ డాక్టర్ నరేష్ కుమార్ మాట్లాడుతూ సాధారణ తనిఖీల్లో భాగంగా, గతంలో అందిన ఫిర్యాదుల మేరకు మిర్యాలగూడ పట్టణంలో తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.ఎలాంటి అర్హతలు లేకుండా, క్వాలిఫైడ్ డాక్టర్లు లేకుండా ఆస్పత్రులు ఏర్పాటు చేసి వైద్యం నిర్వహిస్తున్న ఏడు ఆసుపత్రులను గుర్తించినట్లు తెలిపారు. శాస్త్రీయంగా స్టింగ్ ఆపరేషన్ నిర్వహించి అక్రమ తంతును సరైన ఆధారాలతో సేకరించామన్నారు. ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా వీడియో రికార్డింగ్ చేయడం జరిగింద న్నారు. సేకరించిన వివరాలను మెడికల్ ఎథిక్ కమిషన్ కు అందజేయటం జరుగుతుందన్నారు. ఎథిక్ కమిషన్ రెగ్యులేషన్ ప్రకారం కఠిన చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. నేషనల్ మెడికల్ కౌన్సిల్ సెక్షన్ 34, 54 ప్రకారం అర్హత లేకుండా వైద్యం నిర్వహిస్తున్న వారిపై చర్యలు చేపట్టనున్నట్లు తెలిపారు. ముఖ్యంగా నకిలీ కంటి వైద్యులు డాక్టర్ ఎం భరత్ భూషణ్ డాక్టర్ కే వెంకటేశ్వర్లకు సోకాస్ నోటీసులు జారీ చేసి మెడికల్ ఎథిక్స్ అండ్ మాల్ ప్రాక్టీసెస్ కమిటీ ముందు విచారణ నిర్వహించి, సరైన సమాధానం రాకపోతే అవసరమైతే వారు ఎంబిబిఎస్ డిగ్రీ లైసెన్సులను సస్పెండ్ చేస్తామని తెలిపారు. అర్హతకు మించి వైద్యం నిర్వహిస్తున్న టెక్నీషియన్లు నాగేష్, వాల్కే శ్రీను, నాగరాజు, శివ కోటేశ్వరరావు, వెంకటేష్, వికాస్ కుమార్, నకిలీ వైద్యుడు ఏ కోటేశ్వరరావు లపై ఎన్ ఎం సి, టీఎం పిఆర్ చట్టాల ప్రకారం క్రిమినల్ కేసులు నమోదు చేయనున్నట్లు కౌన్సిల్ బృందం తెలిపారు. కమిషన్ ద్వారా మిర్యాలగూడ వన్ టౌన్ పోలీసులకు ఫిర్యాదు చేయడంతో పాటు, ఆయా ఆస్పత్రులను సీజ్ చేసేందుకు జిల్లా కలెక్టర్ కు, జిల్లా వైద్యాధికారికి సిఫారసు చేయనున్నట్లు తెలిపారు. ఆరోపణలు రుజువైతే సంవత్సరం జైలు శిక్ష, 5 లక్షల జరిమానా విధించే అవకాశం ఉన్నట్లు తనిఖీ బృందం డాక్టర్లు తెలిపారు. ప్రజా ఆరోగ్య పరిరక్షణ దృష్ట్యా నకిలీ వైద్యులపై నిరంతర తనిఖీలు కొనసాగుతాయని, అర్హతకు మించి వైద్యం చేయటం, ఇంజక్షన్లు ఇవ్వడం, ఆపరేషన్లు నిర్వహించటం, లింగ నిర్ధారణ జరపటం, అక్రమ గర్భస్రావాలు చేసే వారిపై కఠిన చర్యలు తప్పవని డాక్టర్ నరేష్ కుమార్ హెచ్చరించారు. తనిఖీలకు సహకరించి పోలీసులతో రక్షణ కల్పించిన మిర్యాలగూడ డిఎస్పి కె రాజశేఖర్ రాజుకు, పోలీస్ అధికారుల బృందానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

**ఆసుపత్రులు మూసి పారిపోయిన ఆర్ఎంపీలు:-**
తెలంగాణ మెడికల్ కౌన్సిల్ బృందం ఆసుపత్రులపై తనిఖీలు నిర్వహిస్తున్నారని సమాచారం అందుకున్న కొందరు ఆర్ఎంపీలు, అర్హత లేని వైద్యం నిర్వహిస్తున్న మరికొన్ని ఆసుపత్రుల యజమాన్యాలు హడావుడిగా ఆసుపత్రులు మూసివేసి పలాయనంచిత్తగించినట్లు సమాచారం.
కాగా మరికొన్ని ఆసుపత్రులను తనిఖీలు చేసినట్లయితే మరింత అక్రమ బాగోతం బయటకు వచ్చేదని పట్టణ ప్రజలు చర్చించుకుంటున్నారు.

## సర్పంచ్ గిర్కటి నిరంజన్ గౌడ్ ను సన్మానించిన బిఆర్ఎస్ నాయకులు

చౌటుప్పల్, డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి )
స్థానిక సంస్థల ఎన్నికల్లో దండు మల్కాపురం సర్పంచ్ గా ఘన విజయం సాధించిన గిర్కటి నిరంజన్ గౌడ్ ను దేవలమ్మ నాగారం బిఆర్ఎస్ పార్టీ నాయకులు శనివారం మర్యాదపూర్వకంగా కలసి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బిఆరెస్ అభ్యర్థులకు సహాయ సహకారాలు అందించాలని సర్పంచ్ నిరంజన్ గౌడ్ వారు కోరారు. అనంతరం, సర్పంచ్ నిరంజన్ గౌడ్



బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులుగా దేవలమ్మ నాగారం వార్డు మెంబర్లుగా గెలుపొందిన వారిని తిరిగి సన్మానిస్తూ, వారిపై ప్రజల విశ్వాసం గలకలిక లాంటి విషయమని, గ్రామ ప్రజల సంకల్పం, ఆత్మీయతను ప్రతిబింబించే ఘట్టమని తెలిపారు ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు సుర్కంటి శ్రీనివాస్ రెడ్డి, డోనూరు జనార్ధన్ రెడ్డి, కొండ విజయ్ కుమార్ గౌడ్, పాక లక్ష్మణ్, డోనూరు కిరణ్ రెడ్డి,సాయిని శంకర్,కుశల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## నడవలేని కాళ్లకు చక్రాలపైనే ఆశ

### నన్ను నడిపించే బండి ఇప్పించండి
### మూడు చక్రాల బండి కోసం వికలాంగుడి కన్నీటి విజ్ఞప్తి

తుంగతుర్తి, డిసెంబర్ 20,(ప్రజా జ్యోతి):
రెండువేళ్ల కాళ్లపై నిలబడలేని శారీరక వికలాంగతతో బాధపడుతున్న ఓ నిరుపేద వ్యక్తి, మూడు చక్రాల బండి కోసం నాయకులు.. నాయకులు, అధికారుల తలుపులు తడుతూ కన్నీటితో వేడుకుంటున్నారు. మండల పరిధిలోని వెంపటి గ్రామానికి చెందిన



పుల్లూరు సురేష్ అంగవైకల్యంతో జన్మించి శారీరక వైకల్యం తో జీవిస్తున్నాడు. నడవలేని స్థితిలో ఉన్న చేతులతో మూడు చక్రాల సైకిల్ ను నడిపించగల సామర్థ్యం తనకు ఉందని చెబుతూ తనకు అనువైన మూడు చక్రాల బండి ఇవ్వాలని జిల్లా కలెక్టర్, స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ను కన్నీటితో వేడుకుంటున్నాడు. ఇంటి ముంగిటకే పరిమితమైన తన ప్రపంచం బయటకు రావాలంటే ఇతరుల సహాయం తప్పనిసరిగా మారిందని, ఆ పరిస్థితి తన ఆత్మ గౌరవాన్ని తీవ్రంగా గాయపరుస్తుందని ఆవేదన వ్యక్తం చేశాడు. సారు.. నాకు దానం కాదు.. నా చేతులకు పని నా జీవితానికి ఒక సార్థకత కావాలి అంటూ భావోద్వేగంగా విజ్ఞప్తి చేశాడు. ఇంట్లోనే బండిగా మారిన తన జీవితం బయట ప్రపంచాన్ని చూడలేకపోతుందని వాపోయాడు. ప్రభుత్వం వికలాంగుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రకటిస్తున్న, అవి తన గడప దాటడం లేదని ఆవేదన వ్యక్తం చేశాడు. మూడు చక్రాల సైకిల్ ను దయచేసి ఇప్పిస్తే తాను కూడా సమాజంలో ఒక మనిషిలా బతకగలనని కుటుంబానికి భారం కాకుండా నిలబడగలనని హృదయ విధానంగా విజ్ఞప్తి చేశాడు. సురేష్ ఆవేదన పై జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే మందుల సామెల్,అధికారులు నాయకులు స్పందించి మానవత్వంతో చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

## మాటూరులో కాంగ్రెస్ జోరు

### అప్పుడు ఒక్క ఓటుతో.. ఇప్పుడు 150 తో



ఆలేరు డిసెంబర్ 20 ప్రజా జ్యోతి
యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని మాటూరు గ్రామంలో కాంగ్రెస్ పార్టీ సర్పంచిగా అత్యధిక మెజార్టీతో గెలిపించాలన్నారు . గ్రామ సర్పంచిగా జనే సిద్ధులు రెండవసారి ఎన్నికయ్యారు. 2006 సంవత్సరంలో గ్రామంలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీచేసి త్రిముక పోటీలో ఒక్క ఓటుతో సర్పంచిగా బిఆర్ఎస్ గెలుపొందారు. స్థానిక సర్పంచ్ ఎన్నికలలో భాగంగా మూడో విడత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థి దడిగే సత్యనారాయణ పై 150 ఓట్ల మెజార్టీతో గెలుపొందారు. రెండుసార్లు గ్రామానికి సేవ చేయడానికి అవకాశం కల్పించినందుకు గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సహకారంతో నిధులు విడుదల చేపించి గ్రామ అభివృద్ధికి తోడ్పడుతానన్నారు.

## అమృత్ వాటర్ ట్యాంకు పనులు పరిశీలన

ఆలేరు డిసెంబర్ 20 ప్రజా జ్యోతి
అమృతు 2.0 వాటర్ ట్యాంకు పనులను ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల పనులను మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్ పరిశీలించారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా



ఆలేరు పట్టణ కేంద్రంలో సిడిఎంఏ ఆదేశాల మేరకు గ్రూప్ 2 ద్వారా మున్సిపల్ కమిషనర్ కమిషనర్ గ్రేడ్ 3 ఎంపికైన సాయి కృష్ణారెడ్డి ట్రైనింగ్ నిమిత్తం కొరకు వచ్చినవారికి పనుల పరిశీలన చేసి ఈ సందర్భంగా మాట్లాడుతూ అన్ని విభాగాల పనితీరు గురించి మేనేజర్ టౌన్ ప్లానింగ్ అధికారి మున్సిపల్ ఏఈ తో పరిశీలన పై అవగాహన కల్పించారు. అనంతరం వివిధ అభివృద్ధి పనులు అనగా బాదురుపేట లోని పెద్ద చెరువు సుందరీ కరణ పనుల గురించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు ఆఫీసర్ పవన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికి కృషి చేస్తా

### తేర్యాల గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి

ఆలేరు డిసెంబర్ 20 ప్రజా జ్యోతి:
గ్రామ అభివృద్ధికి స్థానిక ఎమ్మెల్యే సహకారంతో ప్రభుత్వం నుండి వచ్చే నిధులు



మంజూరు చేపిస్తూ అందరి సమక్షంలో అభివృద్ధి జరిగేలా చూస్తానని తెర్యాల గ్రామ సర్పంచ్ మంత్రి లతా స్వామి అన్నారు. శనివారం యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండలంలోని తెర్యాల గ్రామంలో వారు మాట్లాడుతూ గ్రామంలో మంచినీటి సమస్య రాకుండా చూసుకుంటాన న్నారు. గ్రామంలో మట్టి రోడ్లు ఉండకుండా చేస్తానన్నారు వీధిలైట్ల సమస్య పారిశుధ్య సమస్య రాకుండా చూసుకుంటానన్నారు. గ్రామ ఉపసర్పంచ్ వార్డు సభ్యులతో కలిసి అభివృద్ధికి సహకరిస్తానన్నారు. గ్రామ అభివృద్ధి కొరకే మీ ముందుకు వచ్చాను అన్నారు.

# నిండు జీవితానికి రెండు చుక్కలు

## చిన్నారులను అంగవైకల్యం నుంచి కాపాడుకుందాం

ధర్పల్లి :డిసెంబర్/ 20 (ప్రజా జ్యోతి) ఐదు సంవత్సరాల లోపు చిన్న పిల్లలందరికి ఈనెల 21వ తారీకున అనగా రేపు ఆదివారం పల్స్ పోలియో చుక్కలను తప్పనిసరిగా వేయించి వాళ్లను శాశ్వత అంగవైకల్యం నుంచి కాపాడుకుందాం. డిసెంబర్ 21 పోలియో దినం సందరరేగా అప్పుడే పుట్టిన బిడ్డనుండి ఐదు సంవత్సరముల లోపు చిన్నారులకు బూత్ స్థాయిలో పోలియో చుక్కలు వేస్తారు. ఆరోజు పలు కారణాల వల్ల పోలియో చుక్కలు వేసుకోలేకపోయినా పిల్లలకు తిరిగి ఈనెల 22,23 వా తేదీల్లో ఇంటింటికి వెళ్లి పోలియో బృందాలు పోలియో చుక్కలు వేసింది లేనిది పరిశీలిస్తారు.భారత దేశం పోలియో రహిత దేశం అయినప్పటికీ మళ్లీ పోలియో రాకుండా ఉండేందుకు తగు ముందు జాగ్రత్తల్ని తీసుకోవాలని రాష్ట్రాలకు కేంద్రం సూచించింది. అందరూ మర్చిపోకుండా చుక్కలు నేడు పుట్టిన పాప నుండి ఐదు సంవత్సరాల వరకు పిల్లల్ని పోలియో సెంటర్ తీసుకువెళ్లి వేయించాలని విజ్ఞప్తి చేస్తున్నారు.

# సిరికొండలో తెలంగాణ గణిత ప్రతిభ పరీక్ష ప్రతిభ చూపిన విద్యార్థులు



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 20 (ప్రజా జ్యోతి) తెలంగాణ మ్యాస్ ఫోరం సిరికొండ మండల శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిరికొండలో తెలంగాణ గణిత ప్రతిభ పరీక్షను నిర్వహించారు. ఈ పరీక్షలో మండలంలోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.ఈ పరీక్ష ఫలితాలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, సిరికొండకు చెందిన ఎం. సుదీప్తి మొదటి స్థానంలో నిలువగా, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల రావుట్లకు చెందిన బి. మణికంఠ రెండవ స్థానాన్ని సాధించారు. అలాగే జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల తాళ్ల రామడుగు కు చెందిన ఎన్. బిందుజ మూడవ స్థానంలో నిలిచారని మండల కన్వీనర్ సతీష్ గౌడ్ తెలిపారు.ఈ సందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ, విద్యార్థులలో గణితం పట్ల ఆసక్తి, మక్కువ పెంచడమే లక్ష్యంగా తెలంగాణ గణిత ఫోరం ప్రతి సంవత్సరం ఈ గణిత ప్రతిభ పరీక్షలను నిర్వహిస్తున్నదని చెప్పారు. విద్యార్థులలో దాగివున్న గణిత సామర్థ్యాలను వెలికి తీయడం, పోటీ తత్వాన్ని పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో వారు ఉన్నత స్థాయిలో ప్రతిభ కనబర్చేలా చేయడమే ఈ కార్యక్రమ ఉద్దేశ్యమన్నారు.మొదటి మూడు స్థానాలలో నిలిచిన విద్యార్థులు ఈ నెల 30వ తేదీన జిల్లా కేంద్రంలో నిర్వహించనున్న జిల్లాస్థాయి గణిత ప్రతిభ పరీక్షల్లో పాల్గొననున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందిస్తూ, జిల్లా స్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమం విజయవంతంగా నిర్వహించడంలో ఉపాధ్యాయులు, తెలంగాణ గణిత ఫోరం సభ్యులు ప్రత్యేక కృషి చేశారని నిర్వాహకులు తెలిపారు.

# సర్పంచ్ల ఎంపికపై గ్రామస్థుల్లో మిశ్రమ అభిప్రాయాలు



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 20 (ప్రజా జ్యోతి) రూరల్ గ్రామాలలో ఇటీవల ముగిసిన సర్పంచ్ ఎన్నికల్లో గెలిచిన అభ్యర్థుల పై గ్రామ ప్రజల్లో విభిన్న అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. కొందరు గ్రామాభివృద్ధి దిశగా సరైన ఎంపిక జరిగిందని భావిస్తూ, కొత్త సర్పంచ్ ల నాయకత్వంతో గ్రామానికి అవసరమైన మౌలిక సదుపాయాలు, సంక్షేమ పథకాలు సమర్థంగా అమలవుతాయని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. గ్రామ సమస్యలపై స్పందించే నాయకత్వం ఉంటేనే అభివృద్ధి సాధ్యమవుతుందని వారు అభిప్రాయపడ్డారు.అయితే మరో వర్గం మాత్రం ఈ ఎంపికపై పూర్తిస్థాయిలో సంతృప్తి వ్యక్తం చేయడం లేదు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుంటే వెంటనే మార్పు వస్తుందన్న నమ్మకం లేదని, ఎన్నికల హామీలు కార్యరూపం దాల్చాలంటే సమయం పట్టే అవకాశం ఉందని వారు పేర్కొన్నారు. గ్రామాలలో రోడ్లు, తాగునీరు, డ్రైనేజీ, ఉపాధి వంటి సమస్యలు పరిష్కారమైతేనే సర్పంచ్ పనితీరుపై నమ్మకం పెరుగుతుందని అన్నారు.ఇంకొంతమంది గ్రామస్థులు మాత్రం ఇప్పుడే తుది అభిప్రాయం చెప్పలేమని, సర్పంచ్ పదవీకాలం ప్రారంభమైన తర్వాత చేపట్టే పనులు, తీసుకునే నిర్ణయాల ఆధారంగానే తమ అభిప్రాయం వెల్లడిస్తామని తెలిపారు. ప్రజలందరినీ కలుపుకొని పాలన సాగిస్తేనే గ్రామంలో ఐక్యత, అభివృద్ధి సాధ్యమవుతుందని వారు సూచించారు. మొత్తంగా సర్పంచ్ లఎంపికపై గ్రామాలలో అనుకూల, ప్రతికూల, తటస్థ స్పందనలు వినిపిస్తున్నాయి. రాబోయే రోజుల్లో చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు, ప్రజా సమస్యల పరిష్కారంతోనే ప్రజల సంతృప్తి స్థాయి స్పష్టమవుతుందని గ్రామ పెద్దలు అభిప్రాయపడుతున్నారు.

# అనీమియా బాధితురాలికి సకాలంలో రక్తదానం

- రక్తదానంతో ఆదర్శంగా నిలుస్తున్న ప్రభుత్వ ఉపాధ్యాయుడు శ్రీనివాస్
- ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్, రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు



కామారెడ్డి ప్రతినిధి డిసెంబర్ 19. (ప్రజాజ్యోతి) కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో పద్మ (41) అనీమియా వ్యాధితో బాధపడుతుండడంతో కామారెడ్డి పట్టణానికి చెందిన లింగంపేట్ మండలం భవానిపేట్ జిల్లా పరిషత్ హై స్కూల్లో జీవశాస్త్ర ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తున్న కొండ శ్రీనివాస్ గౌడ్ ఎనిమిదవ సారి రక్తదానం చేసి ఆదర్శంగా నిలవడం జరిగిందని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ రక్తానికి ప్రత్యామ్నాయ మార్గాలు లేవని ఆపదలో ఉన్న వారికి సకాలంలో రక్తాన్ని అందజేయాల్సిన బాధ్యత సమాజంలో ఉన్న ప్రతి ఒక్కరి పైన ఉన్నదని అన్నారు.గతంలో గర్భిణీ స్త్రీల కోసం,డెంగ్యూ వ్యాధితో బాధపడుతున్న వారి కోసం రక్తదానం చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్న రక్తదాత శ్రీనివాస్ గౌడ్ కి అభినందనలు తెలియజేశారు.

# పరిశోధకుడి పరిశోధనా పత్ర ప్రదర్శన



సదాశివనగర్ డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) బెంగళూరులో నిర్వహిస్తున్న 76వ అఖిల భారత వాణిజ్య సదస్సులో సదాశివనగర్ మండలం మర్కల్ గ్రామానికి చెందిన అధ్యాపకుడు మరియు రీసెర్చ్ స్కాలర్ వరకాంతం బాల్ రెడ్డి తన పరిశోధనా ప్రతిభను ప్రదర్శించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ రాంబాబు మార్గదర్శకత్వంలో "కోవిడ్ఎ19 అనంతర డిజిటల్ వాణిజ్యంలో సైబర్ భద్రత మరియు డేటా పరిపాలనలో ఎదురయ్యే సవాళ్లు" అనే అంశంపై జాతీయ స్థాయి సెమినార్లో పరిశోధనా పత్రాన్ని విజయవంతంగా సమర్పించారు.డిజిటల్ వాణిజ్యంలో సైబర్ భద్రత, డేటా పరిపాలనలో ఎదురయ్యే సవాళ్లపై లోతైన విశ్లేషణను ఈ పరిశోధనా పత్రం అందించడం విశేషమని సదస్సులో పాల్గొన్న నిపుణులు ప్రశంసించారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు,మేధావులు, శ్రేయోభిలాషులు బాల్ రెడ్డిని అభినందిస్తూ, ఆయన మరిన్ని అకడమిక్ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# రామానుజన్ ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు మరింత గణితం పై పట్టు సాధించాలి

## ఎస్ఐ రామకృష్ణ














నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 20 (ప్రజా జ్యోతి) జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సిరికొండ మండలంలోని సత్యశోధక్ పాఠశాలలో శనివారం గణిత శాస్త్ర కార్యశాల (వర్క్ షాప్) చదరంగం పోటీలను సిరికొండ ఎస్సై జె రామకృష్ణ పాఠశాల కరస్పాండెంట్ ఆర్ నర్సయ్య తో కలిసి ప్రారంభించారు. గణిత శాస్త్రం విద్యార్థుల్లో ఆలోచనా విధానాన్ని క్రమబద్ధం చేసి సమస్యలను విశ్లేషించే సామర్థ్యాన్ని పెంపొందిస్తుందని,విద్యార్థుల విజ్ఞాన విజయానికి గణితమే ఆధారమని సిరికొండ సబ్ ఇన్స్పెక్టర్ జె. రామకృష్ణ తెలిపారు. గణితంపై నిరంతర సాధన ద్వారా విద్యార్థులు సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ దృష్టికోణం సంపాదించగలరని, ఇది ఆధునిక కాలంలోని అనేక రంగాల్లో ముందంజ వేయడానికి దోహదపడుతుందని అన్నారు.జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్యశోధక్ పాఠశాలలో నిర్వహిస్తున్న గణిత వారోత్సవాలలో భాగంగా గణితశాస్త్ర కార్యశాల (వర్క్ షాప్), చదరంగం పోటీలను సిరికొండ ఎస్ ఐ జె. రామకృష్ణ, కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య తో కలిసి ప్రారంభించడమైనది. విద్యార్థులు వినూత్న ఆలోచనలతో గణితానికి సంబదించిన వివిధ రకాల చార్టులు, నమూనాలు, ఫజిల్స్, ప్రాజెక్టులు మరియు గణిత సూత్రాలతో కూడిన రంగోలి లను తిలకించి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎస్ ఐ శ్రీ జె. రామకృష్ణ మాట్లాడుతూ విద్యార్థుల ప్రదర్శన అద్భుత గణిత ప్రతిభకు నిదర్శనంగా ఉందని, విద్యార్థులు రూపొందించిన గణిత చార్టులు, నమూనాలు వారి సృజనాత్మకతను ప్రతిబింబిచాయన్నారు. తరగతి గదిలో బోధించిన విషయాలను కేవలం వినడానికే పరిమితం కాకుండా, వాటిపై పూర్తి అవగాహన సంపాదించి, ఇతరులకు వివరించగల స్థాయిలో నేర్చుకోవాలని సూచించారు. అసాధారణ ప్రతిభతో క్లిష్టమైన గణిత సమస్యలకు పరిష్కారాలు చూపాలని, ప్రపంచ గణిత రంగాన్ని ప్రభావితం చేసిన రామానుజన్ను స్ఫూర్తిగా తీసుకొని విద్యార్థులు మరింత గణితంపై పట్టు సాధించాలని సూచించారు. గణిత శాస్త్రం కేవలం పాఠ్యాంశంగా కాకుండా సమస్యలను విశ్లేషించే సామర్థ్యాన్ని, తార్కిక ఆలోచనను పెంపొందించే శక్తివంతమైన సాధనమని పేర్కొన్నారు. గణితంపై అవగాహన పెరిగితే విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం పెరుగుతుందని, భవిష్యత్ వృత్తి అవకాశాలకు బలమైన పునాదిగా నిలుస్తుందని అన్నారు.విద్యార్థులకు చెస్, క్విజ్, చిత్రలేఖనం, పజిల్, ట్యాంగ్రామ్, చిత్రలేఖనం, ఉపన్యాసం వంటి పోటీలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

# మత్స్యకారులకు ప్రభుత్వ భరోసా

– ఉచిత చేప పిల్లల పంపిణీతో జీవనోపాధికి కొత్త ఆశలు – తహసిల్దార్ ఆర్ రవీందర్ రావు





నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 20 (ప్రజా జ్యోతి) సిరికొండ మండల కేంద్రంలో శనివారం ప్రభుత్వం చేపట్టిన మత్స్యాభివ ృద్ధి కార్యక్రమం మత్స్యకారుల్లో కొత్త ఆశలు నింపింది. మండలంలోని చెరువులు, కుంటలను పూర్తిస్థాయిలో వినియోగించుకొని మత్స్య సంపదను పెంపొందించాలనే లక్ష్యంతో చేప పిల్లలను ఉచితంగా పంపిణీ చేశారు. శనివారం ఈ కార్యక్రమాన్ని తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు ప్రారంభించి మత్స్యకారులకు చేప పిల్లలను అందజేశారు. గ్రామీణ ప్రాంతాల్లో మత్స్యకారుల జీవనోపాధిని మెరుగుపరచడమే ప్రధాన ఉద్దేశ్యంగా ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తోందని అధికారులు తెలిపారు. ముఖ్యంగా వర్షాకాలం తర్వాత చెరువులు నీటితో నిండిన ఈ సమయంలో చేప పిల్లలను విడుదల చేయడం ద్వారా అధిక దిగుబడి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. ఈ సందరరేగా తహసిల్దార్ ఆర్. రవీందర్ రావు మాట్లాడుతూ, మత్స్యకారులు సంప్రదాయ వ ృత్తికే పరిమితం కాకుండా ఆధునిక పద్ధతులతో చేపల పెంపకం చేపట్టాలని సూచించారు. ప్రభుత్వం మత్స్యకారులకు శిక్షణ, సాంకేతిక సహాయం, ఆర్థిక ప్రోత్సాహకాలు అందిస్తున్నదని తెలిపారు. ప్రతి గ్రామంలో ఉన్న నీటి వనరులను సద్వినియోగం చేసుకుంటే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ మరింత బలోపేతం అవుతుందన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు భారీగా చేప పిల్లలను పంపిణీ చేశారు. చీమన్పల్లి %--% 3,000, గడ్కోల్ %--% 6,300, హుస్సేన్నగర్ %--% 36,600, మైలారం %--% 12,300, ముషీర్నగర్ %--% 8,400, పాకాల %--% 13,800, పెద్ద వాల్గోట్ %--% 16,200, పోత్నూర్ %--% 23,400, తాళ్ల రామడ్గు %--% 73,800, కొండూర్ %--% 1,11,300, న్యావనంది %--% 2,63,400, రావుట్ల %--% 1,63,200, సిరికొండ %--% 2,50,500 చేప పిల్లలను పంపిణీ చేయడం జరిగింది. మొత్తం మండల వ్యాప్తంగా లక్షల సంఖ్యలో చేప పిల్లలను చెరువుల్లో విడిచారు. అధికారులు మాట్లాడుతూ, ఈ చేప పిల్లలు కొద్ది నెలల్లోనే మార్కెట్కు సరిపడే స్థాయికి పెరుగుతాయని, తద్వారా మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం లభిస్తుందని తెలిపారు. అలాగే చెరువుల పరిరక్షణ, నీటి కలుషితం నివారణపై కూడా మత్స్యకారులు ప్రత్యేక శ్రద్ధ వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్వో నాగేష్, ఫీల్డ్ ఆఫీసర్ నవీన్, పంచాయతీ కార్యదర్శి వినీల్తో పాటు మండలంలోని మత్స్యకారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఉచితంగా చేప పిల్లలను అందించడం తమకు ఎంతో ఉపశమనం కలిగించిందని, పెరుగుతున్న ఖర్చుల మధ్య ఈ పథకం తమకు ఆర్థికంగా బలాన్నిస్తోందని మత్స్యకారులు పేర్కొన్నారు. ప్రభుత్వం ఇలాగే మత్స్యకారుల సంక్షేమానికి ముందుకు రావాలని వారు ఆకాంక్షించారు. మొత్తంగా సిరికొండ మండలంలో చేపట్టిన ఈ ఉచిత చేప పిల్లల పంపిణీ కార్యక్రమం మత్స్యకారుల జీవితాల్లో ఆర్థిక భద్రతకు దారితీసే కీలక అడుగుగా నిలుస్తోందని ప్రజలు అభిప్రాయపడ్డారు.

# రామాలయ అభివృద్ధికి బచ్చు పురుషోత్తం సంకల్పం

- రామడ్గు గ్రామానికి రూ.20 లక్షల అభివృద్ధి హామీ - ప్రజాప్రతినిధులు, అధికారులకు ఘన సన్మానం



నిజామాబాద్ రూరల్: డిసెంబర్, 20 (ప్రజా జ్యోతి) సిరికొండ మండలం తాళ్ల రామడ్గు గ్రామంలోని శ్రీరామాలయ శాశ్వత చైర్మన్ బచ్చు పురుషోత్తం శనివారం గ్రామ ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజాసేవకులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాళ్ల రామడ్గు గ్రామ సర్పంచ్ బాకారం వరలక్ష్మి–సంతోష్, ఉపసర్పంచ్ పల్లికొండ నవీన్, వార్డు సభ్యులు, కుర్దుల్పేట్ గ్రామ సర్పంచ్ గాండ్ల నవనీత, ఉపసర్పంచ్ గాండ్ల సతీష్, ధూప్య తాండ సర్పంచ్ రామ్ చందర్, విద్యుత్ శాఖ ఏఈ శివ, కటక్ బ్యాంక్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా బచ్చు పురుషోత్తం మాట్లాడుతూ, తాళ్ల రామడ్గు గ్రామ అభివృద్ధి తన జీవిత లక్ష్యమని పేర్కొన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు శ్రీరామాలయాన్ని ఆధ్యాత్మికంగా, సౌకర్యాల పరంగా అభివృద్ధి చేయాలనే సంకల్పంతో తన వంతుగా రూ.20 లక్షలను గ్రామ అభివృద్ధికి ఖర్చు చేస్తానని ప్రకటించారు. రామాలయాన్ని గ్రామ ప్రజల సహకారంతో అన్ని విధాలుగా అభివృద్ధి పథంలో నడిపించాలని కోరారు.రామాలయ అభివృద్ధి బాధ్యత గ్రామ ప్రజలదేనని, ఆలయ నిర్వహణలో పారదర్శకతతో పాటు సమిష్టి భాగస్వామ్యం అవసరమని తెలిపారు. తాను సుమారు మూడు సంవత్సరాల వరకు ఈ బాధ్యతను సమర్థంగా నిర్వర్తించగలుగుతానని, ఆ తర్వాత తన ఆరోగ్య పరిస్థితి ఎలా ఉంటుందో తెలియదని భావోద్వేగంగా చెప్పారు. అందువల్ల భవిష్యత్తులో గ్రామ ప్రజలు, ఆలయ అభివృద్ధి కమిటీ కలిసి ఈ రామాలయాన్ని మరింత అభివృద్ధి దిశగా తీసుకెళ్లాలని విజ్ఞప్తి చేశారు. ప్రతి శనివారం అన్న సత్రం నిర్వహిస్తున్నారు దాతలు ముందుకొచ్చి వారి విరాళాలు ఇస్తుండగా కొన్నిసార్లు ఆలయ అభివృద్ధి కమిటీ ముందుకు వచ్చి అన్న ప్రసాదం భక్తులకు అందిస్తున్నారు అని అన్నారు.అలాగే సిరికొండ మండలంలోని 30 గ్రామ పంచాయతీల సర్పంచులు, ఉపసర్పంచులను రామాలయంలో ఘనంగా సన్మానించే కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఆయన వెల్లడించారు. ఈ కార్యక్రమం ద్వారా గ్రామాల మధ్య ఐక్యత, ఆధ్యాత్మిక భావనతో పాటు అభివృద్ధి దృక్పథం పెరుగుతుందని అన్నారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు మాట్లాడుతూ, రామాలయ అభివృద్ధికి బచ్చు పురుషోత్తం చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. గ్రామ అభివృద్ధి కోసం వ్యక్తిగతంగా ముందుకొచ్చి నిధులు ఖర్చు చేయడం అరుదైన విషయమని పేర్కొంటూ, ఆయనకు పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు.మొత్తంగా తాళ్ల రామడ్గు గ్రామంలో జరిగిన ఈ సన్మాన కార్యక్రమం ఆధ్యాత్మికతతో పాటు గ్రామాభివృద్ధికి దిశానిర్దేశం చేసిన కార్యక్రమంగా నిలిచిందని గ్రామస్తులు అభిప్రాయపడ్డారు.కార్యక్రమంలో రామాలయ అభివృద్ధి కమిటీ అధ్యక్షుడు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాకారం రవి, నక్క రాజేందర్, రాజేశ్వర్, నరేష్, కర్క భూపాల్, కమిటీ సభ్యులు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



# యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శిక్షణ

ఆర్మూర్,డిసెంబర్20(ప్రజాజ్యోతి) ఆర్మూర్ మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో, బేటి బచావో – బేటి పడావో కార్యక్రమంలో భాగంగా, మహిళా–శిశు–వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ ద్వారా ఆర్మూర్ ప్రాజెక్ట్ పరిధిలోని పిప్రి గ్రామం ప్రభుత్వ బాయ్స్ జూనియర్ కాలేజీలో యువ కిశోర బాలురకు లింగ సమానత్వంపై శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఐసిడిఎస్ సిడిపిఓభార్గవి హాజరై, సమాజంలో కొనసాగుతున్న లింగ వివక్షతపై మాట్లాడారు. బాలురు–బాలికల మధ్య సమానత్వం పాటించాల్సిన అవసరాన్ని వివరించి, భవిష్యత్లో బాలుర పాత్ర ఎంతో కీలకమని తెలిపారు.జిల్లా మిషన్ కోఆర్డినేటర్ సప్న మాట్లాడుతూ, బేటి బచావో – బేటి పడావో కార్యక్రమ లక్ష్యాలను వివరించి, లింగ వివక్షత నిర్మూలనకు యువత భాగస్వామ్యం అవసరమని పేర్కొన్నారు.ఎడ్యుకేషన్ ట్రైనర్ శిరీష సైకాలజిస్ట్ మాట్లాడుతూ, సమాజంలో జరుగుతున్న లింగ వివక్షత అంశాలను ఉదాహరణలతో వివరించి, యువ కిశోర బాలురలో లింగ సమానత్వంపై అవగాహన పెంపొందించాల్సిన అవసరాన్ని తెలియజేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో బాలురు–బాలికల మధ్య సమాన హక్కులు, గౌరవం, పరస్పర అవగాహన గురించి వివరించడంతో పాటు, మహిళలు మరియు బాలికలపై వివక్ష, హింసను నివారించడంలో బాలుర పాత్ర ఎంతో ముఖ్యమని తెలియజేశారు.అలాగే బాల్యవివాహాలు, బాలలపై దుర్వినియోగం వంటి సామాజిక సమస్యలపై చర్చించి, సమాజంలో సానుకూల మార్పు తీసుకురావడంలో యువత బాధ్యతను గుర్తు చేశారు. ఈ శిక్షణ ద్వారా యువ కిశోర బాలురలో సానుకూల దృక్పథం పెరిగి, లింగ సమానత్వాన్ని పాటించే సమాజ నిర్మాణానికి వారు తోడ్పడతారని నిర్వాహకులు తెలిపారు.ఈకార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ లెక్చరర్స్ విద్యార్థులు సిబ్బంది పుష్ప కవిత సౌమ్య ఐసిడిఎస్ సూపర్వైజర్ నలిని పాల్గొన్నారు.



# బిఆర్ఎస్ కు తిరుగులేదు



చిన్నకోడూరు,డిసెంబర్20, (ప్రజా జ్యోతి):- చిన్నకోడూరు మండలంలో గులాబీ పార్టీకి తిరుగులేదని ఆ పార్టీ మండల అధ్యక్షులు కాముని శ్రీనివాస్ స్పష్టం చేశారు. నూతనంగా ఎన్నికైన భారాస పార్టీ సర్పంచులు,ఉప సర్పంచులు, వార్డు సభ్యులకు శుభాకాంక్షలు తెలిపిన అనంతరం మాట్లాడుతూ మండల ప్రజలు ఎప్పటిలాగే బిఆర్ఎస్ పార్టీని విశ్వసించారన్నారు.అందుకు నిదర్శనం 28 గ్రామ పంచాయతీలకు గాను 27 గ్రామ పంచాయతీలలో మాజీ మంత్రి ఎమ్మెల్యే హరీష్ రావు బలపరిచిన అభ్యర్థులు విజయ ఢంకా మోగించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండు సంవత్సరాలైనా ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలును మరిచి రాష్ట్ర ప్రజలను మోసం చేస్తున్నారన్నారు. రెండు ఏండ్లుగా పెండింగ్ లో ఉన్న పనులను త్వరితగతిన పూర్తి చేసేందుకు గ్రామ పంచాయతీలకు నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రైతులు పంట సాగు చేసే సమయం వచ్చిందని రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విత్తనాలు, ఎరువులను అందుబాటులో ఉంచాలన్నారు.స్మార్ట్ ఫోన్ ల పట్ల రైతులకు అవగాహన ఉండదని అలాంటిది యాప్ పేరిట యూరియా అందిస్తామని చెప్పడం ఏంటంటూ ప్రశ్నించారు.గత పంట కాలంలో తీరుగా అన్నదాతలను గోస పెట్టకుండా ఎప్పటికప్పుడు యూరియాను అందుబాటులో ఉంచాలన్నారు.కార్యక్రమంలో సర్పంచ్ ఇట్టబోయిన శ్రీనివాస్ ,మాజీ సర్పంచ్ ఉమేష్ చంద్ర,పార్టీ నాయకులు సుధాకర్, రాజశేఖర్ రెడ్డి, ఆనంద్, అనిల్ తదితరులున్నారు.

# డ్రైనేజీ నీటితో మల్లన్న చెరువు మలినం

## దుర్వాసనతో భక్తులకు తీవ్ర ఇబ్బందులు





కొమురవెల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):-ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి ఆలయ సమీపంలో ఉన్న మల్లన్న చెరువులో డ్రైనేజీ నీరు కలవడంతో పూర్తిగా కలుషితమవుతోందని బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ ఆరోపించారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో సుమారు రూ.2 కోట్ల వ్యయంతో మల్లన్న చెరువును సుందరీకరణ చేయడంతో పాటు, తపాస్పల్లి రిజర్వాయర్ ద్వారా గోదావరి జలాలతో నింపడం జరిగిందని తెలిపారు. అయితే ఆలయ సమీపంలోని నివాసాల నుంచి వచ్చే డ్రైనేజీ నీరు చెరువులో కలవడం వల్ల తీవ్ర దుర్వాసన వెదజల్లుతుందని పేర్కొన్నారు.రానున్న మల్లన్న జాతర ఉత్సవాలు సమీపిస్తున్నప్పటికీ ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ అధికారులు ఈ సమస్యపై నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు. వెంటనే మల్లన్న చెరువును పరిశీలించి, శుద్ధమైన నీటిని భక్తులు మరియు ప్రజలకు అందుబాటులో ఉంచేలా ఆలయ అధికారులు, గ్రామ పంచాయతీ స్పందించి తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# విద్యుత్ షాక్‌తో రైతు మృతి








దౌల్తాబాద్ , డిసెంబర్ 20: ( ప్రజా జ్యోతి ) విద్యుత్ షాక్ తో రైతు మృతి చెందిన సంఘటన దౌల్తాబాద్ మండల కేంద్రంలో చోటుచేసుకుంది. శనివారం మండల కేంద్రానికి చెందిన ఎల్లం అనే రైతు విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు. స్థానికుల కథనం ప్రకారం ఎల్లయ్య (50) కౌలుకు తీసుకున్న వ్యవసాయ పొలానికి నీరు అందించేందుకు మోటార్ స్టాటర్ డబ్బాను తీస్తున్న సమయంలో అకస్మాత్తుగా విద్యుత్ సరఫరా జరిగి షాక్ తగిలింది. దీంతో తీవ్రంగా గాయపడిన ఎల్లం అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. ఈ ఘటనను గమనించిన పొలాల వద్ద ఉన్న రైతులు వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించారు. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు ఘటనా స్థలానికి చేరుకుని కన్నీటిపర్యంతమయ్యారు.ఎల్లయ్య మృతి వార్త గ్రామంలో తీవ్ర విషాదాన్ని నింపింది.సమాచారం అందుకున్న పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలన చేపట్టారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గజ్వేల్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.రైతు కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని స్థానికులు రైతు సంఘాల నేతలు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. వ్యవసాయ పనుల సమయంలో విద్యుత్ ప్రమాదాలపై రైతులు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచించారు.

# సత్యసాయి ప్రశాంతి నికేతనం కళాశాలలో ఆరో తరగతి నుంచి ప్రవేశాలు బాలికలకు ఉచిత విద్య



కొండపాక డిసెంబరు 20 (ప్రజా జ్యోతి):- కొండపాక శివారులోని సత్యసాయి ప్రశాంతి నికేతనం బాలికల కళాశాలలో ఈ సంవత్సరం నుంచి ఆరో తరగతి ప్రారంభిస్తున్నట్టు ప్రశాంతి నికేతనం చైర్ పర్సన్ పూర్ణిమ శంకర్ తెలిపారు. శనివారం ప్రశాంతి నికేతనం కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాటాడుతూ సత్యసాయి ప్రశాంతి నికేతనం గత పది సంవత్సరాల నుంచి బాలికలకు ఉచిత విద్యను అందిస్తుందని ఇప్పటివరకు 9వ తరగతి నుంచి డిగ్రీ పీజీ తరగతులు నిర్వహిస్తూ విద్యనందిస్తున్నామని వచ్చే విద్యా సంవత్సరం నుంచి ఆరో తరగతి ప్రారంభిస్తున్నట్లు అందుకోసం ఆరో తరగతిలో చేరే బాలికలు జనవరి 15 లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.గ్రామీణ ప్రాంతాల విద్యార్థులకు అన్ని సౌకర్యాలు కల్పించి సంస్కృతి సంప్రదాయాలు, విద్య తోపాటు కళలు, సంగీతం తదితర అంశాలను అందిస్తూ వారిలో ఆత్మస్థైర్యాన్ని నింపే విధంగా సద్గురు మధుసూదనానంద సాయి ఆధ్వర్యంలో యాజమాన్యం నిర్వహిస్తుందని తెలిపారు.

# ఉపాధిహామీ చట్టాన్ని నీరుగార్చే రామ్‌జీ బిల్లును ఉపసంహరించుకోవాలి

## బిల్లు ప్రతులు దగ్ధం చేసి సీపీఎం పార్టీ నిరసన



కొమురవెల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):-కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేసే విధంగా పార్లమెంట్‌లో జి–రామ్‌జీ ఉపాధి బిల్లును ప్రవేశపెట్టిందని, ఈ బిల్లు వ్యవసాయ కార్మికులు, గ్రామీణ పేదలకు తీవ్ర నష్టం కలిగిస్తుందని సీపీఎం కొమురవెల్లి మండల కమిటీ విమర్శించింది.ఈ బిల్లును తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో బిల్లు ప్రతులను దగ్ధం చేసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, మండల కార్యదర్శి తాడూరి రవీందర్ మాట్లాడుతూ—కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తన అంగబలంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేసి, దాని స్థానంలో జి–రామ్‌జీ ఉపాధి బిల్లును తీసుకురావడం దుర్మార్గమని అన్నారు.పాత చట్టంలో మహాత్మా గాంధీ పేరు మాత్రమే మార్చామని, 100 రోజుల పనిని 125 రోజులకు పెంచుతున్నామని ఎన్‌డీఏ పార్లమెంట్‌లో వాదించడం ప్రజలను మభ్యపెట్టడమేనని విమర్శించారు. కోట్లాది మంది గ్రామీణ వ్యవసాయ కార్మికులకు భరోసాగా ఉన్న ఉపాధి హామీ చట్టాన్ని రద్దు చేయాలనే ఆలోచనను బీజేపీ ప్రభుత్వం ఏళ్లుగా కొనసాగిస్తోందని, ఆ ఆలోచనకు తుది రూపమే జి–రామ్‌జీ బిల్లు అని అన్నారు.ఈ బిల్లు ద్వారా ఉపాధి హామీ చట్టాన్ని ఒక హక్కు చట్టం నుంచి కేవలం పథకం స్థాయికి తగ్గించారని, భవిష్యత్తులో గ్రామీణ పేదలకు పనిని హక్కుగా పొందే అవకాశం లేకుండా పోతుందని తెలిపారు. జి–రామ్‌జీ బిల్లులో 60 శాతం నిధులు కేంద్రం, 40 శాతం రాష్ట్రం భరించాలని పేర్కొనడం ద్వారా చట్టాన్ని నీరుగార్చుతున్నారని, దీని వల్ల పథకం అమలు కేంద్ర–రాష్ట్ర ప్రభుత్వాల దయాదాక్షిణ్యాలపై ఆధారపడే పరిస్థితి ఏర్పడుతుందని విమర్శించారు.పని ప్రదేశాల్లో యంత్రాల వినియోగంపై ఉన్న నిషేధాన్ని ఎత్తివేయడం కాంట్రాక్టర్లకు అనుకూలంగా ఉందని పేర్కొన్నారు. 2004లో వామపక్ష పార్టీల ఒత్తిడితో యూపీఏ ప్రభుత్వం గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని తీసుకువచ్చిందని గుర్తు చేస్తూ, ఈ చట్టాన్ని రద్దు చేయడం వల్ల కోట్లాది మంది పేదలకు తీవ్ర నష్టం వాటిల్లుతుందని హెచ్చరించారు. తక్షణమే జి–రామ్‌జీ ఉపాధి బిల్లును ఉపసంహరించుకుని, పాత గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కొనసాగించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు ఉల్లంపల్లి సాయిలు, నీల బిక్షపతి, ఆరుట్ల రవీందర్, తాడూరి నరేష్, తాడూరి ప్రశాంత్, మల్కాని కనకయ్య, ఎండీ గోరేమియా, తాడూరి ప్రవీణ్, తాడూరి భారత్‌కుమార్, నీల ప్రవీణ్, చింతల అజయ్ తదితరులు పాల్గొన్నారు.

# గురుకులాల్లో ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తుల ఆహ్వానం

## - జనవరి 21 వరకు గడువు - ప్రిన్సిపాల్ సవిత



కొండపాక డిసెంబరు 20 (ప్రజా జ్యోతి):- గురుకులాల్లో 2026 -27 విద్యా సంవత్సరానికి గాను 5 నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్ల భర్తీ కోసం ఆన్లైన్ లో దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు, జగదేవ్ పూర్ (కొండపాక) సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల ప్రిన్సిపాల్ సవిత తెలిపారు. శనివారం ఆమె మాట్లాడుతూ ప్రవేశాలకు ఆన్లైన్ లో దరఖాస్తులను ఈ నెల 11 నుంచే ప్రారంభించడం జరిగిందన్నారు. వచ్చే ఏడాది జనవరి 21వ తేదీ వరకు దరఖాస్తులకు గడువు ఉందని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, జనరల్ గురుకుల పాఠశాలల్లో 5 నుంచి 9వ తరగతి వరకు ప్రవేశాలు కల్పిస్తున్నారని తెలిపారు. 5వ తరగతికి నూతన విద్యార్థులు, ఆరు నుంచి తొమ్మిదో తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేయనున్నారని తెలిపారు. అర్హులైన వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆన్లైన్లోనే దరఖాస్తు చేయడం కోసం ప్రస్తుతం చదువుతున్న బోనా ఫైడ్, ఆధార్ కార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాలు తప్పనిసరని, విద్యార్థులు కావాల్సిన తరగతిని ఎంపిక చేసి ప్రవేశ పరీక్షకు దరఖాస్తు రుసుం రూ100 చెల్లించాలని తెలిపారు. అనంతరం ఆధార్, పుట్టిన తేదీ వివరాలతో ఆన్లైన్ లో లేదా మీ-సేవ కేంద్రాల్లో దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఒక్కో దరఖాస్తుకు ఒక్కో సెల్ ఫోన్ నంబరు మాత్రమే పనిచేస్తుందని, ఒకే ఇంట్లో ఇద్దరు విద్యార్థులకు దరఖాస్తు చేయాల్సి వస్తే వేర్వేరు ఫోన్ నంబర్లు తప్పనిసరని అన్నారు. ప్రవేశ పరీక్ష ఎంపిక చేసుకున్న పాఠశాలలో 2026 ఫిబ్రవరి 22 ఉంటుందని వివరించారు. ఒక విద్యార్థికి బదులు మరొకరి ఫొటో, ఇతర వివరాలను సమర్పిస్తే చట్టప్రకారం కేసులు నమోదు చేయడం జరుగుతోందని తెలిపారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్ పై రైతులకు అవగాహన



రాయపోల్ ,డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి):-యూరియా కోసం గతంలో మాదిరిగా ఫర్టిలైజర్ దుకాణాల ఎదుట గంటల తరబడి క్యూ లైన్లో వేచి ఉండకుండా ఇంట్లో ఉండి కూడా యూరియా బుకింగ్ యాప్ ద్వారా యూరియా తీసుకోవచ్చని రాయపోల్ మండల వ్యవసాయ అధికారి నరేష్ అన్నారు. శనివారం చిన్న మాసన్ పల్లి రైతు వేదికలో యూరియా బుకింగ్ యాప్ మీద రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూరైతులు ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ ను వారి ఫోన్ ప్లే స్టోర్ నుంచి డౌన్లోడ్ చేసుకుని,మొబైల్ నెంబర్ ద్వారా లాగిన్ అవ్వాలన్నారు. పట్టాదారు పాస్ బుక్ ఎంటర్ చేసి, రైతు వేసిన పంటను నమోదు చేసుకుని రైతు పండించిన పంటల మరియు ఎకరాల ప్రకారం యూరియా సంచులను బుక్ చేసుకోవచ్చన్నారు. ప్రతి రైతు ప్రస్తుతం అన్ని షాపుల్లో యూరియా బుక్ చేసుకొనే అవకాశం ' ఉంటుందన్నారు. పంటను నమోదు చేసిన తర్వాత మండలం ఎంచుకొని అ మండల పరిధిలోని షాపుల పేర్లతో సహా ఎన్ని యూరియా బ్యాగులు షాప్ లో అందుబాటులో ఉన్నాయో రైతులకు తెలుస్తుందన్నారు. అదే విధంగా డిజిటల్ సైన్ కానీ పార్ట్-బి ఉండి పంటలు పండించే రైతులు కూడా యూరియా కోసం బుక్ చేసుకునే అవకాశం ఉందన్నారు. అదే విధంగా ఈ ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ లో కౌలు రైతులు కూడా యూరియా బుక్ చేసుకునే అవకాశం ఉంటుందన్నారు. యూరియా బుకింగ్ లో రైతులకు ఏమైనా ఇబ్బందులు ఎదురు అయితే వ్యవసాయ విస్తరణ అధికారులను గానీ, డీలర్స్ గానీ సంప్రదించవచ్చు అన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు , ఫెర్టిలైజర్ డీలర్లు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విపత్తులపై అప్రమత్తతే ప్రధానం

# విపత్తుల పై ప్రజలకు అవగాహన కల్పించాలి

- ఈనెల 22 వ తేదీన విపత్తు నిర్వహణ

- మాక్ ఎక్సర్సైజ్ ను దూప్ సింగ్ తాండలో నిర్వహించాలి - జిల్లా అదనపు కలెక్టర్ నగేష్



మెదక్ (ప్రజాజ్యోతి) డిసెంబర్ 20 : ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్తుల సమయంలో ప్రాణ నష్టాలను నివారించవచ్చునని అదనపు కలెక్టర్ నగేష్ అన్నారు. శనివారం, అదనపు కలెక్టర్ ఛాంబర్ లో ప్రకృతి విపత్తుల నిర్వహణకు సంబంధించి మాక్ ఎక్సర్సైజ్ కార్యక్రమ నిర్వహణ, వైపరీత్యాల నివారణ నిర్వహణ చర్యలపై అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ జిల్లాలోని హవేలీ ఘనపూర్ మండలం దూప్ సింగ్ తండాలో ఈ నెల 22 న విపత్తుల నిర్వహణ మాక్ ఎక్సర్సైజ్ విజయవంతంగా నిర్వహించా లనీ అధికారుల ను ఆదేశించారు. ముందస్తు అప్రమత్తత ద్వారా విపత్కర సమయాల్లో ప్రాణ నష్టాలు నిర్వహించడంతో పాటు, ఆస్తి నష్టాలు తగ్గించగలుతామని చెప్పారు. వర్షపాతం, ప్రాజెక్టుల నీటిమట్టం, నీరు విడుదల, వంతెనలు, రోడ్ల స్థితి వంటి అంశాల పై పూర్తి సమాచారం ప్రజలకు చేరవేయాలని చెప్పారు. పారిశుధ్య నిర్వహణ, వైద్య సేవలు అనేవి వైపరీత్యాల సమయంలో అత్యంత కీలకమని అన్నారు.జిల్లాలో ఎస్డిఆర్ఎఫ్ బృందాలు, ఎన్డిఆర్ఎఫ్ బృందాలు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండాలన్నారు.ఈ కార్యక్రమంలో జెడ్పి సీఈఓ ఎల్లయ్య,డిఆర్ఓ భుజంగరావు ఆర్డీవో రమాదేవి , జిల్లా ఫైర్ ఆఫీసర్ వేణు, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు భద్రత సామాజిక బాధ్యతరోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి

- రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు

- 2026 పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షహాజరైన జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్, జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు



మెదక్( ప్రజాజ్యోతి ) డిసెంబర్ 20 : రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు-2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి కలెక్టర్ రాహుల్ రాజ్,జిల్లా ఎస్పీ శ్రీనివాసరావు లు హాజరయ్యారు.ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు.రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల పై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని ఆదేశించారు.నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు. రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు. అవగాహన సదస్సులు నిర్వహిస్తాం..జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్ జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు 9 సార్లు నిర్వహించామని,ఇంకా నిర్వహిస్తామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ మహేందర్, జిల్లా వైద్య ఆరోగ్య అధికారి శ్రీరామ్,ఆర్ టిసిడిపో మేనేజర్ . ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.

# మ్యాస్ నిత్య జీవితంలో ఉపయోగపడుతుంది

## - మండల ట్రెజరర్ రాజశేఖర్మండల స్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్

హవెలి ఘన్ పూర్ ( ప్రజాజ్యోతి) డిసెంబర్ 20: తెలంగాణ మ్యాస్ ఫోరం ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్ పరీక్షలు జడ్.పి.హెచ్.ఎస్ హవేలీ ఘన్పూర్ పాఠశాలలో శనివారం జరిగాయి. హవేలి ఘన్పూర్ మండలం మాథ్స్ ఫోరం అధ్యక్షులు జి. రాజశేఖర్ మాట్లాడుతూ,మాథ్స్ టాలెంట్ టెస్ట్ విద్యార్థుల్లో ఉన్న తార్కిక ఆలోచనలు వెలికితీస్తాయని, మాథ్స్ లో ముందున్న విద్యార్థులు అన్ని సబ్జెక్టుల ముందు ఉంటారని, ఇలాంటి కాంపిటేటివ్ ఎగ్జామ్స్ కాన్ఫిడెన్స్ పెంచుతాయని, డిస్ట్రిక్ట్ లెవెల్ కి సెలెక్ట్ అయినా విద్యార్థులకు అభినందనలు తెలిపారు. అదేవిధంగా మండల ట్రెజరర్ వై. రాజశేఖర్ మాట్లాడుతూ రామానుజన్ నెంబర్ 1729 గురించి చెబుతూ, ఉదయం లేచినప్పటి నుంచి సాయంత్రం పడుకునే వరకు మ్యాస్ నిత్య జీవితంలో ఉపయోగపడుతుంది అని తెలిపారు.మండల స్థాయి మాథ్స్ టాలెంట్ లో ప్రథమ స్థానంలో ఎల్. తేజస్విని జెడ్పిహెచ్ఎస్ హవేలీ ఘనపూర్, సిహెచ్ రవితేజ జెడ్పిహెచ్ఎస్ కుచనపల్లి, మూడో స్థానంలో నందకిషోర్ జెడ్పిహెచ్ఎస్ జడ్ పి హెచ్ ఎస్ కూచనపల్లి ఆంగ్ల మాధ్యమంలో, అదేవిధంగా ప్రథమ స్థానంలో ఏ సింధుజ, జడ్.పి.హెచ్. ఎస్ బూరుగుపల్లి, రెండవ స్థానంలో బి అర్చన జెడ్ పి హెచ్ ఎస్ సర్దన, మూడో స్థానంలో ఏ శ్రావణి జడ్పీహెచ్ఎస్ కూచనపల్లి తెలుగు మాధ్యమంలో, సాధించారు. ఈ 6 గురు విద్యార్థులు జిల్లాస్థాయి మాథ్స్ టాలెంట్ టెస్ట్ కు హాజరవుతారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు కె. రమేష్ ఎల్ దేవుల, శశికుమార్ మరియు వెంకటేష్ పాల్గొన్నారు.



# ఆల్విన్ కాలనీ డివిజన్‌లో విచ్చలవిడిగా అక్రమ నిర్మాణాలు

• అక్రమ నిర్మాణాలకు అండదండగా టౌన్ ప్లానింగ్ అధికారులు • మామూళ్ల మత్తులో మునిగి తేలుతున్న కిందిస్థాయి సిబ్బంది
• చర్యలు తీసుకోరు .... దృష్టికి తీసుకువెళ్తే సమాధానం చెప్పరు • చట్టాలను అమలు పరచడంలో టౌన్ ప్లానింగ్ అధికారులు విఫలం



**కూకట్ పల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గ పరిధిలోని సర్కిల్ 24 ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నా పట్టించుకునే నాథుడు లేడు. ఈ అక్రమ నిర్మాణాల విషయం తెలిసినా, ఇక్కడ టౌన్ ప్లానింగ్ అధికారులకు తమ వాటా తీసుకొని కూల్చివేతకు తమకు ఎలాంటి సంబంధం లేదన్నట్టుగా వ్యవహరిస్తున్నారు. ఎవరి వాటా ఎంత అని పంచుకోవడంలో చూపే శ్రద్ధ, అక్రమ నిర్మాణాలు నియంత్రణ చేయడంలో చూపడం లేదని, అందుకే టౌన్ ప్లానింగ్ అధికారులు కాలనీలో, బస్తీలలో బహుళ అంతస్తుల భవనాలు వెలుస్తున్న తమ వాటా తమకు ముట్టిందని జేబులు తడుముకుంటున్నారని, అందుకే ఆ నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోరని విమర్శలు వెలువెత్తుతున్నాయి. గత ప్రభుత్వంలో కూకట్ పల్లిలో అనుమతులు లేకుండా నిర్మిస్తున్న ఒక భవనం కూలి కార్మికులు చనిపోయినప్పటికీ టౌన్ ప్లానింగ్ సిబ్బంది ఇలాంటి అక్రమ భవన నిర్మాణాలపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడంతో టౌన్ ప్లానింగ్ సిబ్బంది విఫలమయ్యారని స్థానికులు గుసగుసలాడుకుంటున్నారు. గత ప్రభుత్వంలో అక్రమ నిర్మాణాలపై అనుమతులకు లోబడి నిర్మాణాలు చేస్తే సహించేది లేదంటూ ఒక పక్క చెబుతున్న అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు నిబంధనలు ఉన్న, అధికారుల నిర్లక్ష్యం ఫలితంగా ఆచరణ సాధ్యం కావడం లేదని తెలుస్తోంది. ప్రభుత్వ నిబంధనలు కేవలం అధికారులు, దళారులు జేబులు నింపుకోవడానికి పరిమితమవుతు న్నాయి తప్ప, ఏ విధంగా పనికి రాకుండా పోతున్నాయని స్థానికులు వాపోతున్నారు. టౌన్ ప్లానింగ్ అధికారులే అక్రమ నిర్మాణాలకు వెన్నుదన్నుగా నిలుస్తుండడంతో, నిర్మాణదారులకు ఓ వరంగా మారింది. అక్రమ నిర్మాణాలు అనుమతికి మించి అడ్డగోలుగా చేపడుతున్న బహుళ అంతస్తులు అధికారుల కండ్లకు ఎందుకు కానరావడం లేదని స్థానికులు ప్రశ్నిస్తున్నారు. అనుమతికి మించి నిర్మిస్తున్న నిర్మాణాలు కొన్ని అయితే స్టేట్ బ్యాంక్ లేకుండా నిర్మిస్తున్న నిర్మాణాలు మరికొన్ని ఉన్నాయి. ఆల్విన్ కాలనీ డివిజన్ పరిధిలోని ఆల్విన్ కాలనీ ఫేస్ వన్ ఫ్లాట్ నెంబర్ 47 4-32-238, ప్లాట్ నంబర్ 40 4ఊ32ఊ231లో జిహెచ్ఎంసి నుండి ఎలాంటి అనుమతులు లేకుండా భవనాన్ని నిర్మిస్తున్నారంటే అది ఎవరి అండదండలతో నిర్మిస్తున్నది సూచనయంగా మారింది. ఈ నిర్మాణాలన్నింటికీ టౌన్ ప్లానింగ్ అధికారులు వాటాలు అందుకుని చూసి చూడనట్లు వదిలేస్తున్నారా...? అంటే నిజమే అనిపిస్తుంది. ఇకనైనా కూకట్ పల్లి జిహెచ్ఎంసి టౌన్ ప్లానింగ్ అధికారులు అక్రమ నిర్మాణాలపై కఠిన చర్యలు తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు.

# హైదరాబాద్ స్టార్టప్ శ్రీ బయో యాస్తి పిక్స్‌కు జాతీయ గౌరవం

– ఎఫ్ఐసిసిఐ అగ్రి సిమెంట్ 2025లో "బెస్ట్ స్టార్ట్ అప్ ఇన్ అగ్రి బయాలజికల్ అవార్డు
– అవార్డును అందజేసిన కేంద్ర ప్రభుత్వ హార్టికల్చర్ కమిషనర్ డా. ప్రభాత్ కుమార్







**హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ శ్రీ బయో ఆసిటిక్స్ ప్రవేట్ లిమిటెడ్. కు ప్రతిష్ఠాత్మక జాతీయ అవార్డు ది బెస్ట్ ఆఫ్ ఇన్ అగ్రి బయాలజికల్ లభించింది. 7వ ఎఫ్ఐసిసిఐ అగ్రి సుమిత్ అండ్ అవార్డ్స్, 2025లో బెస్ట్ ఆటప్ ఇన్ అగ్రి బయోలాజికల్స్ విభాగంలో ఈ సంస్థ ప్రథమ బహుమతి సాధించింది.న్యూఢిల్లీ లోని ఫెడరేషన్ హౌస్లో నిర్వహించిన అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో, శ్రీ బయో అస్తిటిక్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు,మేనేజింగ్ డైరెక్టర్ డా. కేఆర్‌కే రెడ్డికి ఈ అవార్డును డా. ప్రభాత్ కుమార్, హార్టికల్చర్ కమిషనర్,వ్యవసాయ శాఖ, భారత ప్రభుత్వం,ప్రదానం చేశారు.ఈ సందర్భంగా నగరం లో శనివారం విడుదల చేసిన ప్రెస్ నోట్‌లో మిస్టర్ కేఆర్‌కే రెడ్డి మాట్లాడుతూ....ఈ అవార్డు శాస్త్ర ఆధారిత, మైక్రోబయోమ్ ఆధారిత వ్యవసాయానికి శ్రీ బయో చూపుతున్న నిబద్ధతకు గుర్తింపుగా,అలాగే భారతదేశ మట్టిని పునరుజ్జీవింపజేస్తూ రైతుల ఆర్థిక స్థితిని మెరుగుపరచాలనే తమ లక్ష్యానికి లభించిన గౌరవంగా అభివర్ణించారు.ఈ గుర్తింపు ద్వారా శ్రీ బయో యొక్క ప్రతిష్ఠాత్మక సాయిల్ ఫస్ట్ ఫర్ క్యాంపెయిన్ కు మరింత బలమైన మద్దతు లభించిందని తెలిపారు. ఈ గ్రాస్‌రూట్ ఉద్యమం ఇప్పటివరకు బహుళ రాష్ట్రాల్లో 250కు పైగా గ్రామాలకు చేరుకొని, రైతులకు మట్టిసార పునరుద్ధరణ,ప్రయోజనకరమైన మైక్రోబయోమ్స్ పునరుద్ధరణ,అలాగే సుస్థిర,రసాయన అవశేషాలు లేని వ్యవసాయ విధానాల వైపు మార్పులో అవగాహన కల్పిస్తోంది.శ్రీ బయో ఆస్థిటిక్స్ ప్రవేట్ లిమిటెడ్. యొక్క సాయిల్ ఫస్ట్యాంపెయిన్ సుస్థిర వ్యవసాయానికి పునాది అయిన మట్టి ఆరోగ్య పునరుద్ధరణపై దృష్టి సారించిన ప్రధాన కార్యక్రమంగా నిలిచింది.ఈ కార్యక్రమం ప్రస్తుతం వ్యవసాయ రంగంలో అత్యంత చర్చనీయాంశమైన ఉద్యమంగా గుర్తింపు పొందింది.అధునాతన పరిశోధన & అభివృద్ధి, దేశీయ బయో మాన్యుఫాక్చరింగ్, అలాగే విస్తృత రైతు భాగస్వామ్యం ద్వారా ఎస్ఆర్ఐబిఐఓ,శాస్త్రాన్ని క్షేత్ర స్థాయి అమలుతో అనుసంధానం చేస్తూ,ఆరోగ్యకరమైన మట్టే బలమైన వ్యవసాయానికి,జాతీయ ఆహార భద్రతకు పునాది అనే నమ్మకాన్ని మరింత బలపరుస్తోంది.

## అన్న ప్రసాద కార్యక్రమంలో పాల్గొన్న లాయిన్స్ క్లబ్ సభ్యులు



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** చందానగర్ హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం నిర్వహిస్తున్న అన్న ప్రసాద భోజన కార్యక్రమం 163 పూర్తి చేసుకుంది. 163వ శనివారం అన్నదాన కార్యక్రమంలో సుమారు 2600 వేల మందికి హోప్ పౌండేషన్ అన్నే అపర్ణా అన్నదానం చేశారు.హోప్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రతి శనివారం చేపడుతున్న అన్నదానం కార్యక్రమం పట్ల స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు.నిత్యం పనులు చేసుకుంటూ జీవనం గడిపే తమకు ప్రతి వారం ఉచిత భోజనం అందజేయడం పట్ల హోప్ ఫౌండేషన్ చైర్మెన్ కొండ విజయ్ కుమార్‌కు ప్రత్యేక దన్యవాదాలు తెలిపారు. చందానగర్ గంగారం లో పని చేస్తున్న ప్రతి ఒక్కరు భోజనం చేస్తున్నారని స్థానికులు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ సభ్యుల గాలి కృష్ణ, మధుసూధన్ రెడ్డి, మారం ప్రసాద్, విష్ణు,ప్రవీణ్ రెడి, అన్నె సందీప్,హోప్ ఫౌండేషన్ సభ్యులు శంకర్,షర్ఫుద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో మొక్కలు నాటిన బొబ్బ నవత రెడ్డి



**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి) :** గ్రీన్ ఇండియా ఛాలెంజ్‌లో భాగంగా చందనగర్‌లోని అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప భక్తులతో కలిసి మొక్కలు నాటిన మాజీ కార్పొరేటర్ నవత రెడ్డి, గురుస్వామి సత్యం, ప్రసాద్ స్వామి.నవతా రెడ్డి,ప్రసాద్ స్వామి మాట్లాడుతూ...మొక్కలు నాటే పవిత్ర కార్యక్రమంలో అయ్యప్ప స్వాములతో కలిసి పాల్గొనడం చాలా ఆనందంగా ఉంది అన్నారు. మొక్కలు నాటడం ప్రతీ ఒక్కరి బాధ్యతగా చేపట్టాలని మొక్కలు పెట్టడమే కాదు వాటిని రక్షించే బాధ్యత కూడా మన యువతరం మీద ఉంది అన్నారు.రేపటి తరాలకు మనం ఇచ్చే ఆస్థి మంచి వాతావరణం అని అన్నారు.ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన మాజీ రాజ్యసభ సభ్యులు జోగినపల్లి సంతోష్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమం లో గ్రీన్ ఇండియా ఛాలెంజ్ రాష్ట్ర కోర్డినేటర్ గర్రెపల్లి సతీష్,శ్రీకాంత్, మల్లారెడ్డి,సంగారెడ్డి,నగేష్ రెడ్డి,రాజు,సునీత, అనంత్ రెడ్డి అయ్యప్ప స్వాములు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.



# భాగ్యనగరంలో ఆకాశాన్నంటిన కళా సంబరం

– హైడ్.ఆర్ట్ 2025లో శంకర్ పామర్తి మహాత్మా, ఇలస్ట్రేటెడ్ పుస్తకావిష్కరణ
– బాపూజీ జీవన తత్వానికి చిత్ర రూపంలో నీరాజనం

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి) :** నగరంలో కళా వసంతం వికసించింది. భాగ్యనగరాన్ని అంతర్జాతీయ కళా కేంద్రంగా మారుస్తూ.. నార్సింగ్‌లోని నవనామి ఈయాన్ వేదికగా ప్రారంభమైన హైడ్.ఆర్ట్ 2025 మహా సాంస్కృతిక వేడుక రెండో రోజు అత్యంత ఉత్సాహంగా కొనసాగింది. మొదటి రోజు ఎంతో వేడుకగా జరిగిన ఈ ప్రదర్శన రెండో రోజున ఒక చారిత్రక ఘట్టా నికి వేదికైంది. ప్రఖ్యాత కార్టూనిస్ట్ శంకర్ పామర్తి రూపొందించిన మహాత్మా, ఇలస్ట్రేటెడ్ పుస్తకావిష్కరణ శనివారం ప్రధాన ఆకర్షణగా నిలిచింది.ఈ గ్రంథం బాపూజీ జీవన ప్రయాణాన్ని,ఆయనలోని ఆత్మను కొత్త తరానికి పరిచయం చేసే ఒక దృశ్య కావ్యంగా నిలిచింది. ఈ ప్రదర్శనలో ఏర్పాటు చేసిన మాస్టర్స్ ఆఫ్ ఇండియా గ్యాలరీలో ఎంఎఫ్ హుస్సేన్, ఎస్.హెచ్ రజా వంటి దిగ్గజాల కళాఖం డాలను వీక్షించేందుకు కళాభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చారు. 200 మందికి పైగా కళాకారుల సృజనాత్మకతతో ఈ వేదిక ఒక మినీ ఇండియాను తలపించింది. ఈ చిత్రాలు మహాత్మాగాంధీ ప్రయాణాన్ని ఆవిష్కరించాయి. ఆయన తత్వాన్ని కొత్త తరాలకు సులభంగా, ఆసక్తికరంగా చేరువ చేసేలా ఈ రచన ఉంది. ఈ పుస్తకంలో భావోద్వేగాలతో నిండిన పెన్-అండ్-ఇంక్ స్కెచ్‌లు, డ్రాయింగ్‌లు, విశిష్ట చిత్రణలు ఉన్నాయి. దండియాత్ర వంటి చారి త్రక సంఘటనలతో పాటు గాంధీజీ జీవితానికి కేంద్రా బిందువైన ఆశ, హాస్యం, బాధ, ఆనందం, శాంతి వంటి అంశాలను కళాత్మకంగా ప్రతిబింబిస్తుంది. ప్రత్యేకమైన కారికేచర్, ఇలస్ట్రేషన్ శైలితో శంకర్ పామర్తి విస్తృత గుర్తింపును పొందారు.యథార్థ లక్షణాలను స్వప్నాత్మక వక్రీకరణతో సూక్ష్మ హాస్యంతో వ్యక్తుల అంతర్మనసును వారి ఆత్మను ఆవిష్కరించడం ఆయన ప్రత్యేకత. గాంధీజీ 150వ జయంతి సందర్భంగా 2019లో గాంధీజీపై 150 కళాఖండాలను రూపొందించి ప్రదర్శించాలన్న దృష్టి ఈ రచనకు ప్రేరణగా నిలిచింది.ఈ సందర్భంగా శంకర్ పామర్తి మాట్లాడుతూ భారత స్వాతంత్ర్య పోరాటంలో మహాత్మా గాంధీ చేసిన అపార త్యాగాలకు ఇది నా వినమ్ర నివాళి అన్నారు. కళ ద్వారా గాంధీజీ జీవన తత్వాన్ని సజీవంగా నిలుపుతూ, యువతను మాత్రమే కాకుండా రాబోయే తరాలను కూడా ప్రేరేపించాలన్న లక్ష్యంతో రూపొందించానని చెప్పారు. ఈ కార్యక్రమంలో హైడ్.ఆర్ట్ క్యూరే టర్, షో డైరెక్టర్ అన్నపూర్ణ మడిపడిగ, హైడ్.ఆర్ట్ వ్యవస్థాపకుడు హసన్, నవనామి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ వ్యవస్థాపకుడు & మేనేజింగ్ డైరెక్టర్ వెంకట్ నవీన్ గద్దె, నవనామి ప్రాజెక్ట్స్ ప్రైవేట్ లిమిటెడ్ డైరెక్టర్ కృష్ణ కాంత్ కోటగిరి తదితరులు పాల్గొన్నారు.

## న్యూ బోయినపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషకాహార కిట్ల పంపిణీ



**బోయినపల్లి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** న్యూ బోయినపల్లి పెద్దతోకట్ట నేతాజీ నగర్‌లోని అంగన్వాడి కేంద్రంలో జేపీ యువసేన ఆధ్వర్యంలో శనివారం మూడు నుండి ఐదు సంవత్సరాల చిన్నారులకు పోషకాహార కిట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి కంటోన్మెంట్ బోర్డు మాజీ అధ్యక్షులు జంపన ప్రతాప్ ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులకు పోషకాహార కిట్లను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, చిన్నారుల ఆరోగ్యమే దేశ భవిష్యత్తు అని, వారికి అవసరమైన పౌష్టికాహారం అందించేందుకు దాతలు ముందుకు రావడం అభినందనీయమని అన్నారు. సహకరిస్తున్న దాతలకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పిల్లలకు బాదాం, పిస్తా, క్యాడ్‌బరీ చాక్లెట్లు, స్టేషనరీతో పాటు ఇతర అవసరమైన వస్తువులతో కూడిన పోషకాహార కిట్లను అందజేశామని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్ మంగతో పాటు స్థానికులు గోపీ, నాగేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

# మహిళలు చిన్నారుల రక్షణ కోసం డబ్ల్యూ & సీఎస్ డబ్ల్యూ




**శేరిలింగంపల్లి, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి):** మహిళలు చిన్నారుల భద్రతకు సైబరాబాద్ విమెన్ అండ్ చిల్డ్రన్ సేఫ్టీ వింగ్ డీసీపీ సృజన పర్యవేక్షణలో 13.12.2025 నుంచి 19.12.2025 వరకు అనేక చర్యలు చేపట్టారు.

యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ నిర్వహించిన ప్రత్యేక దాడుల్లో ఆరుగురు సెక్స్ వర్కర్లు,11మంది ట్రాన్స్‌జెండర్లను అదుపులోకి తీసుకున్నారు.2 పిటా కేసులు నమోదు చేశారు. ఆరుగురు బాధితులను పోలీసులు రక్షించారు. ఇద్దరు నిందితులను అరెస్టు చేశారు.షీ టీం బృందాలు ఈ వారం మొత్తం 137 డెకాయ్ ఆపరేషన్లు చేశారు.బహిరంగ ప్రదేశాల్లో అసభ్యకర ప్రవర్తనకు పాల్పడిన 66 మందిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేశారు. మహిళల నుండి అందిన 23 ఫిర్యాదులను స్వీకరించారు.ఫ్యామిలీ కౌన్సిలింగ్ సెంటర్స్ / సీడిఇడబ్ల్యూ కేంద్రాలు భార్యాభర్తల వివాదాల పరిష్కారంలో 22 కుటుంబాలను తిరిగి కలిపి వారి జీవితాల్లో కొత్త వెలుగులను నింపారు. సైబరాబాద్ పరిధిలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్,షీ టీం బృందాలు ఈ వారంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించగా మొత్తం 7229 మంది పాల్గొన్నారు. ముఖ్యంగా మానవ అక్రమ రవాణా, బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, బాల కార్మికులు, వేధింపులు, సామాజిక మాధ్యమాల్లో వేధింపులు, సైబర్ బెదిరింపులు, సైబర్ మోసాలు వంటి అంశాలపై అవగాహన కల్పించారు. మహిళల హెల్ప్‌లైన్ 181, చైల్డ్ హెల్ప్‌లైన్ 1098, డయల్ 100, నేరాలు 1930 వంటి సేవల ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు.

## మన ఆహారం - మన ఆరోగ్యం

– మిట్టకోడూరులో 'పోషణ ఆహారోత్సవం'



**పరిగి, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** మన ఆరోగ్యం మనం తీసుకునే పౌష్టికాహారంపైనే ఆధార పడి ఉంటుందని, ఆరోగ్యకరమైన మంచి జీవితానికి నాణ్యమైన ఆహారం ఎంతో ముఖ్యమని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి అన్నారు. శనివారం పరిగి మండలం మిట్టకోడూరు గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో తల్లిదండ్రుల-ఉపాధ్యాయుల సమావేశం ప్రధానోపాధ్యాయులు ఎండి. ఉస్మాన్ అలీ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా "పోషణ ఆహారోత్సవం" కార్యక్రమాన్ని నిర్వహించి, సమావేశానికి హాజరైన తల్లిదండ్రులతో పోషకాహారంపై అవగాహన చర్చలు జరిపారు. ఈ సమావేశంలో ప్రధానోపాధ్యాయులు మాట్లాడుతూ, స్థానికంగా తక్కువ ధరలలో లభించే పాలు, పెరుగు, ఆకుకూరలు, పండ్లు, చిరుధాన్యాలను విద్యార్థులకు పౌష్టికాహారంగా అందించాలని సూచించారు. ఇలా చేయడం ద్వారా విద్యార్థులు ఆరోగ్యవంతంగా ఎదుగుతారని తెలిపారు. కార్యక్రమంలో తల్లులు స్వయంగా తయారు చేసిన స్వీట్లను తీసుకొచ్చి అందరితో పంచుకున్నారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మన్ అనిత రాణి క్యారెట్‌తో తయారు చేసిన హల్వాను తీసుకొచ్చి అందరికీ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఏ. కృష్ణయ్య, ఎన్. నర్సింలు, రాజు, కవిత, వివిధ మహిళా సంఘాల అధ్యక్షులు, విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## అంత్యక్రియల కోసం ఆర్థిక సహాయం



**తాండూరు డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :** తాండూరు మండలం దస్తగిరి పేట్ గ్రామానికి చెందిన బుడగ జంగం కిష్టమ్మ అనారోగ్యంతో మృతి చెందారు. ఇట్టి విషయం తెలుసుకున్న తాండూరు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్( కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు) వడ్డే శ్రీనివాస్ తనవంతు సహాయంగా మృతురాలి అంత్యక్రియల కోసం రూ 3000 రూపాయల ఆర్థిక సహాయాన్ని మృతురాలి కుమారుడు వీరప్ప కు అందజేసినట్లు స్థానిక యువ నాయకుడు బోయిని అంబరీష్, బిజె బద్రి లు చెప్పారు. ఈ సందర్భంగ మాట్లాడుతూ ఆపత్కాలంలో ఉన్న కుటుంబాలను ఆదుకునేందుకు గాను మరి కొంతమంది ముందుకు రావలసిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వీరితో పాటు బిజె మొగులప్ప, వెంకట్, గణేష్, కుటుంబ సభ్యులు బంధువులు గ్రామస్తులు ఉన్నారు.

## దొంగ దెబ్బ కొట్టిన నిందితులను వదలొద్దు

– హైదరాబాదులోని ఆసుపత్రిలో పరామర్శించిన
– బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్
– తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి



**తాండూరు డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :** వికారాబాద్ జిల్లా కోట్‌పల్లి సర్పంచ్ భర్త సంగయ్య స్వామిని దొంగ దెబ్బ కొట్టిన నిందితులను ఎట్టి పరిస్థితులోను వదులొద్దని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్, తాండూరు మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డిలు జిల్లా ఎస్పీని కోరినట్లు చెప్పారు. గురువారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు అత్యాయత్నం చేయడంతో తీవ్ర గాయాలకు గురైన సర్పంచ్ బసమ్మ భర్త సంగయ్య స్వామి తీవ్ర గాయాలతో హైదరాబాదులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి జిల్లా అధ్యక్షుడు మెతుకు ఆనంద్ లు పరామర్శించి కుటుంబ సభ్యులకు భరోసా కల్పించారు. ఇక మీకు మేము అండగా ఉంటాం ఎలాంటి భయము ఆందోళన అవసరం లేదని జిల్లా ఎస్పీని కూడా సంప్రదించామని చెప్పారు. సంగయ్య స్వామి త్వరగా కోలుకొని ప్రజల మధ్య ప్రజా సేవలో పాల్గొనాలని ఆకాంక్షించినట్లు చెప్పారు.

## బీఆర్ఎస్ గెలుపు కాంగ్రెస్‌కు చెంపపెట్టు



**యాలాల్ డిసెంబర్ 20 ప్రజా జ్యోతి :** యాలాల మండలంలో ఇటీవల జరిగిన సర్పంచ్ ఎన్నికల్లో విజయ దుందుభి మోగించి బీఆర్ఎస్ జెండా రేప రేపలాడేలా చేసిన నూతన సర్పంచులు శనివారం తెలంగాణ భవన్‌లో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ను మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ నూతన సర్పంచ్లను అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. వచ్చే ఎంపీటీసీ జడ్పిటిసి ఎన్నికల్లో గులాబీ జెండా రేపరెపలాడడం ఖాయమన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు తీవ్రమైన కోపం ఉందన్నారు. ఇచ్చిన హామీలను నెరవేర్చక పోగా ప్రజలను రైతులను యువకులను మహిళలను తీవ్ర ఇబ్బందులకు ఈ ప్రభుత్వం గురిచేస్తుందన్నారు. రెండు సంవత్సరాల కాలంలోనే కాంగ్రెస్కు తీవ్ర వ్యతిరేకగా రావడం ఆ పార్టీ ప్రతిష్టతను దిగజార్చిందన్నారు. వచ్చే ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. దేవనూరు నూతన సర్పంచ్ రేణుక దేవి మర్యాదపూర్వకంగా కేటీఆర్ ను కలిసారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వాడు సభ్యులు సీనియర్ నాయకులు మెట్లీ ఆశన్న మంత్రి వెంకటయ్య కిరణ్ దేవనూరు టిఆర్ఎస్ కార్యకర్తలుతదితరులు పాల్గొన్నారు

## భారతీయ విద్యార్థుల కోసం బ్రిటిష్ కౌన్సిల్ 'స్కాలర్షిప్-26/27'



**హైదరాబాద్, డిసెంబర్ 20 (ప్రజా జ్యోతి) :** ప్రపంచం మొత్తం గుర్తింపు పొందిన అకాడమిక్ అవకాశాల ద్వారా భారతదేశం-యుకె మధ్య విద్యా, కల్చరల్ సంబంధాలను బలపరచడం కోసం యూకే లోని అంతర్జాతీయ సంస్థ బ్రిటిష్ కౌన్సిల్, యూకే గవర్నమెంట్ గ్రేట్ బ్రిటన్ క్యాంపెయిన్ పార్టనర్ షిప్‌తో గ్రేట్ స్కాలర్ షిప్ 2026-27ను ప్రకటించినట్లు బ్రిటిష్ కౌన్సిల్ ఎడ్యుకేషన్ ఇండియా డైరెక్టర్ రితికా చందా పారక్ ఎంబిఈ శనివారం నగరంలో విడుదల చేసిన ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ యుకెలో పోస్ట్ గ్రాడ్యుయేట్ స్టడీస్ కొనసాగించడానికి అకాడమిక్ విద్యలో నిరూపితమైన మంచి రికార్డు ఉన్న కష్టపడే భారతీయ విద్యార్థులకు స్కాలర్ షిప్ లు ఉపయోగ పడతాయని తెలిపారు. మొత్తం భారతీయ విద్యార్థులకు 12 పోస్ట్ గ్రాడ్యుయేట్ స్కాలర్షిప్ లు ఉన్నాయని, దీని ద్వారా బిజినెస్ మేనేజ్ మెంట్, ఫైనాన్స్ ఆర్ట్స్, డ్యాన్స్ లా, ఎస్టీఈఎం, హ్యూమానిటీస్ మొదలైన వాటితోసహా విభిన్న రంగాలలో అవకాశాలు దక్కుతాయని అన్నారు.

## ఘనంగా మూల నక్షత్ర పూజలు



జగిత్యాల అర్బన్, డిసెంబర్20,ప్రజా జ్యోతి జగిత్యాల పట్టణానికి సమీపంలోని నూకపెల్లి అర్బన్ కాలని సరస్వతి నగర్ లో కొలువై ఉన్న శ్రీ సరస్వతి దేవి ఆలయంలో ఘనంగా మూల నక్షత్ర పూజలు నిర్వహించారు ఉదయం అమ్మవారి మూల విరాట్ కి పూజలు జరిపి తదుపరి భక్తుల చే సరస్వతి హోమం నిర్వహించారు హోమము తదుపరి కోరిన కోరికలు తీర్చుతున్న చదువుల తల్లికి భక్తులు ముడుపులు కట్టుకున్నారు ఈ కార్యక్రమంల తరువాత వచ్చిన భక్తులకు తీర్థ ప్రసాద వితరణ చేశారు ఈ మూల నక్షత్రం సందర్భంగా ఆలయ కమిటీ వారిచే విచ్చేసినటువంటి భక్తులకు అన్నదానం చేశారు ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదాలు చూడలేక...రోడ్డుపై గుంతలు పూడ్చిన సర్పంచ్

కథలాపూర్, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి): కథలాపూర్ మండల కేంద్రంలోని సిరికొండ ప్రధాన రహదారిపై గుంతలు పడి ప్రయాణికులు ప్రమాదాల బారిన పడుతున్నారు. ప్రమాదాలను గమనించిన నూతన సర్పంచ్ ముదాం రవి



స్థానికులతో కలిసి శ్రమదానం చేశారు. తన సొంత ఖర్చులతో రోడ్డుపై ఉన్న గుంతలను సిమెంట్, కాంక్రీట్ తో స్వయంగా గుంతలను పూడ్చి మరమ్మతులు చేయించి అందరిని ఆశ్చర్యానికి గురి చేశారు. ప్రమాదాల నివారణకు సర్పంచ్ రవి చేపట్టిన సామాజిక సేవను స్థానికులు, గ్రామస్థులు అభినందించారు.

## వైభవంగా అయ్యప్ప సామూహిక పడిపూజ



కథలాపూర్, డిసెంబర్ 20 (ప్రజాజ్యోతి): కథలాపూర్ మండలకేంద్రంలో అయ్యప్ప సేవా సమితి ఆధ్వర్యంలో అయ్యప్ప సామూహిక మహా పడిపూజను వైభవంగా నిర్వహించారు. ఈ మహా పడిపూజకు కథలాపూర్ ఎస్ఐ నవీన్ కుమార్ దంపతులు హాజరై అయ్యప్ప, గణపతి, సుబ్రహ్మణ్యం స్వామికి ప్రత్యేక పూజలు చేసి అభిషేకాలు నిర్వహించారు. స్వామివారి 18 పడిమెట్లను పూలమాలతో అలంకరించి స్వాముల శరణు ఘోష మధ్య భజనలు చేస్తూ కీర్తనలు పాడుతూ పడిపూజ చేశారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం చేపట్టారు. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో మాలదారులు, భక్తులు గ్రామస్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## క్రీడల్లో గెలుపోటములు సహజం

-మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20,ప్రజాజ్యోతి జగిత్యాల పట్టణంలోని పట్టణ ఫొటో , వీడియోగ్రాఫర్స్ డిజిటల్ ఫోటో క్రియేషన్స్, వీడియో మిక్సింగ్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నీని మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్ ప్రారంభించారు.ఈ సందర్భంగా మాజీ మున్సిపల్ ఛైర్పర్సన్ మాట్లాడుతూ క్రీడల్లో గెలిచినా ఓడినా సమానమే అన్నారు.ఓటమి అనేది విజయానికి నాంది అన్నారు. ప్రతీ ఒక్కరూ స్నేహ బావాలను అలవర్చుకుంటూ క్రీడల్లో పాల్గొనాలన్నారు.ప్రతీ ఏటా ఇక్కడ క్రీడలను నిర్వహించడం






చాలా గొప్ప విషయం అన్నారు. ఐదు రోజుల పాటు నిర్వహిస్తున్న క్రీడలను అట్టహాసంగా పూర్తి చేయాలని సూచించారు.క్రీడల్లో గెలుపోటములు సహజమని, ఓడిపోయిన వారు నిరుత్సాహపడకుండా మళ్లీ గెలిచేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల పట్టణ ఫొటో , వీడియోగ్రాఫర్స్ డిజిటల్ ఫోటో క్రియేషన్స్, వీడియో మిక్సింగ్ అసోసియేషన్ అధ్యక్ష కార్యవర్గ, సభ్యులు పాల్గొన్నారు.

## గుంతలు పూడ్చిన సర్పంచ్

కథలాపూర్, డిసెంబర్ 20(ప్రజాజ్యోతి): రోడ్డుపై ఏర్పడ్డ గుంతలను పూడ్చేందుకు ముందుకురాని అధికారులకు చురకలు వేశారు. తాండ్రియాల ఎక్స్ రోడ్ నుండి గ్రామంలోకి వెళ్ళే రోడ్డుపై గుంతలు పడి వాహనదారులు పడుతున్న ఇబ్బందులను గమనించిన స్థానిక నూతన సర్పంచ్ జంగ శివాని రంజిత్ స్పందించి ట్రాక్టర్లతో మట్టిని పోయించి గుంతలను పూడ్చివేయించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి రోడ్డుకు మరమ్మతులు చేయించి ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరుతున్నారు. ప్రమాణస్వీకారానికి ముందే ప్రమాదాల నివారణకు చర్యకు చేపట్టిన సర్పంచి సామాజిక సేవలపై పలువురు హర్షం వ్యక్తం చేశారు. పంచాయతీ సిబ్బంది లక్ష్మణ్, రాజేందర్, దినేష్, మల్లేష్ తదితరులు ఉన్నారు.



## ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పార్టీ మారకపోతే తెలంగాణ భవన్ లో కేసీఆర్ అధ్యక్షతన జరిగే సమావేశానికి హాజరు కావాలి

-మాజీ జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20,ప్రజాజ్యోతి జగిత్యాల జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో శనివారం రోజున జిల్లా తొలి జడ్పీ ఛైర్పర్సన్ దావ వసంత సురేష్ బిఆర్ఎస్ నాయకులతో కలిసి మీడియా సమావేశంలో మాట్లాడుతూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు గాజెంగి నందయ్య పత్రిక విలేఖరుల సమావేశంలో వారు మాట్లాడిన మాటలు చూసి జనాలు నవ్వుకుంటున్నారు.జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదు బి ఆర్ యస్ పార్టీ లోనే ఉన్నాను అంటున్నారు. మీరేమో మా పార్టీ ఎమ్మెల్యే అంటున్నారు స్పీకర్ ఏమో ఆధారాలు లేవు అంటున్నారు.జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదు అంటూ రాజ్యాంగాన్ని ఖుని చేస్తున్నారు గాజంగి నందన్న జగిత్యాల బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గా ఉండి జగిత్యాల ఎమ్మెల్యే పార్టీకి రావడన్ని వ్యతిరేకించారు.ఈ రోజేమో పదవి రాగానే ఈ విధంగా చెప్తున్నారు.కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జీవన్ రెడ్డి అధికారం లో లేకున్నా పార్టీ కోసం కష్టపడ్డారు కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ మాట్లాడుతూ కేసీఆర్ జిల్లాకు మంజూరు చేసిన మెడికల్ కాలేజ్ 70% పనులు పూర్తయి మిగత 30%పనులు పూర్తి చేయాలనీ విద్యార్థులతో మాట్లాడటానికి వస్తే జగిత్యాల ఎమ్మెల్యే కోరుట్ల ఎమ్మెల్యేని ఉద్దేశించి జగిత్యాల ఎందుకు వచ్చావ్ అనడం హుందతానమా నందన్న జగిత్యాల మెడికల్ కాలేజీ జిల్లా ప్రజలందరిది. జగిత్యాల ఎమ్మెల్యే కాంగ్రెస్ లో చేరడం హుందతానమా ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్ళు మా పార్టీలోకి ఎందుకు వచ్చావ్ అని వ్యతిరేకస్తున్నారు బి ఆర్ యస్



పార్టీ కార్యకర్తలు నాయకులు కష్టపడి గెలిపిస్తే పార్టీ మారి పార్టీకి ద్రోహం చేశారు.ఒరిజినల్ కాంగ్రెస్ ను నియంతకు తాకట్టు పెట్టారు ఒరిజినల్ కాంగ్రెస్ వాళ్ళు గొడవ చేస్తున్నారు కాంగ్రెస్ నాయకులు స్పందించాలి పిరాయింపు ఎమ్మెల్యేకు సపోర్ట్ చేసే మీరు జిల్లా బి ఆర్ యస్ అధ్యక్షులు విద్యాసాగర్ రావు గురించి మాట్లాడేదా ఒక బహుజన బిడ్డ జడ్పీ చైర్మన్ అయి ప్రభుత్వం ఇచ్చిన కారులో పర్యటన చేస్తే చూసి ఓర్వలేనిట్ తనం అక్కసు వెళ్ళగక్కడం హుందా తనమా హుందాతనం అంటే జిల్లాకు చెందిన ఎమ్మెల్యే జిల్లా కేంద్రానికి వస్తే ఎందుకు వచ్చారని విమర్శించడమా చీమలు పెట్టిన పుట్టలో పాములు దూరడం ఉందా తనమా ఇప్పటికైనా డిసిసి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడాలని ప్రజాక్షేత్రంలో, మంత్రి సమక్షంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ అని బహిరంగ ప్రకటన చేసి డిసిసి తక్షణమే జీవన్ రెడ్డి నివాసం ఇందిరా భవానికి తీసుకువెళ్లి కండువా కప్పి సభ్యత్వం ఇచ్చి ఇందిరా భవనం నుండి విమర్శలు చేస్తే స్వాగతిస్తామని అన్నారు. కేసీఆర్ తన రాజకీయ జీవితం లో తొమ్మిది సార్లు ఎమ్మెల్యే గా గెలుపొందారు.తెలంగాణ రాష్ట్రంలో ఇప్పటి వరకు ఎవరు కూడా అన్నిసార్లు ఎమ్మెల్యే గా గెలుపొంద లేదు. కేసీఆర్ ఎమ్మెల్యే గా 9 సార్లు, ఎంపీ గా 5 సార్లు గెలిపొందారు. తన 40 సంవత్సరాల రాజకీయ జీవితంలో కెసిఆర్ రాష్ట్ర మంత్రిగా, డిప్యూటీ స్పీకర్గా, కేంద్ర మంత్రిగా, రెండుసార్లు ముఖ్యమంత్రిగా పనిచేశారు.

కేసీఆర్ రాజకీయ చరిత్ర ను విమర్శించే స్థాయి కాంగ్రెస్ నాయకులకు లేదు.సాక్షాత్తు పార్టీ అధినేత రాహుల్ గాంధీ ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం పాటుపడుతుంటే స్వర్గీయ రాజీవ్ గాంధీ ఆశయాలకు భిన్నంగా పిరాయింపులను పాల్పడిన ఎమ్మెల్యే ను విమర్శలు చేస్తే, కాంగ్రెస్ నాయకులు సమర్థించడాన్ని రాజీవ్ గాంధీ ఆశయాలకు తూట్లు పొడిచినట్లే సవాల్ చేస్తున్న జగిత్యాల ఎమ్మెల్యే పార్టీ మారలేదు అంటే హైదరాబాద్ తెలంగాణ భవన్ లో కేసీఆర్ అధ్యకతన జరిగే సమావేశానికి రాగలరు మేము మా కార్ లో తీసుకెళ్తాము మీ కార్ లో అయినా రాగలరు పార్టీ మారలేదు అంటే రావాలి అని అన్నారు. ఈ కార్యక్రమం లో వొల్లెం మల్లేశం, ఆయిల్నేని ఆనంద్ రావు, తుమ్మ గంగాధర్, ఆయిల్నేని వెంకటేశ్వర్ రావు,అనురాధ , మజాహిర్ రిజ్వాన్,మునుగోటి లక్ష్మణ్ రావు చింతల గంగాధర్, సాగర్ రావు, జూనైద్, ప్రణయ్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి టేబుల్ టెన్నిస్ పోటీలకు ఐపీఎస్ విద్యార్థులు.....

### విద్యార్థులను అభినందించిన పాఠశాల ఛైర్మన్ సంజీవ్ కుమార్

సుల్తానాబాద్, డిసెంబర్ 20(ప్రజా జ్యోతి): రాష్ట్రస్థాయి ఎస్ జి ఎఫ్ టేబుల్ టెన్నిస్ పోటీలకు



ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆఫ్ కరీంనగర్ ఆధ్వర్యంలో అక్టోబర్ నెలలో నిర్వహించిన ఉమ్మడి జిల్లా స్థాయి 14 సంవత్సరాల బాలబాలికల టేబుల్ టెన్నిస్ పోటీలలో సుల్తానాబాద్ పట్టణంలోని స్థానిక ఇండియన్ పబ్లిక్ పాఠశాల విద్యార్థులు ఈ వర్షిత,టి అభిజ్ఞ శ్రీ, ఎం సంప్రీత్ లు జిల్లా స్థాయిలో మంచి ప్రతిభ కనబరిచి ఈనెల 22 నుండి 24వ తేదీ వరకు హైదరాబాదు లో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.వీరి ఎంపిక పట్ల పాఠశాల ఛైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ హర్షం వ్యక్తం చేస్తూ క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని, చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని, క్రీడల వల్ల విద్యార్థులు బంగారు భవిష్యత్తును నిర్మించుకోవచ్చు అని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయులు సత్యనారాయణ, శివ, సతీష్, మమత విద్యార్థులు పాల్గొన్నారు.

## జగిత్యాల జిల్లా కేంద్రంలో వెల్ నెస్ సెంటర్ ఏర్పాటు చేయాలి

జగిత్యాల టౌన్, డిసెంబర్ 20,ప్రజాజ్యోతి ఉద్యోగ ఉపాధ్యాయ, జర్నలిస్ట్ కుటుంబాలకు వైద్య సేవలు అందించే వెల్ నెస్ హెల్త్ సెంటర్ ను జగిత్యాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేయాలని



జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కు పిఆర్టియు టిఎస్ జగిత్యాల జిల్లా శాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోయిని పెల్లి ఆనంద్ రావు యాల్ల అమర్నాథ్ రెడ్డి రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు కుంభాల శ్రీనివాసరెడ్డి వినతి పత్రం అందజేశారు. జనరల్ సర్జరీ కార్డియాలజీ నెఫ్రాలజీ పీడియాట్రిక్స్ న్యూరాలజీ డెర్మటాలజీ వంటి సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలను వెల్ నెస్ సెంటర్ లో అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.

## ఉజ్వల హైస్కూల్ లో తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయుల సమావేశం

### అధిక సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు





వేములవాడ, డిసెంబర్, 20:ప్రజాజ్యోతి. వేములవాడ పట్టణంలోని ఉజ్వల హై స్కూల్ లో ఈ రోజు ఉదయం 11. గంటలకు తల్లిదండ్రుల ఉపాధ్యాయుల సమావేశం జరిగింది ఈ సమావేశంలో పాఠశాల కరస్పాండెంట్ వి. అరుణాద్రి మాట్లాడుతూ పిల్లల చదువుల అభివృద్ధికి సహకారం అందించాలన్నారు. పిల్లలను సమయానికి ప్రార్థనలకు పంపాలి అని కోరారు. పిల్లల ప్రవర్తన మరియు క్రమశిక్షణ యందు నిరంతరం పర్యవేక్షించాలని కోరారు. పాఠశాల యందు రానున్న మహిళా దినోత్సవ రోజున తల్లిదండ్రుల కోరిక మేరకు పిల్లల తల్లిదండ్రులకు ఆటల పోటీలు నిర్వహిస్తామని అన్నారు. త్వరలో పాఠశాల యందు ఫుడ్ ఫెస్టివల్ కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. పాఠశాల డైరెక్టర్ పి. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తల్లిదండ్రులు పిల్లల చదువు యందు శ్రద్ధ వహించాలని అన్నారు. సెల్ ఫోన్ల కు పిల్లలను దూరంగా ఉంచాలని అన్నారు. పిల్లల చదువులో ఏ సమస్య ఉన్న తెలుపాలన్నారు. ఇట్టి సమావేశంలో అధిక సంఖ్యలో పాల్గొన్న తల్లిదండ్రులు వారి వారి అభిప్రాయాలను తెలుపుతూ సమాచార నైపుణ్యాలను పెంపొందించాలన్నారు. రీడింగ్ రైటింగ్ పై శ్రద్ధ వహించాలినీ అన్నారు. పిల్లల భౌతిక మరియు మానసిక అభివృద్ధికి తోడ్పాటును అందించాలని కోరారు ఇట్టి సమావేశ కార్యక్రమంలో తల్లిదండ్రులు మరియు పాఠశాల సిబ్బంది శ్రీధర్ చంద్ర. రజియా సుల్తానా. సంధ్య. మౌలిక. అలేఖ్య. రమ్య. సారిక. లావణ్య. జయంతి. శ్రావణి. స్వాతి. మమత. మరియు తదితరులు పాల్గొన్నారు

## గూడూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చీటీ సునీత-వెంకట నర్సింగరావు ను కేటీఆర్ ఘన సన్మానం

ముస్తాబాద్, డిసెంబర్ 20 ( ప్రజా జ్యోతి): రాజన్న సిరిసిల్ల జిల్లాలోని తెలంగాణ భవన్‌లో గూడూరు గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన చీటీ సునీత–వెంకట నర్సింగరావు ను మరియు పాలకవర్గ సభ్యులను ప్రియతమ నేత, మాజీ మంత్రి వర్యులు, స్థానిక శాసనసభ్యులు శ్రీ



కేటీఆర్ శుక్రవారం రోజున ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా గ్రామాభివృద్ధికి పాలకవర్గం అంకితభావంతో పనిచేయాలని ఆయన ఆకాంక్ష వ్యక్తం చేశారు.

## వృద్ధాప్య,వితంతు, వికలాంగుల పింఛెన్లు గ్రామంలో ఇవ్వాలి



వేములవాడ డిసెంబర్, 20:ప్రజాజ్యోతి. వేములవాడ రూరల్ మండలం లోని మర్రిపల్లి గ్రామం లో స్టేట్ బ్యాంకు శాఖ ద్వారా పించెనులు ఇచ్చేవారు గత దీపావళి పండగ నుండి పించెన్లు ఇవ్వడం లేదు కారణం ఏమియైనప్పటికి వృద్ధులు, వికలాంగులకు, పింఛెన్లు అందక వారు ఇబ్బంది పడుచున్నారు, మర్రిపల్లి గ్రామములో మరియు ప్రక్క గ్రామము ల పింఛెన్ దారుల కొరకు ఒక ప్రత్యేక సెంటర్ ఏర్పాటు చేయవలిందిగా కోరుచున్నారు. సంబందించిన అధికారులు వారి అసౌకర్యం గుర్తించి చర్యలు తీసుకోవాలి అని కోరుచున్నారు.

## ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో నూతన పాలకవర్గానికి సన్మానం



కొనరావుపేట: డిసెంబర్.20(ప్రజా జ్యోతి) కోనరావుపేట మండలం పల్లిమక్త గ్రామంలో నూతనంగా ఎన్నికైన గ్రామపంచాయతీ పాలకవర్గాన్ని ముదిరాజ్ సంఘం ఆధ్వర్యంలో శాలువాతో సన్మానించి పుష్పగుచ్చం అందజేసి అభినందనలు తెలిపారు ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి పాలకవర్గం సమిష్టిగా కృషి చేయాలని సభ్యుల సంక్షేమం కోసం ప్రజా ప్రతినిధులు పారదర్శకంగా పనిచేయాలని సూచించారు అలాగే సామాజిక సేవ కార్యక్రమాలు మరింత విస్తరించాలని ఆకాంక్షించారు సర్పంచ్ జిన్న అనుష అనిల్ కుమార్ మాట్లాడుతూ తమపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం శ్రమిస్తామని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ శ్రీనివాస్ వార్డు సభ్యులు ముదిరాజ్ సంఘం సభ్యులు యువత పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## వేములవాడ రాజన్న ఆలయం పాత టెండర్లకు మంగళం, 30వ తేదిన కొత్త వాటికి పిలుపు.

వేములవాడ, డిసెంబర్, 20:ప్రజాజ్యోతి, వేములవాడ రాజన్న ఆలయంలో పాత టెండర్లును రద్దు చేశారు. అభివృద్ధి పనులునేపథ్యంలో రాజన్న దర్శనంలను నిలిపివేశి. బీమన్న ఆలయంకు దర్శనంలు మార్చిన నేపథ్యంలో టెండర్లు రద్దు చేయాలని కాంట్రాక్టర్లు



విజ్ఞప్తి చేశారు. దీనితో కొబ్బరి ముక్కల సేకరణ, బెల్లం, పూజ సమగ్రీ, లాకర్ల నిర్వహణ తదితర టెండర్ల ను క్యాన్సిల్ చేశారు. బీమన్నా ఆలయంలో కొత్తదుకాణంలు ఏర్పాటు చేయుటకు వీలుగా ఈనెల 30తారీకున టెండర్లును పిలువనున్నారు.

## రోడ్డు భద్రత సామాజిక బాధ్యత

రోడ్డు భద్రత నియమాలు అందరూ పాటించాలి రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్

రాజన్న సిరిసిల్ల ప్రతినిధి డిసెంబర్ – 20 (ప్రజాజ్యోతి) రోడ్డు భద్రత సామాజిక బాధ్యత అని రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలు–2026 పై రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామ కృష్ణారావు, రవాణా, ఆర్ అండ్ బీ శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్, లా అండ్ ఆర్డర్ ఏడీజీ మహేష్ ఎం భగవత్, జాతీయ రహదారుల, ఆర్టీసీ, పోలీస్, వైద్య ఆరోగ్య శాఖా అధికారులతో కలిసి అన్ని జిల్లా కలెక్టర్లతో హైదరాబాద్ నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష సమావేశం శనివారం నిర్వహించగా, జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయం నుంచి ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు.

ఈ సందర్భంగా రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడారు. గతంలో రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేవారని, గత ఏడాది నుంచి మాసోత్సవాలు చేపడుతున్నామని తెలిపారు. రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 18 నుంచి 20 మంది మృతి చెందుతున్నారని వెల్లడించారు. గత ఏడాది 7,949 మంది రోడ్డు ప్రమాదాల్లో మృతి చెందారని తెలిపారు. జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలపై ఈ నెల ఆఖరులోగా జిల్లా స్థాయిలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం నిర్వహించాలని, కార్యక్రమం నిర్వహణ పై యాక్షన్ ప్లాన్ సిద్దం చేయాలని ఆదేశించారు.



నేషనల్ హై వే, ఆర్ అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా జిల్లాలోని బ్లాక్ స్పాట్లను గుర్తించాలని సూచించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. భద్రత మాసోత్సవాలపై విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ సీసీ, ఎన్ఎస్ఎస్, స్వచ్ఛంద సంస్థల సహకారం తీసుకోవాలని, నెల రోజులపాటు ట్రాఫిక్ వాలంటీర్లను నియమించాలని సూచించారు. అనంతరం వారిని అభినందిస్తూ సర్టిఫికెట్ అందించాలని పేర్కొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు దగ్గరలోని ఆసుపత్రిలో వైద్యం అందించాలని సుప్రీంకోర్ట్ ఆదేశాలు జారీ చేసిందని, రోడ్డు ప్రమాద బాధితుల వైద్యానికి కేంద్ర ప్రభుత్వం ఆర్థిక సహాయం అందిస్తుందని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలించిన వారికి పారితోషికం ఇస్తుందని చెప్పారు. రోడ్డు ప్రమాదాల నివారణ అందరి బాధ్యత అని స్పష్టం చేశారు.


డ్రైవర్లకు అవగాహన సదస్సులు నిర్వహిస్తాం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్

జాతీయ రహదారి భద్రత మాసోత్సవాల సందర్భంగా జిల్లాలోని రహదారి భద్రతపై అవగాహన సదస్సులు నిర్వహిస్తామని ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు. జిల్లాలోని ఆయా విద్య సంస్థల్లో విద్యార్థులకు వ్యాస రచన, డ్రాయింగ్ ఇతర పోటీలు చేపడుతామని పేర్కొన్నారు. స్కూల్ మేనేజ్మెంట్ సమావేశాల్లో ఈ అంశంపై చర్చిస్తామని వివరించారు. నేషనల్ హై వే, ఆర్అండ్ బీ, పీఆర్, పోలీస్, రవాణా శాఖా అధికారులు సంయుక్తంగా సర్వే నిర్వహించి, బ్లాక్ స్పాట్లు గుర్తిస్తామని, వాటి పరిష్కారానికి ప్రణాళిక ప్రకారం ముందుకు వెళ్తామని తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ లో ఏఎస్పీ చంద్రయ్య, జిల్లా రవాణా శాఖా అధికారి లక్ష్మణ్, జిల్లా రోడ్ సేఫ్టీ కమిటీ సభ్యుడు సంగీతం శ్రీనాథ్, పీఆర్ ఈఈ సుదర్శన్ రెడ్డి, ఆర్అండ్ బీ డీఈ శాంతయ్య, సిరిసిల్ల, వేములవాడ మున్సిపల్ కమిషనర్లు ఖదీర్ పాషా, అన్వేష్, జిల్లా వైద్యాధికారి రజిత, విద్య శాఖా అధికారులు, ట్రాఫిక్ పోలీస్ లు తదితరులు పాల్గొన్నారు.




## ధ్యానంతో మానసిక ప్రశాంతత:ఎం.మ్మె.ల్యే.శ్రీనివాస్.

వేములవాడ, డిసెంబర్ 20:ప్రజాజ్యోతి ధ్యానంతో మానసిక ప్రశాంతత లభిస్తుంది అని ఎంమ్మెల్యే ఆది శ్రీనివాస్ అన్నారు ప్రపంచ ధ్యానదినోత్సవ ము సందర్భంగా ఈనెల 21వ తే దిన HEARTFULLNESS సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించనున్న దాజీతో



ఆన్లైన్లో ధ్యానం చేయండి, కార్యక్రమం వాల్ పోస్టర్ ను ప్రభుత్వ విప్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ మాట్లాడుతూ ప్రతి ఒకరు ధ్యానం చేయడం అలవాటు చేసుకోవాలని సూచించారు. పిల్లలు డాక్టర్ నాగుమల్ల. శ్రీనివాస్, సురేందర్, శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు..




పాలేరు ఆర్.సి.డిసెంబర్20 ప్రజా జ్యోతి రాజకీయం అంటే కేవలం పదవులు. అధికార దర్పం మాత్రమే కాదు. అంతకు మించిన ఆత్మీయ అనుబంధమని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి నిరూపించారు. పార్టీ పటిష్టత కోసం కృషి చేస్తూ తన వెన్నంటి నడిచిన సీనియర్ కాంగ్రెస్ నాయకుడు యడవల్లి రామిరెడ్డి అకాల మరణం ఆయన్ని తీవ్రంగా కలచివేసింది. శనివారం పాలేరులో జరిగిన రామిరెడ్డి అంత్యక్రియల్లో మంత్రి పాల్గొన్న తీరు అక్కడున్న వేలాది మంది కళ్లను చెమర్చింది.అధికార హోదా మరచి.అంత్యక్రియల సందర్భంగా మంత్రి పొంగులేటి తన ప్రోటోకాల్‌ను పక్కన పెట్టారు. తన ప్రియతమ అనుచరుడికి కడసారి వీడ్కోలు పలుకుతూ మంత్రి స్వయంగా పాడే మోశారు. సాధారణ కార్యకర్తలు, ఇతర నాయకులతో కలిసి శ్మశాన వాటిక వరకు నడిచి తనపై ఉన్న అపారమైన గౌరవాన్ని, అభిమానాన్ని చాటుకున్నారు. ఒక రాష్ట్ర మంత్రి హోదాలో ఉండి కూడా, తన అనుచరుడి కోసం పాడే పట్టి.. కన్నీటి వీడ్కోలు పలకడాన్ని చూసి పాలేరు ప్రజలు భావోద్వేగానికి లోనయ్యారు.పాలేరు శోకసంద్రం.సీనియర్ నాయకుడు రామిరెడ్డి మృతితో పాలేరు గ్రామం మౌన రోదనతో నిండిపోయింది. వేలాదిగా తరలివచ్చిన జనవాహిని మధ్య అంత్యక్రియలు ముగిశాయి. "పార్టీ ఒక నిబద్ధత గల సీనియర్ నాయకుడిని కోల్పోయింది. నా రాజకీయ ప్రయాణంలో రామిరెడ్డి పాత్ర మరువలేనిది" అని మంత్రి ఆవేదన వ్యక్తం చేస్తూ ఆయన కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పాలేరు నియోజకవర్గ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సిపిఎం మాజీ నాయకునికి నివాళులర్పించిన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు పోతినేని సుదర్శన్



పాలేరు ఆర్.సి డిసెంబర్20 ప్రజా జ్యోతి సిపిఎం మాజీ మండల కార్యదర్శి, ఎస్ఎఫ్ఐ పాలేరు డివిజన్ మాజీ నాయకులు యడవల్లి రాంరెడ్డి ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందారు. శనివారం సిపిఎం రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు పోతినేని సుదర్శన్ రావు మండలంలోని పాలేరు గ్రామంలో మృతదేహాన్ని సందర్శించి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి నున్న నాగేశ్వరరావు, పాలేరు డివిజన్ కార్యదర్శి బండి రమేష్, మండల కార్యదర్శి తోటకూరి రాజశేఖర్, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు వై . విక్రమ్, మండల కమిటీ సభ్యులు యడవల్లి రమణారెడ్డి,శీలం గురుమూర్తి, బిక్కసాని గంగాధర్, నెల్లూరి వెంగళరావు, గోపి వెంకన్న, పందిరి వీరారెడ్డి,గన్యనాయక్, వెంకటయ్య, ఉపేందర్, చిట్టూరి వెంకన్న, వివిధ గ్రామాల చెందిన సిపిఎం నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొని నివాళులర్పించారు.

## శబరిమల కు బయలుదేరిన అయ్యప్పలు



గుండాల ప్రజా జ్యోతి. 20. ఇరుముడి కట్టుకొని శబరిమలకు అయ్యప్పలు బయలుదేరారు శనివారం మండల కేంద్రంలో నీ రామాలయంలో 41 రోజు లు మాల ధరించి దీక్ష చేసిన అయ్యప్పలు ఇరుముడి కట్టుకుని శబరిమలకు బయలుదేరి వెళ్లారు నటరాజ్ శర్మ గురు స్వామి ఆధ్వర్యంలో స్వాముల తో హోమం అయ్యప్పకు అభిషేకం నిర్వహించి పూజలు చేసిన అనంతరం స్వాములకు ఇరుముడి కట్టారు 41 రోజులపాటు కట్టిన దీక్షపూనిన అయ్యప్ప లకు ఘనంగా రామాలయంలో ఇరుముడి కట్టి పూజలు నిర్వహించిన అనంతరం మండల కేంద్రంలో నగర సంకీర్తన చేశారు ఈ కార్యక్రమంలో యాసారపు రవి సురేష్ గుండెబోయిన లక్ష్మీనారాయణ యాకయ్య మానాల ఉపేందర్ పిల్లి కృష్ణ నూకరాజు కలాం కార్తీక్ రమేష్ శ్రీను గోపాల్ సుధాకర్ వ్యాసారపు శ్యాం సన్నీ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# సిఎన్ఏపిఎస్ ఒలింపియాడ్స్ లో సత్తుపల్లి నారాయణ విద్యార్థుల జైత్రయాత్ర




సత్తుపల్లి డిసెంబర్20(ప్రజా జ్యోతి ) భారతదేశ వ్యాప్తంగా జరిగిన సి ఎన్ ఎ పి ఎస్-2025-26 ఫలితాల్లో సత్తుపల్లి నారాయణ విద్యార్థులు అద్భుత ప్రతిభతో ఆకట్టుకున్నారు. 6వ తరగతి నుండి 10 వ తరగతి వరకు నిర్వహించిన ఓ సిరీస్ లో భాగంగా నిర్వహించిన రీజనల్ ఒలింపియార్ ఇన్ మ్యాథమ్యాటిక్స్ (ఆర్.ఓ.యం) లో స్థానిక సత్తుపల్లి నారాయణ స్కూల్ విద్యార్థులు మొదటి 50 లోపు ర్యాంకు లలో కనకం జ్యోషిత్,(256039) 34వ ర్యాంకు, మహమ్మద్ హనీషా నజ్రీన్(256010) 42 వ ర్యాంక్,100 లోపు ర్యాంకు లలో పోవనశ్రీ (256027) 53 వ ర్యాంక్,మొత్తం మీద ముగ్గురు విద్యార్థులు 100లోపు స్థానం సాధించారు. ఈ విధంగా స్థానిక సత్తుపల్లి బ్రాంచ్ నుండి 142 మంది విద్యార్థులు పరీక్షకు హాజరవ్వగా వారిలో ముగ్గురు అత్యున్నత ర్యాంకులు సాధించటం ఎంతో గర్వకారణమని, నారాయణ పాఠశాల ప్రిన్సిపాల్ పేర్కొన్నారు. స్థానిక నారాయణ స్కూల్ నుండి రికార్డు స్థాయిలో ముగ్గురు విద్యార్థులు అర్హత సాధించారు. 'ఓ' సిరీస్ విభాగంలో మ్యాథ్స్ సబ్జెక్టుపై పరీక్ష నిర్వహించినట్లు తెలిపారు. ఈ ఫలితాల ద్వారా భారతదేశంలో నారాయణే నెం.1 అని మరోసారి నిరూపితమైందన్నారు. జాతీయ స్థాయిలో విద్యార్థుల నైపుణ్యాన్ని ప్రోత్సహించడానికి, ప్రతి సంవత్సరం సినాప్స్ ఒలింపియాడ్స్ నిర్వహించే ఎగ్జామ్స్ కు ఎంతో ప్రాముఖ్యత ఉందన్నారు. ఓ సిరీస్ విభాగంలో 3 పరీక్షలు, ఐ సిరీస్ విభాగంలో 5 పరీక్షలు నిర్వహిస్తారని తెలిపాడు.ఈ ఫలితాల ద్వారా సీయన్ ఏపీఎస్ చరిత్రలోనే నారాయణ ఓ సువర్ణాధ్యాయం లిఖించిందని చెప్పటంలో ఏ మాత్రం అతిశయోక్తి లేదని నారాయణ స్కూల్ ప్రిన్సిపాల్ యనమాల రామ్మూర్తి పేర్కొన్నారు. స్కూల్ స్థాయి పోటీపరీక్షల్లో విజయం కోసం ప్రత్యేకంగా సిఓ స్పార్క్, ఒలింపియాడ్, ఈ-టెక్నో, మెడిస్పార్క్ వంటి ప్రోగ్రామ్స్ శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ ప్రోగ్రామ్స్ కోసం ప్రత్యేకంగా అత్యున్నత స్థాయి మెటీరియల్స్ రూపొందించామన్నారు. ఇలాంటి అద్భుత ఫలితాలు సాధించిన విద్యార్థినీ, విద్యార్థులను, ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులను, విజయాలకై పాటుపడుతున్న అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బందిని ఏజీయం రాంకీ , ప్రిన్సిపాల్ యనమల రామ్మూర్తి ఈ సందర్భంగా ప్రత్యేకంగా అభినందించారు.

## యస్ బిఐటిలో ఘనంగా మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలు







ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ప్రతి రంగంలో, వ్యాపారంలో కీలకంగా నిలిచేది మేనేజ్మెంట్ విభాగమేనని యస్.బి.ఐ.టి. కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. శనివారం కళాశాల ఆవరణలో నిర్వహించిన మేనేజ్మెంట్ విద్యార్థుల స్వాగత వేడుకలకు ముఖ్య అతిధిగా పాల్గొన్న కృష్ణ విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఆర్థిక వ్యవహారాలపై ప్రణాళిక లేకపోవటం వల్ల ఎందరో ఉద్యోగస్తులు కూడా ఆర్థిక పరమైన ఇబ్బందులు ఎదుర్కొంటునట్లు అభిప్రాయపడ్డారు. మేనేజ్మెంట్ విద్యార్థులుగా ఆర్థిక సంబంధమైన వ్యవహారాలపై నిర్దిష్ట వైకరి కలిగి ఉండాలని సూచించారు.ఇంజనీరింగ్ వంటి టెక్నికల్ విద్యతో పాటు మేనేజ్మెంట్ కోర్సులకు కూడా డిమాండ్ ఉందని, అకౌంట్స్, హెచ్. ఆర్., మార్కెటింగ్, ఫైనాన్స్ రంగాలలో విపరీతమైన అవకాశాలు ఉన్నాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా॥ జి. ధాత్రి తెలిపారు. ఉద్యోగ అవకాశాలతో పాటు బ్యాంకింగ్ మరియు వ్యాపార రంగాలలో సైతం మేనేజ్మెంట్ విద్యార్థుల కొరత ఉందని, సరైన ప్రణాళిక కలిగి ఉంటే అవకాశాలు వాటంతట అవే దరిచేరతాయని కళాశాల వైస్ చైర్మన్ కె. శ్రీచైతన్య సూచించారు.తమ కళాశాలలో మేనేజ్మెంట్ కోర్సులకు ప్రత్యేక కార్యచరణ రూపొందించామని, కమ్యూనికేషన్ స్కిల్స్ మరియు సాఫ్ట్ స్కిల్స్ పై ప్రత్యేక శిక్షణను ఇస్తూ టీమ్ లీడర్స్ గా ఎదిగేందుకు తర్ఫీదును ఇస్తునట్లు కళాశాల ప్రిన్సిపల్ డా జి. రాజ్ కుమార్ తెలిపారు. ఇప్పటికే తమ కళాశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులు యూనివర్సిటి స్థాయిలో గోల్డ్ మెడల్ సాధించారని వారు గుర్తు చేసారు. తదనంతరం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలలో విద్యార్థులు నృత్యాలతో నూతన విద్యార్థులను ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో యమ్.బి.ఏ. విభాగ అధిపతి డా పి.రామకృష్ణ, కళాశాల అకాడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్,గంధం శ్రీనివాసరావు, డా ఎ.వి.వి. శివ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ స్థాయి పోటీలకు విద్యార్థులను సన్నద్ధం చేయాలి

- రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, చేనేత జౌళి శాఖ మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు
- జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని ప్రారంభించిన మంత్రి తుమ్మల, జిల్లా కలెక్టర్




ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి స్థానిక ప్రపంచ స్థాయి పోటీలకు మన విద్యార్థులను సన్నద్ధం చేయాలని రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి, సహకార, మార్కెటింగ్ శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వర రావు తెలిపారు.మంత్రి తుమ్మల నాగేశ్వర రావు శనివారం ఖమ్మం నగరం బల్లేపల్లి లోని ఎస్.ఎఫ్.ఎస్. స్కూల్లో జిల్లా స్థాయి ఇన్ స్పైర్ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి తో కలిసి ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు మాట్లాడుతూ* 900 ఎగ్జిబిట్స్ జిల్లా స్థాయి వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కు రావడం మన పిల్లల సృజనాత్మకతకు నిదర్శనమని, ఇది చాలా సంతోషకరమని అన్నారు. విజ్ఞాన ప్రదర్శనల వల్ల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు లభిస్తుందని అన్నారు.గ్రామీణ ప్రాంతంలో తల్లిదండ్రులు పడిన కష్టాలను చూసి కొంత మంది ఆడపిల్లలు ఆలోచించి వ్యవసాయ పనులను ఒకే యంత్రం చేసేలా తయారు చేశారని తెలిపారు. సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారం కోసం విజ్ఞానాన్ని వినియోగిస్తూ చిన్న, చిన్న యంత్రాలను విద్యార్థులు తయారు చేయడం మంచి పరిణామం అని అన్నారు.దేశ మాజీ రాష్ట్రపతి మహనీయులు అబ్దుల్ కలాం చిన్నతనంలో సరిగ్గా ఆహారం లేకపోయినా బాగా చదువుకొని దేశ అత్యున్నత స్థాయికి చేరుకున్నారని, అబ్దుల్ కలాం సూచించిన విధంగా పిల్లలు గొప్ప గొప్ప ఆలోచనలు చేయాలని, కలలు కనండి, వాటిని సాకారం చేసుకోవాలని మంత్రి సూచించారు.ఖమ్మం జిల్లా విద్యారంగంలో భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరుకోవాలని అన్నారు. విద్య లేకపోతే ఎటువంటి అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు చేసిన ఉపయోగం ఉండదని, మన పిల్లలకు ఇచ్చే గొప్ప ఆస్తి విద్య మాత్రమేనని అన్నారు.విద్యా ప్రమాణాలు పెరగడానికి ఉపాధ్యాయులకు కూడా అవసరమైన శిక్షణ ఎప్పటికప్పుడు అందించాలని, ప్రపంచంలో జరుగుతున్న మార్పులకు అనుగుణంగా ఎప్పటికప్పుడు విద్యా బోధనలో మార్పులు చేసుకుంటూ విద్యార్థులను ప్రపంచ స్థాయి పోటీలకు సన్నద్ధం చేయాలని మంత్రి తెలిపారు. విద్యా వ్యవస్థలో ఎటువంటి అవసరం ఉన్న వెంటనే విద్యాశాఖ అధికారులు కలెక్టర్ ను సంప్రదించాలని అన్నారు.జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి మాట్లాడుతూఎస్.ఎఫ్.ఎస్. పాఠశాలలో నిర్వహిస్తున్న జిల్లాస్థాయి ఇన్ స్పైర్ వైజ్ఞానిక ఎగ్జిబిషన్ కార్యక్రమానికి 900 పైగా ఎగ్జిబిట్స్ రావడం చాలా సంతోషంగా ఉందని అన్నారు.పిల్లలో సైంటిఫిక్ టెంపర్ పెంపు కోసం ఇటువంటి వైజ్ఞానిక ఎగ్జిబిషన్స్ ఉపయోగపడ్తాయని అన్నారు.సమాజంలో ఉన్న సమస్యల పరిష్కారానికి మన చదువు ఏ విధంగా ఉపయోగ పడుతుందో ఆలోచించాలని, పాఠశాలలో చదివిన పరిజ్ఞానం ప్రాక్టికల్ గా ఎక్కడ ఎలా వాడాలి అనే అంశాన్ని విద్యార్థులు లోతుగా ఆలోచించాలని, అప్పుడే చదువు మనకు బాగా ఉపయోగపడుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ పర్యటనలో మంత్రి వెంట రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, డిఈవో చైతన్య జైని, ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతరావు,కార్పోరేటర్లు మల్లీదు వెంకటేశ్వర్లు,కమర్తపు మురళీ,అధికారులు,ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలి

- జిల్లా కలెక్టర్ జితేష్ పాటిల్




కొత్తగూడెం కలెక్టరేట్, డిసెంబర్ 20, ప్రజా జ్యోతి జిల్లా పర్యాటక రంగం అభివృద్ధిలో సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు భాగస్వాములు కావాలని , జిల్లాలో పర్యాటక రంగం అభివృద్ధి, వివిధ అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు విస్తృతంగా చేరవేసే బాధ్యతను సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు స్వీకరించి, యువతలో చైతన్యం కలిగించే విధంగా భాగస్వాములుగా వ్యవహరించాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు.శనివారం ఐడీఓసీ కార్యాలయం లోని కలెక్టర్ ఛాంబర్‌లో జిల్లా పర్యాటక రంగ అభివృద్ధి, ముక్కోటి సందర్భంగా నిర్వహించనున్న ఏరు రివర్ ఫెస్టివల్ను విజయవంతం చేయడానికి చేపట్టవలసిన చర్యలపై ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రకృతి సౌందర్యం, ఆధ్యాత్మికత, గిరిజన సంస్కృతి సమ్మేళనంగా ఉన్న జిల్లాగా గుర్తింపు పొందిందని అన్నారు. జిల్లాలోని పగిడేరు వేడి నీళ్లు, గోదావరి నది పరివాహక ప్రాంతాలు, కనిగిరి గుట్టలు, కిన్నెరసాని అడవీ ప్రాంతాలు వంటి అనేక విశిష్టమైన పర్యాటక కేంద్రాలు ఉన్నాయని తెలిపారు. ఈ ప్రాంతాలను రాష్ట్ర, జాతీయ స్థాయిలో పర్యాటక పటంలో స్థిరపరచడానికి విస్తృత స్థాయి ప్రచారం అత్యవసరమని అన్నారు.పర్యాటక రంగ అభివృద్ధి ద్వారా స్థానిక ఆర్థిక వ్యవస్థకు బలాన్ని చేకూర్చవచ్చని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు. పర్యాటకుల రాక పెరిగితే హోటళ్లు, రవాణా, హస్తకళలు, స్థానిక వ్యాపారాలు అభివృద్ధి చెందుతాయని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని తెలిపారు. జిల్లాలో పర్యాటక ప్రాంతాలను ఎకో టూరిజం హబ్‌లుగా అభివృద్ధి చేయడానికి జిల్లా యంత్రాంగం ప్రణాళికాబద్ధంగా చర్యలు చేపడుతోందని వివరించారు.పర్యాటక రంగంలో సోషల్ మీడియా పాత్ర కీలకమని కలెక్టర్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు జిల్లాలోని పర్యాటక ప్రాంతాల విశిష్టతను వీడియోలు, ఫోటోలు, కథనాల రూపంలో డిజిటల్ వేదికల ద్వారా ప్రజలకు చేరవేస్తే జిల్లాకు విశేష గుర్తింపు లభిస్తుందని అన్నారు. యువతను లక్ష్యంగా చేసుకుని సానుకూల సందేశాలతో జిల్లాను ప్రమోట్ చేయాలని సూచించారు.ముక్కోటి ఉత్సవాల్లో భాగంగా గత సంవత్సరం మాదిరిగానే ఈ సంవత్సరం కూడా ఏరు రివర్ ఫెస్టివల్ను నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో భాగంగా22వ తేదీన బెండలపాడు లోని కనిగిరి గుట్టల ట్రెక్కింగ్,23వ తేదీన కిన్నెరసాని రివర్ వాక్ ముత్తాపురం నుండి మొతలగూడెం బ్రిడ్జి వరకు సుమారు మూడున్నర కిలోమీటర్ల వాకింగ్ కార్యక్రమం,24వ తేదీన పాల్వంచలోని శ్రీనివాస్ గిరి గుట్ట ట్రెక్కింగ్ నిర్వహించనున్నట్లు తెలిపారు.అదేవిధంగా 26వ తేదీన దుమ్ముగూడెం మండలం బొజ్జిగుప్పలో సాయంత్రం 4.30 గంటలకు ట్రైబల్ ఈవినింగ్ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంప్రదాయ నృత్యాలు, సంస్కృతి, జీవన విధానాన్ని ప్రతిబింబించే కార్యక్రమాలు చేపడతామని తెలిపారు.27వ తేదీన భద్రాచలం గోదావరి నది ఒడ్డున సాంస్కృతిక కార్యక్రమాలు, ఆసక్తి గల యువత ఈ కార్యక్రమంలో పాల్గొనవచ్చు అని తెలిపారు.28వ తేదీన గోదావరి నది ఒడ్డున సంప్రదాయ సాంస్కృతిక కార్యక్రమాలు,29వ తేదీన పరంపర ఫౌండేషన్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు,30వ తేదీన వైకుంఠ ద్వార దర్శనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ వివరించారు. పర్యాటకుల సౌకర్యార్థం గోదావరి నది ఒడ్డున క్యాంపులు కూడా ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమాలన్నింటిలో ఆసక్తి గల యువత, పర్యాటకులు చురుకుగా పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పిలుపునిచ్చారు. సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయ ◌న్సర్లు జిల్లాలో జరుగుతున్న పర్యాటక, అభివృద్ధి కార్యక్రమాల ప్రచారంలో భాగస్వాములై, విస్తృత స్థాయిలో ప్రజలకు చేరవేసి జిల్లా అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. యువతను చైతన్యపరచే విధంగా సానుకూల దృక్పథంతో కార్యక్రమాలను ప్రచారం చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జిల్లా క్రీడా శాఖ అధికారి పరంధామ రెడ్డి, సంబంధిత శాఖల అధికారులు, ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు, సోషల్ మీడియా ఇన్‌ఫ్లూయెన్సర్లు పాల్గొన్నారు.

## అనుచరుడి పాడె మోసిన మంత్రి పొంగులేటి



పాలేరు ఆర్.సి డిసెంబర్20 ప్రజా జ్యోతి ఇటీవల పాలేరు గ్రామంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన మండల కాంగ్రెస్ నాయకులు యడవల్లి రాంరెడ్డి అంతిమ యాత్రలో రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు తో కలిసి రాంరెడ్డి పాడె మోశారు. ఈ సందర్భంగా నివాళులర్పించే సమయంలో మంత్రి కన్నీటి పర్యంతం అయ్యారు.

## గాయపడిన వ్యక్తిని కాపాడిన 108 సిబ్బంది

సత్తుపల్లి డిసెంబర్20(ప్రజా జ్యోతి) పట్టణంలోని హనుమాన్ నగర్ సమీపంలో కామినేని శ్రీనివాసరావు సైకిల్ మీద వెళుతూ అదుపుతప్పి



అశోక్ లేలాండ్ ఆటో మీద పడి తీవ్ర గాయాలు అయ్యాయి. సత్తుపల్లి 108 సిబ్బంది ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ గొల్ల మండల కృష్ణ,పైలట్ రాధాకృష్ణ సకాలంలో స్పందించి తలకు బలమైన గాయం కావడంతో మెరుగైన వైద్యం కోసం సత్తుపల్లి ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ప్రమాదం జరిగిన వెంటనే 108 సిబ్బంది కాపాడటంతో ప్రాణాపాయ స్థితి నుంచి కోలుకున్నాడు. ఈ విధంగా సేవ చేయటం పట్ల జిల్లా మేనేజర్ పావులూరి దుర్గాప్రసాద్, ప్రోగ్రాం మేనేజర్ శేఖర్ నజరుద్దీన్ వాహనదారులు,హనుమాన్ నగర్ ప్రజలు అభినందించారు.

# బీఆర్ఎస్‌తో కాంగ్రెస్ కుమ్మక్కు

మొదటిపేజీ తరువాయి..

'ఈసారి ఎప్పుడు ఎన్నికలు వచ్చినా.. తెలంగాణలో సొంతంగా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తాం. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని పదేళ్ల నుంచి అంటున్నారు. ఈ రెండు పార్టీలు ఎప్పుడూ కలిసి పోటీ చేయలేదు. కానీ, కాంగ్రెస్ పార్టీతో కలిసి బీఆర్ఎస్ బరిలో దిగింది. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడగానే.. అవినీతికి పాల్పడిన కేసీఆర్‌ను జైలుకు పంపుతానన్న రేవంత్ రెడ్డి మాటలు ఏమైయ్యాయని నిలదీసారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో కేసీఆర్‌ను జైలుకు పంపారా? కాళేశ్వరం ప్రాజెక్ట్ అవినీతిలో జైలుకు పంపారా? డ్రగ్స్ కేసులో జైలుకు పంపారా? ఫాం హౌస్ కేసులో జైలుకు పంపారా? కాంగ్రెస్,



బీఆర్ఎస్ దోస్తులు కాబట్టే కేసీఆర్ ఫ్యామిలిలో ఎవరినీ జైలుకు పంపలేదని ఇరు పార్టీలపై బండి సంజయ్ ధ్వజమెత్తారు . కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీల మధ్య లోపాయికారీ ఒప్పందం ఉందని బండి సంజయ్ వ్యాఖ్యానించారు. ఎన్నికలలో ఓడిన తర్వాత కేసీఆర్ ఎక్కడా కనబడలేదని.. అయితే ఫామ్ హౌజ్ లేదా యశోదా ఆసుపత్రిలో మాత్రమే కనిపిస్తున్నారని చెప్పుకొచ్చారు. ఫామ్ హౌజ్ పాలను తెలంగాణ ప్రజలు కోరుకోవడం లేదన్న ఆయన.. పంచాయితీ ఎన్నికల్లో తమ పార్టీకి గతంలో 100 సీట్లు వస్తే.. ఇప్పుడు 600కు పైగా స్థానాలొచ్చాయన్నారు. లీకు వీరులు అన్ని పార్టీలోనూ ఉన్నారని ఈ సందర్భంగా కౌంటర్ వేశారు. ఆంధ్రప్రదేశ్(ంనిటరసజీ ఖసజీట।బర)లో కూటమి పాలన అద్భుతంగా సాగుతోందని బండి సంజయ్ కొనియాడారు. 'ఏపిలో కూటమి పాలనకు వందకు వంద మార్కులు పడతాయి. ఈ విషయంలో అనుమానాలున్నవారు మూర్ఖులు. అలాంటివారు ఆసుపత్రికి వెళ్లి ట్రీట్మెంట్ తీసుకోవాలి. ఏపిలో అభివృద్ధిపై దేశవ్యాప్తంగా చర్చ జరుగుతోంది' అని కూటమి పాలనపై ప్రశంసలు కురిపించారు.

# రాష్ట్రంలో వైద్య విద్య ప్రమాణాల పెంపు

మొదటిపేజీ తరువాయి..

ఇకపై ప్రతి నెలా నివేదికలు ఇవ్వాల్సిందేనని స్పష్టం చేశారు. గ్రామీణ నేపథ్యం నుంచి వచ్చే విద్యార్థులకు భాషాపరమైన ఇబ్బందులు లేకుండా 'స్పోకెన్ ఇంగ్లీష్'లో శిక్షణ అందించనున్నట్లు తెలిపారు. ఎంబీబీఎస్ ఫస్ట్, సెకండ్ ఇయర్ విద్యార్థులకు ఇంగ్లీష్ క్లాసులు నిర్వహించడంతో పాటు, ఇందు కోసం ప్రత్యేక టీచర్ల నియామకానికి మంత్రి ఆదేశాలు జారీ చేశారు. ప్రైవేటు కాలేజీల్లో కన్వీనర్ కోటా విద్యార్థుల నుంచి హాస్టల్, మెస్ పేరుతో




అదనపు ఫీజుల వసూళ్లపై నిఘా పెంచాలని ఆదేశించారు. అలాగే ప్రైవేట్ కాలేజీల్లో విద్యార్థుల ఆర్థిక ఇబ్బందులు, యాజమాన్యాల తీరుపై అధ్యయనానికి ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. మెడికోల ఆత్మహత్యల నివారణకు కాలేజీల్లో సైకాలజిస్టులు, సైకియాట్రిస్టులతో కౌన్సెలింగ్ సెంటర్లు ఏర్పాటు చేయాలని స్పష్టం చేశారు. పెరిగిన కాలేజీలకు అనుగుణంగా కాళోజీ హెల్త్ యూనివర్సిటీ ఎగ్జామినేషన్ బ్రాంచ్ పటిష్టం చేయడంతో పాటు సిబ్బంది పెంపునకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అంతేకాకుండా హెల్త్ యూనివర్సిటీ సేవలను వేగవంతం చేసేలా కార్యకలాపాలన్నీ పూర్తిస్థాయిలో డిజిటలైజేషన్ చేయాలని నిర్ణయించారు. అన్ని ప్రభుత్వ మెడికల్ కాలేజీల్లో డిజిటల్ క్లాస్ రూమ్స్, లైబ్రరీలు, స్కిల్ ల్యాబ్స్ ఏర్పాటు చేయాలని మంత్రి దామోదర రాజనర్సింహ సూచనలు చేశారు.

## ఉపాధిహామీకి వ్యతిరేరంగా కాంగ్రెస్ ఆందోళన

హైదరాబాద్,డిసెంబర్20(ప్రజాజ్యోతి): ఉపాధి హామీ పథకం పేరు మార్పును వ్యతిరేకిస్తూ నగరంలో కాంగ్రెస్ నేతలు నిరసన చేపట్టారు. సికింద్రాబాద్ ప్యారడైజ్ ఎంజీ రోడ్‌లో పీసీసీ ఆధ్వర్యంలో ఆందోళన నిర్వహించారు. మహాత్మాగాంధీ విగ్రహం వద్ద నిరసనలో టీపీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, మంత్రులు శ్రీధర్ బాబు, అజారుద్దీన్, జూపల్లి కృష్ణారావు, వివేక్, వాకిటి శ్రీహరి, ఎమ్మెల్యే నవీన్‌యాదవ్, వీహెచ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా



మహేశ్‌కుమార్ గౌడ్ మాట్లాడుతూ.. గాంధీ కుటుంబం పేరు చెబితే భాజపా నేతల గుండెల్లో రైళ్లు పరుగెడతాయన్నారు. గాడ్సేని పూజించే వారు కాబట్టే గాంధీ పేరు తొలగించారని మండిపడ్డారు. గాంధీ కుటుంబాన్ని ధైర్యంగా ఎదుర్కొనే ధైర్యం మోదీ, అమిత్‌షాకు లేదు. గాంధీ పేరు చిరస్మరణీయం. ప్రజలకు 100 రోజుల ఉపాధి కోసం జాతీయ ఉపాధి హామీ పథకాన్ని అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చింది. 2014లో అధికారంలోకి వచ్చిన భాజపా ఈ పథకానికి నిధుల కోత పెడుతూ వస్తోంది. జాతీయ ఉపాధి హామీ పథకంలో గాంధీ పేరు తొలగించడం అప్రజాస్వామికం. రాజ్యాంగాన్ని మార్చే కుట్రలకు భాజపా తెరలేపింది. సోనియా గాంధీ కుటుంబంపై కక్ష పూరితంగా కేసులు పెడుతున్నారు. లౌకికవాద దేశంలో మోదీ, అమిత్ షా పప్పులు ఉడకవు. కులాలు, మతాల పేరిట రాజకీయం చేసేవారికి గుణపాఠం తప్పదు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ అధికారంలోకి రావడం, రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం' అని మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు.

# జిల్లాలో విపత్తుల నిర్వహణకు ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ ను పటిష్టంగా అమలు చేయాలి

## జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్.. 22న బూర్గంపాడులో మాక్ డ్రిల్

భద్రాచలం(ప్రజాజ్యోతి'): ప్రకృతి వైపరీత్యాలు, ఇతర విపత్తుల సమయంలో సమర్థవంతమైన స్పందనతో ప్రాణ, ఆస్తి నష్టాన్ని తగ్గించేందుకు ముందస్తు అప్రమత్తత అత్యంత అవసరమని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. ఈ సమర్థవంతంగా ఎదుర్కొనేందుకు జిల్లాలో ఈ ఓ సి కీలక పాత్ర పోషిస్తుందని, ఇందులో జిల్లా స్థాయి అధికారులు,రెవెన్యూ, ఇరిగేషన్, వైద్య, ఫైర్, పోలీస్, ఎస్ డి ఆర్ ఎఫ్, ఎన్ డి ఆర్ ఎఫ్ తదితర విభాగాలు సభ్యులుగా ఉండాలని తెలిపారు. ఈ అత్యంత కీలకమని, అందుబాటులో ఉన్న అన్ని సమాచార, సాంకేతిక సాధనాలను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని స్పష్టం చేశారు.వర్షపాతం వివరాలు, ప్రాజెక్టులు , రిజర్వాయర్ల నీటిమట్టం, మునిసిపల్ సేవలు తదితర విభాగాలకు సంబంధించిన టోల్ ఫ్రీ నంబర్లు, హెల్ప్‌లైన్ వివరాలు ప్రజలందరికీ తెలిసేలా విస్తృత ప్రచారం చేయాలని సూచించారు. లైఫ్ జాకెట్లు, బోట్లు, ఇతర రక్షణ వేగం, రక్షణ చర్యలు, సహాయక సేవల అందుబాటు వంటి అంశాలను సమగ్రంగా పరిశీలించాలని తెలిపారు. ఈ మాక్ డ్రిల్ ద్వారా లోపాలను గుర్తించి, వాటిని సరిదిద్దుకొని వాస్తవ విపత్తుల సమయంలో మరింత







నేపథ్యంలో జిల్లాలో ఈ నెల 22వ తేదీన విపత్తుల నిర్వహణపై మాక్ డ్రిల్ నిర్వహించాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో భద్రాచలం సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందనలతో కలిసి విపత్తుల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ (ఈ ఓ సి) జిల్లాలో పటిష్టంగా అమలు చేయాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, విపత్తుల సమయంలో వాటిని ఓ సి ద్వారా విపత్కర పరిస్థితుల్లో చేపట్టవలసిన జాగ్రత్తలు, ముందస్తు చర్యలపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు అవసరమైన సామాగ్రి, వనరులు, పటిష్టమైన కార్యాచరణ ప్రణాళిక సిద్ధంగా ఉంచాలని అధికారులను ఆదేశించారు. విపత్తు పరిస్థితులను ముందుగానే అంచనా వేయగలిగితే నష్టాలను గణనీయంగా తగ్గించవచ్చని అన్నారు, ఇందుకోసం అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని, విధుల్లో ఎలాంటి అలసత్వం లేకుండా బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ప్రకృతి వైపరీత్యాల సమయంలో సమాచార మార్పిడి నీటి విడుదల, వంతెనలు, రోడ్ల ప్రస్తుత పరిస్థితి వంటి అంశాలపై రియల్ టైమ్ సమాచారం ప్రజలకు చేరవేయాలని ఆదేశించారు. అదేవిధంగా జిల్లా మ్యాప్‌తో పాటు అవసరమైన అన్ని మ్యాపులు సిద్ధంగా ఉంచాలని, వరదలు సంభవించినప్పుడు క్షేత్రస్థాయిలో చేపట్టవలసిన చర్యలు, పునరావాస కేంద్రాల గుర్తింపు, పునరావాస కేంద్రాల్లో కల్పించవలసిన సదుపాయాలు ముందుగానే సిద్ధం చేసుకోవాలని తెలిపారు. అత్యవసర సమయాల్లో ప్రజలకు అవసరమయ్యే ఆరోగ్య, అగ్నిమాపక, పోలీస్, రెవెన్యూ, విద్యుత్, తాగునీరు, సామాగ్రి అందుబాటులో ఉంచాలని, పోలీస్ విభాగం నుంచి అవసరమైన సమాచార వ్యవస్థను పటిష్టం చేయాలని ఆదేశించారు. గోదావరి నది ప్రమాదకర స్థాయిని దాటి ప్రవహించినప్పుడు తీసుకోవలసిన చర్యలపై స్పష్టమైన కార్యాచరణ ఉండాలని, దీనిని ఆచరణలో పరీక్షించేందుకు ఈ నెల 22న బూర్గంపాడులో మాక్ డ్రిల్ నిర్వహించాలని, అందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. మాక్ డ్రిల్ సందర్భంగా విపత్తు నిర్వహణ ప్రణాళికల అమలు, శాఖల మధ్య సమన్వయం, స్పందన సమర్థవంతంగా పనిచేయవచ్చని తెలిపారు. విపత్తుల నిర్వహణలో ప్రజల భద్రతే ప్రధాన లక్ష్యమని, ప్రతి అధికారి తన పరిధిలోని సిబ్బందికి తగిన శిక్షణ అందించి, బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తిస్తూ ప్రజల ప్రాణాలను కాపాడే దిశగా కట్టుదిట్టంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ కలెక్టర్ మురళీ, జెడ్పి సీఈవో నాగలక్ష్మి, సిపిఓ సంజీవరావు పంచాయతీరాజ్ ఈ ఈ శ్రీనివాసరావు, ఆర్ టి ఓ వి వెంకటరమణ సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఫుట్‌బాల్ ఆడుకుంటా




మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమం ఉంటుంది. కేసీఆర్ బహిరంగ సభలపై రేపటి సమావేశంలో నిర్ణయం ఉంటుంది. పార్టీ ఫిరాయించిన ఎమ్మెల్యేలు...కాంగ్రెస్ పార్టీ ఆఫీస్ లో ప్రెస్ మీట్ పెట్టి.. బీఆర్ఎస్ లోనే ఉన్నామనటం పెద్ద కామెడీగా ఉంది. పంచాయతీ ఎన్నికల విషయంలో రేవంత్ చెప్తోన్న 66శాతం నిజమైతే.. పది మంది ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించి బైపోల్స్ కు రావాలి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెండ్ గా నేను ఫెయిల్ కాదు. నేను వర్కింగ్ ప్రెసిడెంట్ అయ్యాక32జిల్లా పరిషత్, 136మున్సిపాలిటీలు గెలిచాము. రేవంత్ సీఎం అయ్యాక.. సొంత పార్లమెంట్ స్థానాన్ని కూడా గెలిపించలేదు. నేను ఐరన్ లెగ్ కాదు.. రేవంత్ రెడ్డి, రాహుల్ గాంధీలే ఐరన్ లెగ్‌లు. పంచాయతీ ఎన్నికల దెబ్బకు ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలను ఇప్పట్లో నిర్వహించరు. మొదట మున్సిపల్ ఎన్నికలు నిర్వహిస్తారు. అలానే గ్రేటర్‌లో మున్సిపాలిటీల విలీనం సక్రమంగా జరగలేదు. జీహెచ్ఎంసీని మూడు కార్పోరేషన్లు చేయాలనేది రేవంత్ రెడ్డి ఆలోచనగా ఉంది. అయితే గ్రేటర్ ఎన్నికలు ఎప్పుడు పెట్టాలనే దానిపై కూడా సీఎంకు స్పష్టత లేదు. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వస్తుంది.ఫార్ములా ఈ రేస్, కాళేశ్వరం, ఫోన్ ట్యాపింగ్ కేసుల్లో ఏమీ లేదని రేవంత్ కు అర్థమైంది. రేవంత్ పాలనకు పంచాయతీ ఎన్నికల ఫలితాలే నిదర్శనం. కాంగ్రెస్ పాలన దెబ్బకు పరిశ్రమలు ఆంధ్రకు వెళ్ళిపోతున్నాయి. విరూపాక్ష అనే కంపెనీ కర్నూలుకు వెళ్లింది. కాంగ్రెస్ పాలనపై ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. టైమ్ కోసం ఎదురు చూస్తున్నారు. సరైన సమయంలో కాంగ్రెస్ కు, రేవంత్ రెడ్డికి ప్రజలు సరైన తీర్పు ఇస్తారు. ఇక 42శాతం రిజర్వేషన్లు పార్టీ పరంగా ఇవ్వమని చెప్పటానికి రేవంత్ ఎవరు?. మేము పార్లమెంట్ ఎన్నికల్లో 50శాతం, అసెంబ్లీ ఎన్నికల్లో 30శాతం సీట్లు బీసీలకు ఇచ్చాము. ఆయన నుంచి నేర్చుకోవాల్సిన అవసరం మాకు లేదు. మార్కెట్ యార్డ్ లు బీసీలకు ఇచ్చాము. అలానే విద్యా, ఉపాధిలో బీసీలకు రిజర్వేషన్లు ఎందుకు ఇవ్వరని అన్నారు. అఖిలేష్ యాదవ్ తో ఫ్రెండ్లీగా ఉంటే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రామచంద్రరావుకు బాధ ఎందుకన్నారు.. రాష్ట్రంలో కాంగ్రెస్, బీజేపీకి మాత్రమే లోపాయికారి ఒప్పందం ఉంది. తెలంగాణ కాంగ్రెస్ కు ఏటీంగా మారిందని ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా స్వయంగా అన్నారు. ఢిల్లీలో బీజేపీ ఎంపీ దుబే గృహప్రవేశానికి తెలంగాణ సీఎం ఎందుకు వెళ్లారో రామచంద్రరావు చెప్పాలి. ఢిల్లీలో రేవంత్ రెడ్డి విందులు, వినోదాలు ఎవరి ఇళ్ళల్లో జరుగుతున్నాయో మాకు తెలుసు. దేశ రాజధాని ఢిల్లీలోని తుగ్లక్ రోడ్ లో రేవంత్ రెడ్డి ఇల్లు రీమోడల్ చేయించిందే బీజేపీ ఎంపీనే. తెలంగాణ సీఎం రేవంత్ .. ఒక కాలు కాంగ్రెస్ లో.. మరొక కాలు బీజేపీలో ఉంచారు. కిషన్ రెడ్డితో మాకు అండర్ స్టాండింగ్ ఉందని అంటున్నారు. కిషన్ రెడ్డి మాకు చేసింది ఏంటో చెప్పాలి' అంటూ కేటీఆర్ తీవ్ర స్థాయిలో విమర్శించారు. ప్రస్తుత పంచాయితీ ఫలితాలు చూశాక, ఎంపిటిసి, జడ్పిటిసి ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు.సర్పంచ్ ఎన్నికల ఫలితాలు చూసి ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికలు పెడతారని అనుకోవడం లేదు.. పంచాయతీ ఎన్నికల ఫలితాల విషయంలో రేవంత్ రెడ్డి మీడియా సమావేశంలో ఐదు నిమిషాలకే మాట మార్చారు అని పేర్కొన్నారు. పంచాయతీ ఎన్నికల్లో కేసీఆర్ కాలు బయట పెట్టకపోయినా గులాబీ సైనికులు అద్భుతంగా పోరాడారు, ప్రభుత్వం భయపడే పరిస్థితి వచ్చింది అని కేటీఆర్ అన్నారు. తమకు ఉన్న హక్కులు, నిధులు, విధుల గురించి కొత్తగా ఎన్నికైన సర్పంచ్‌లు తెలుసుకోవాలని కేటీఆర్ సూచించారు. రాజ్యాంగం ప్రకారం ఐదంచెల్లో ప్రభుత్వాలు ఉన్నాయని తెలిపారు. గ్రామ పంచాయతీలకు ఇచ్చే నిధులు సొంత ఆస్తులు, డబ్బులు కావని పేర్కొన్నారు. ÷నాన్స్ కమిషన్ ద్వారా జనాభా ప్రాతిపదికన నిధులు ఇస్తారని వివరించారు. బీఆర్ఎస్ హయాంలో ÷నాన్స్ కమిషన్ ద్వారా రూపాయి వస్తే.. మరో రూపాయి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేటీఆర్ తెలిపారు. గ్రామ పంచాయతీలకు పథకాలను ఆపే శక్తి ఎవరికీ లేదని స్పష్టం చేశారు. తాండూర్ నియోజకవర్గంలో నూతనంగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ ఆత్మీయ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఈ ప్రభుత్వానికి ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలు పెట్టే దమ్ము లేదని కేటీఆర్ విమర్శించారు. మాకే నిధులు ఇవ్వడం లేదని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే డైరెక్ట్‌గా చెప్పిందని గుర్తుచేశారు. నిధులు ఇవ్వాలని ఎల్లారెడ్డి ఎమ్మెల్యే వరల్డ్ బ్యాంకుకు లేఖ రాసిన విషయాన్ని ఆయన ప్రస్తావించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్న చోట అభివృద్ధి అనేది ఉండదని అన్నారు. కేసీఆర్ హయాంలో డంపింగ్ యార్డ్‌లు, ప్లలె ప్రకృతి వనాలు, క్రీడా మైదానాలు ఏర్పాటు చేశారని తెలిపారు. దీనివల్ల 21 జాతీయ పంచాయతీ అవార్డులను తెలంగాణ సాధించిందని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికలు గెలవడం సులభం.. కానీ పంచాయతీ ఎన్నికల్లో గెలవడమే కష్టమని కేటీఆర్ తెలిపారు. ఈ రెండేళ్లు మనకు కష్టంగా ఉంటుందని కొత్తగా ఎన్నికైన బీఆర్ఎస్ సర్పంచ్‌లతో అన్నారు. రేవంత్ సర్కార్ అన్ని వర్గాలను మోసం చేసిందని కేటీఆర్ విమర్శించారు. షాపుల యూరియా ఇవ్వనోడు.. యాప్‌ల యూరియా ఇస్తాడంట అని ఎద్దేవా చేశారు. 2014 నాటికి తెలంగాణ అప్పు రూ.72 వేల కోట్లుగా ఉందని తెలిపారు. 2023 నాటికి తెలంగాణ అప్పు రూ.మూడున్నర లక్షల కోట్లు అయ్యిందని అన్నారు. అంటే.. బీఆర్ఎస్ హయాంలో రూ.2.80 లక్షల కోట్ల అప్పు చేశారని వివరించారు. అంటే కేసీఆర్ చేసిన మొత్తం అప్పు రూ.2.80 లక్షల కోట్లే అని తెలిపారు. అదే రేవంత్ రెడ్డి అప్పు తెచ్చి ఏంచేసిండో చెప్పాలని డిమాండ్ చేశారు. త్వరలోనే మున్సిపల్ ఎన్నికలు రాబోతున్నాయని కేటీఆర్ తెలిపారు. తాండూరులో ఉండే 36 వార్డుల్లో ఇప్పటి నుంచే ఎన్నికలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మున్సిపల్ ఎన్నికల్లో గెలుపు కోసం ఇప్పటి నుంచే కార్యాచరణ చేపట్టాలని అన్నారు.తాండూరు నియోజకవర్గం నూతన సర్పంచ్, ఉప సర్పంచ్, వార్డు సభ్యులకు సన్మాన కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై కేటీఆర్, తలసాని శ్రీనివాస్ యాదవ్ వారిని సన్మానించారు. కాంగ్రెస్ ఎక్కడ ఉంటే అక్కడ ప్రోగ్రెస్ ఉండదు.. రెండేళ్లు మనకు కష్టాలు తప్పవు అని సెటైర్లు వేశారు. అయితే, కారు గుర్తు ఉండి, కేసీఆర్ గుర్తుకు వస్తే పరిస్థితి ఎలా ఉంటుందో ఊహించుకోండి అని కేటీఆర్ తెలిపారు. రెండేళ్లు బీఆర్ఎస్ కు పరీక్ష కాలం.. కాంగ్రెస్ వాళ్లు ఏమైనా అంటే తలదించుకుని వెళ్లండి, రెండు అడుగులు వెనక్కు వెళ్లండి అని సూచించారు. పంచాయతీలకు డబ్బులు కేంద్ర ప్రభుత్వం నుంచి నేరుగా వస్తాయి, ఎవరి ప్రమేయం ఉండదన్నారు. బీఆర్ఎస్ సర్పంచులకు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వమని ఓ కాంగ్రెస్ ఎమ్మెల్యే అంటున్నారు.. ఇందిరమ్మ ఇండ్లు, పెన్షన్లు ఇలా అన్నింటి జాబితా పంచాయతీల్లో పెట్టాల్సిందే.. సర్పంచులు, పంచాయతీల చేతిలోనే ఉంటుంది.. నిధులు రావడం లేదని కాంగ్రెస్ ఎమ్మెల్యేలే చెప్తున్నారు.. కాంగ్రెస్ చేతిలో మోసపోని వారంటూ ఎవరూ లేరు, అందరూ బాధపడుతున్నారు.. జనవరి, ఫిబ్రవరిలో మున్సిపల్ ఎన్నికలు వస్తాయని అంటున్నారు.. ఇప్పటి నుంచే సిద్ధం కావాలి.. గ్రామీణ ప్రాంతాల వారికి మున్సిపల్ ఎన్నికల బాధ్యతలు అప్పగించండి అని మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు.



## పంచాయితీ ఎన్నికలపై కాంగ్రెస్ పోస్ట్‌మార్టమ్

మొదటిపేజీ తరువాయి..

పోస్టార్టమ్ నిర్వహించారు. రెబల్స్‌ను సమన్వయం చేయలేని ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌ఛార్జులపై రేవంత్‌రెడ్డి, మహేశ్‌కుమార్ గౌడ్ అసహనం వ్యక్తం చేశారు. పంచాయతీ ఎన్నికల్లో సరిగా పనిచేయని 16 మంది ఎమ్మెల్యేలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ముఖ్యంగా నల్లగొండలో ఎమ్మెల్యేల్లో సమన్వయ లోపం కనిపించిందని భావించారు. రెబల్స్‌తో సమన్వయ లోపం, బంధువులను అభ్యర్థులుగా నిలబెట్టడాన్ని తప్పుబట్టారు. పార్టీకి తీరని నష్టం చేశారని ఆందోళన వ్యక్తం చేశారు. వైఖరి మార్చుకుని పార్టీ నియమ నిబంధనలకు లోబడి పనిచేయాలని ఆదేశించారు. తెలంగాణలో జరిగిన గ్రామ పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ జయకేతనం ఎగురవేసింది. మొదటి, రెండో విడతల్లో సుమారు 56 శాతం స్థానాలను గెలిచిన పార్టీ మూడో విడతలోనూ అదే ఆధిక్యాన్ని కొనసాగించింది. 31 జిల్లాల్లోని 12,733 పంచాయతీ సర్పంచి పదవులకు మూడు విడతల్లో ఎన్నికలు జరిగాయి. ఇందులో 7,010 స్థానాల్లో కాంగ్రెస్ విజయం సాధించింది. 3,502 స్థానాల్లో భారాస గెలుపొందింది. భాజపా 688 స్థానాలు పొందగా... ఇతరులు 1,505 స్థానాల్లో గెలిచారు. అయితే తమకు పట్టున్న కొన్ని చోట్ల స్థానాలను కోల్పోవడంపై కాంగ్రెస్ అధిష్ఠానం సీరియస్‌గా ఉంది. ఈక్రమంలోనే దానికి బాధ్యులైన ఎమ్మెల్యేలు, నియోజకవర్గ బాధ్యులతో సమావేశం నిర్వహించింది.

## నాంపల్లి కోర్టుకు హాజరైన సీఎం రేవంత్

మొదటిపేజీ తరువాయి..

కార్యక్రమాల సందర్భంలో నమోదయినవి. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రేవంత్ రెడ్డి ప్రతిపక్ష నేతగా ఉన్న సమయంలో ఈ కేసులు నమోదయ్యాయి. కోర్టులో జడ్జి ముందు రేవంత్ రెడ్డి ఎగ్జామినేషన్ పక్రియ పూర్తి చేశారు. మూడు కేసుల్లోనూ ఈ దశ పూర్తయిన నేపథ్యంలో తదుపరి విచారణ లేదా తీర్పు కోసం కోర్టు తేదీ నిర్ణయించనుంది.

Printed and Published by V. SRINIVAS REDDY on behalf of M/S SAI KRISHNA PUBLICATIONS Owned by M/S SAI KRISHNA PUBLICATIONS Printed at Sree Seshasai Enterprises, Plot No. 98/1, Co-operative Industrial Estate, IDA, Gandhinagar, Quthbullapur Mandal, Medchal-Malkajgiri Dist, Telangana. Published at H.No. 1-2-79/4/A, Shanthi Nagar, Adilabad, Adilabad Dist, Telangana. Editor: V. SRINIVAS REDDY, RNI No. TELTEL/2008/24799, Ph No: 9440231967